



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com
బుధవారం | 24 జనవరి 2024 | విజయవాడ




సంపుటి 17 | సంచిక 90
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

ఆనుగ్రహం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయనం - హేమంత ఋతువు, మార్గశిర మాసం శుద్ధ చతుర్దశి రా.9.26, పునర్వసు పూర్తి వ్యర్జం రా.7.06 నుండి 8.48 వరకు
రాహుకాలం మ.12.00 నుంచి 1.30 వరకు, దుర్ముహూర్తం ఉ.11.48 నుంచి 12.32 వరకు



● ప్రధానమంత్రి సూర్యోదయ యోజన పథక లక్ష్యం ● పేద, మధ్య తరగతి కుటుంబాలకు సౌర విద్యుత్ ● ఇంధన రంగంలో స్వయం సమృద్ధిగా భారత్ మారటం ఖాయం ● అధునాతన రెసిడెన్షియల్ సోలార్ మార్కెట్ల సరసన భారత్

# కోటి ఇళ్లకు రూఫ్‌టాప్ సోలార్

అయోధ్యలోని రామమందిరంలో రామ్‌లల్లా ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం ముగిసిన వెంటనే ప్రధాని నరేంద్ర మోదీ ఒక తీపికబురు చెప్పారు. ప్రధానమంత్రి సూర్యోదయ యోజన అనే కొత్త పథకాన్ని ప్రకటించారు. సూర్యవంశీయుడైన శ్రీరాముడి దివ్య ఆశీస్సులతో.. కోటి మంది ఇళ్ల పైకప్పుపై సోలార్ విద్యుత్ ప్యానెళ్లు ఏర్పాటు చేస్తామని సోమవారం సాయంత్రం ప్రధాని మోదీ ప్రకటించారు. అయోధ్య నుంచి ఢిల్లీలోని తన నివాసానికి చేరుకున్న వెంటనే..ఈ పథకంపై మంత్రులు, అధికారులతో ప్రధాని మోదీ సమీక్ష నిర్వహించారు. ఇళ్లపై అమర్చనున్న సోలార్ ప్యానెళ్ల ఫోటోలను సోషల్ మీడియా ద్వారా షేర్ చేశారు.దేశవ్యాప్తంగా ఒక కోటి ఇళ్లకు రూఫ్‌టాప్ సోలార్ అందించడమే దీని ఉద్దేశం. ఈ స్కీమ్‌ని ప్రధాని మోదీ ప్రకటిస్తూ.. అయోధ్య నుంచి తిరిగొచ్చిన వెంటనే తన ప్రభుత్వం ఒక కీలక నిర్ణయం తీసుకుందని, ఒక కోటి ఇళ్లకు రూఫ్‌టాప్ సోలార్‌ను ఏర్పాటు చేసే లక్ష్యంతో ప్రధానమంత్రి సూర్యోదయ యోజనని ప్రారంభించనుందని తెలిపారు. ప్రపంచంలోని భక్తులందరూ సూర్యవంశీ భగవానుడు శ్రీరాముని కాంతి నుండి శక్తిని పొందుతారని.. ప్రతిష్ఠాపన శుభ సందర్భంగా దేశ ప్రజలు సొంత సోలార్ రూఫ్‌టాప్ సిస్టమ్‌ను కలిగి ఉండాలన్న తన ఆశయం బలపడిందని అన్నారు.


2 లో

## నష్టాల్లో స్టాక్ మార్కెట్‌లు

5 లో

● వెయ్యి పాయింట్లకుపైగా నష్టపోయిన సెన్సెక్స్ ● బ్యాంకింగ్, ఫైనాన్స్ స్టాకులకు భారీ నష్టాలు ● 1,053 పాయింట్లు నష్టపోయిన సెన్సెక్స్

## ఇజ్రాయెల్ గుప్పిట ఖాన్ యూనిస్


6 లో

● ప్రాణాలు కోల్పోయిన 24 మంది ఇజ్రాయెల్ సైనికులు ● సంపూర్ణ విజయం సాధించేవరకు పోరాడతామన్న ప్రధాని నెతన్యాహు ● నగరం కింది సొరంగాల్లో దాక్కున్న ఉగ్ర సంస్థ అగ్రనేతలు

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## పార్లమెంట్ ఎన్నికలే రేవంత్ టార్గెట్


6 లో

● గ్యారెంటీల చుట్టూ ప్రచార పరిభ్రమణం ● వడివడిగా రేవంత్ అడుగులు- పథకాల ప్రభంజనం ● మెజార్టీ ఓట్ల గ్యారెంటీలపై ప్రత్యేక దృష్టి ● ఆ పథకాలకే ఇక విస్తృత ప్రచారం



ఒకవైపు పార్లమెంటు ఎన్ని కలు సమీప దూరంలో ఉండడం, ఎన్నికల కోడ్ సైతం సమీపిస్తుండడం, మరోవైపు ఆరు గ్యారెంటీలపై విపక్షాలు ఆరోపణస్త్రాలు సంధించడం వంటి పలు కారణాల నేపథ్యంలో ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను అమ లు చేసే దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కసరత్తు చేస్తున్నారు. బహు ముఖమైన రీతిలో ఒత్తిడి పెరగడంతో ప్రభుత్వంలో కదలిక వచ్చినట్ట యింది. ఇదే విషయమై కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ సైతం ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దిశా నిర్దేశం చేశారు. మహాలక్ష్మీ గ్యారెంటీలో భాగంగా ఉన్న మరో రెండు స్కీమ్ లను అమలు చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం దాదాపు సిద్ధమయ్యింది.

## అభివృద్ధే లక్ష్యం

● చంద్రబాబుకు పక్క పార్టీలు, పక్క రాష్ట్రాల్లో కూడా స్టార్ క్యాంపెయినర్లు ఉన్నారు.. నాకెవరూ లేరు ● దత్తపుత్రుడు, వదిన, మీడియా అధిపతులు చంద్రబాబు క్యాంపెయినర్లు అన్న ఏపి సీఎం ● ప్రతి ఇంట్లోని అక్కాచెల్లెమ్మలే నా స్టార్ క్యాంపెయినర్లు : వైఎస్ జగన్

టీడీపీ అధినేత చంద్రబాబు ఏనాడూ ఒక్క మంచి పని కూడా చేయలేదని ఏపీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి విమర్శించారు. చెడు మాత్రమే చేసిన చంద్రబాబుకు గజదొంగల ముఠా ఉందని అన్నారు. రామోజీరావు, ఈనాడు, ఆంధ్రజ్యోతి, టీవీ5, వీళ్లకు తోడు దత్త పుత్రుడు ఉన్నారని ఎద్దేవా చేశారు.



7 లో

## అంతా ఇంతే!



అమెరికాలో ఉన్న మనోడు ఇక డబ్బులు పంపాలని అడుగుతాడేమో

## కేటీఆర్, హరీష్‌లు ముక్కు నేలకు రాయాలి


● బీఆర్ఎస్ నేతలకు ఉద్యమకారులు ఇప్పుడు గుర్తుకు వచ్చారా ? ● ఎంపీ సీట్లు అమ్ముకున్న చరిత్ర బిఆర్ఎస్‌ది ● దమ్ముంటే 17 సీట్లలో ఉద్యమకారులకు అవకాశం కల్పించాలి ● హరీష్, కేటీఆర్‌లు తెలంగాణ ప్రజలకు ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాలి ● పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి ఒంటరిగా పోటీ చేస్తుంది ● ఎం రఘునందన్ రావు


6 లో

రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితికి ఒక్క సీటు కూడా గెలిచే ప్రసక్తే లేదని మాజీ ఎమ్మెల్యే, బిజెపి సీనియర్ నాయకులు ఎం రఘునందన్ రావు అన్నారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నేడు నిర్వహించిన మీడియా సమావేశంలో మాజీ శాసనసభ్యులు రఘునందన్ రావు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ నాయకులు సమీక్షల పేరుతో రోజుకో కొత్త మాట చెబుతున్నరని, బీఆర్ఎస్ పార్టీలో కష్టపడిన వారికే గుర్తింపు ఇస్తామంటూ హరీశ్ రావు అంటున్నడు.



## నేతాజీ స్ఫూర్తితో అరాచక శక్తులపై పోరాడదాం


7 లో

● స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా చంద్రబాబు నివాళి ● నేతాజీ జయంతిని దేశం శౌర్య దినోత్సవంగా నిర్వహిస్తోన్న వేళ ఆ దేశభక్తుని సేవలు స్మరించుకుందాం : బాబు

## ఫ్రీ కరెంటుకు వేళాయే

● ఫిబ్రవరి నుంచి కరెంటు అమలు ● కెసిఆర్ నిర్వాకంతో ఖజానా గుల్ల ● వందరోజుల మాటకు కట్టుబడి ఉన్నాం ● మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి


6 లో

తెలంగాణ ప్రజలకు తీపి కబురు అందింది. వచ్చే నెల నుంచి 200 యూనిట్ల మేరకు ఉచిత విద్యుత్ అందుతుందని తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మంగళవారం వెల్లడించారు. గత ప్రభుత్వ నిర్వాకం వల్ల రాష్ట్రం గుల్ల అయిందని ఫైర్ అయ్యారు. ఖజానాను గుల్ల చేసిందని అన్నారు. అందుకే హామీల అమలులో కాస్త జాప్యం ఏర్పడుతున్నదని వివరించారు. అయితే అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలను అన్నింటినీ నెరవేరుస్తామని భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ హామీలపై సమీక్ష నిర్వహించినట్టు మంత్రి వెంకట్ రెడ్డి తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ముందుగానే చెప్పినట్టు వంద రోజుల్లో నెరవేరుస్తామని చెప్పారు.

# ఉత్తరాంధ్ర నుంచే అన్నా చెల్లెలు సమరం

విశాఖపట్నం, సూర్య ప్రత్యేక ప్రతినిధి : ఉత్తరాంధ్ర ఏపీ రాజకీయాలకు ప్రధాన కార్యక్షేత్రం కాబోతోంది. ఉత్తరాంధ్ర సెంటిమెంట్ కూడా అందుకు దోహదపడుతోంది. ఉత్తరాంధ్ర నుంచి ఎవరు ఎక్కువ సీట్లు సాధిస్తే వారిదే ముఖ్యమంత్రి పీఠం. అది చాలా ఎన్నికల్లో రుజువు అయింది. ఉత్తరాంధ్ర ఏపీ రాజకీయాల్లో అధికార తులాభారానికి తులసీదళంగా ఉంది. అందుకే ఉత్తరాంధ్రనే ప్రధాన రాజకీయ పార్టీలు ఎంచుకుంటున్నాయి. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఉత్తరాంధ్ర మీదనే మొదటి నుంచి ప్రత్యేక ఆసక్తిని చూపిస్తూ వస్తున్నారు. ఉత్తరాంధ్రలోనే పరిపాలనా రాజధాని ఉండాలని ఆయన మూడు రాజధానుల ప్రకటన చేసారు. విశాఖను అనధికార రాజధానిగా గుర్తించడమూ వైసీపీ ఏలుబడిలోనే సాగింది. ఎన్నికలు దగ్గరపడుతున్న సమయంలో ఈ నెల 27న తొలి ప్రాంతీయ సమావేశాన్ని జగన్ భీమిలి నిర్వహిస్తున్నారు. అలా ఉత్తరాంధ్ర నుంచే ఎన్నికల శంఖారావాన్ని ఆయన పూరించనున్నారు. ఇప్పుడు ఆయన చెల్లెలు వైఎస్ షర్మిల కూడా ఉత్తరాంధ్ర మీదనే దృష్టి పెట్టారు. పీసీసీ చీఫ్ గా షర్మిల బాధ్యతలు తీసుకున్నారు. ఆమె ఇక మీదట జనంలో ఉంటారని తెలుస్తోంది. ఎన్నికల కోసం ఆమె బస్సు యాత్రను చేపడతారు అని అంటున్నారు. అది కూడా ఉత్తరాంధ్రకు చిట్ట చివరన ఉన్న శ్రీకాకుళం జిల్లాలోని ఇచ్చాపురం నుంచి ప్రారంభించాలని ఆమె భావిస్తున్నారని అంటున్నారు. ఒకనాడు షర్మిల పాదయాత్ర ఇచ్చాపురంలోనే ముగిసింది. మళ్లీ అక్కడ నుంచి కాంగ్రెస్ తరఫున బస్సు యాత్ర మొదలెట్టి ఏపీ మొత్తం ఎన్నికల్లో తిరగాలని ఆ విధంగా కాంగ్రెస్ కి ఉత్తేజం తీసుకుని రావాలని ఆమె చూస్తున్నారు. ఈ నెలాఖరులోగా ఆమె బస్సు యాత్ర షెడ్యూల్ ఖరారు అవుతుంది అని అంటున్నారు. ఇచ్చాపురం నుంచి ఆమె మొదలెట్టి ఏపీలోని అధిక శాతం నియోజకవర్గాలను బస్సు యాత్ర ద్వారా టచ్ చేస్తారు అని అంటున్నారు.



# కోటి ఇళ్లకు రూఫ్‌టాప్ సోలార్

**● ప్రధానమంత్రి సూర్యోదయ యోజన పథక లక్ష్యం ● పేద, మధ్య తరగతి కుటుంబాలకు సౌర విద్యుత్ ● ఇంధన రంగంలో స్వయం సమృద్ధిగా భారత్ మారటం ఖాయం ● అధునాతన రెసిడెన్షియల్ సోలార్ మార్కెట్ల సరసన భారత్**

న్యూఢిల్లీ... అయోధ్యలోని రామమందిరంలో రామ్‌లల్లా ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం ముగిసిన వెంటనే ప్రధాని నరేంద్ర మోదీ ఒక తీపికబురు చెప్పారు. ప్రధానమంత్రి సూర్యోదయ యోజన అనే కొత్త పథకాన్ని ప్రకటించారు. సూర్యవంశీయుడైన శ్రీరాముడి దివ్య ఆశీస్సులతో.. కోటి మంది ఇళ్ల పైకప్పుపై సోలార్ విద్యుత్ ప్యానెళ్లు ఏర్పాటు చేస్తామని సోమవారం సాయంత్రం ప్రధాని మోదీ ప్రకటించారు. అయోధ్య నుంచి ఢిల్లీలోని తన నివాసానికి చేరుకున్న వెంటనే..ఈ పథకంపై మంత్రులు, అధికారులతో ప్రధాని మోదీ సమీక్ష నిర్వహించారు. ఇళ్లపై అమర్చనున్న సోలార్ ప్యానెళ్ల ఫోటోలను సోషల్ మీడియా ద్వారా షేర్ చేశారు.దేశవ్యాప్తంగా ఒక కోటి ఇళ్లకు రూఫ్‌టాప్ సోలార్ అందించడమే దీని ఉద్దేశం. ఈ స్కీమ్‌ని ప్రధాని మోదీ ప్రకటిస్తూ.. అయోధ్య నుంచి తిరిగొచ్చిన వెంటనే తన ప్రభుత్వం ఒక కీలక నిర్ణయం తీసుకుందని, ఒక కోటి ఇళ్లకు రూఫ్‌టాప్ సోలార్‌ను ఏర్పాటు చేసే లక్ష్యంతో ప్రధానమంత్రి సూర్యోదయ యోజనని ప్రారంభించనుందని తెలిపారు. ప్రపంచంలోని భక్తులందరూ సూర్యవంశీ భగవానుడు శ్రీరాముని కాంతి నుండి శక్తిని పొందుతారని.. ప్రతిష్ఠాపన శుభ సందర్భంగా దేశ ప్రజలు సొంత సోలార్ రూఫ్‌టాప్ సిస్టమ్‌ను కలిగి ఉండాలన్న తన ఆశయం బలపడిందని అన్నారు.

సోలార్ ఎనర్జీ నుండి విద్యుత్ అందించడం కోసం.. ఒక కోటి పేద, మధ్య తరగతి కుటుంబాలకు రూఫ్‌టాప్ సోలార్ ప్యానెల్స్‌ను సన్నద్ధం చేయడమే ఈ పథకం ప్రధాన లక్ష్యం. రూఫ్‌టాప్ సోలార్ ప్యానెల్ అంటే.. ఫోటోవోల్టాయిక్ ప్యానెల్స్. భవనం పైకప్పుపై ఏర్పాటు చేసే వీటిని ప్రధాన విద్యుత్ సరఫరా యూనిట్‌కు అనుసంధానిస్తారు. ఫలితంగా.. ఇది గ్రిడ్-కనెక్ట్ చేయబడిన విద్యుత్ వినియోగాన్ని తగ్గించి, వినియోగదారునికి విద్యుత్ ఖర్చును ఆదా చేస్తుంది. ఇందులో ముందస్తు పెట్టుబడి మాత్రమే పెట్టాల్సి వస్తుంది. నిర్వహణ ఖర్చు కూడా తక్కువే. ఈ స్కీమ్ వల్ల పేద, మధ్య తరగతి ప్రజల విద్యుత్ బిల్లు తగ్గుతుందని.. అలాగే ఈ స్కీమ్ మన భారతదేశాన్ని ఇంధన రంగంలో స్వయం సమృఎద్ధిగా మారుస్తుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఈ రూఫ్‌టాప్ సోలార్ను పెద్ద సంఖ్యలో అవలంబించేలా రెసిడెన్షియల్ వినియోగదారుల కోసం భారీ స్థాయిలో ప్రచారం నిర్వహించాలని అధికారులను మోదీ ఆదేశించారు.

నిజానికి.. 2014లోనే కేంద్ర ప్రభుత్వం రూఫ్‌టాప్ సోలార్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించింది. 2022 నాటికి 40,000 మెగావాట్లు లేదా 40 గిగావాట్లకు చేరుకునేలా లక్ష్యంగా ఈ ప్రోగ్రామ్‌ని మొదలుపెట్టారు. కానీ.. కేవలం 5.87 గిగావాట్ల రూఫ్‌టాప్ సోలార్ ప్రాజెక్టులను మాత్రమే ఏర్పాటు చేశారు. అంటే.. ముందుగా పెట్టుకున్న లక్ష్యంలో 15% కంటే తక్కువ. అయితే.. రానున్న రోజుల్లో ఈ పరిస్థితి మారనుందని సోలార్ స్క్వేర్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రేయా మిశ్రా పేర్కొన్నారు. హోమ్ సోలార్ అడాప్షన్లో



జర్మనీ, ఆస్ట్రేలియా, బ్రెజిల్ వంటి అధునాతన రెసిడెన్షియల్ సోలార్ మార్కెట్ల సరసన భారత్ కూడా చేరబోతోందని అభిప్రాయపడ్డారు.



# ఏపీలో మహిళా ఓటర్లే ఎక్కువ



అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల కమిషన్ ఓటర్ల జాబితాను విడుదల చేసింది. దాని ప్రకారం ఏపీలో 4 కోట్లా 8 లక్షలమంది ఓటర్లున్నారు. వీరిలో మహిళల సంఖ్యే ఎక్కువగా ఉండటం గమనార్హం. ఏపీలో మహిళా ఓటర్ల సంఖ్య 2 కోట్లా 7 లక్షలమంది అని కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. పురుషుల ఓట్లు సుమారుగా రెండు కోట్లా లక్ష ఉన్నాయి. ఏపీలో మహిళల కన్నా పురుషుల ఓట్లు దాదావు ఆరు లక్షలు తక్కువగా ఉన్నాయి. ఇక జిల్లాల వారీగా చూస్తే జిల్లాల విభజన తర్వాత అత్యధిక ఓట్లు కలిగిన జిల్లాగా తిరుపతి నిలుస్తూ ఉంది. పాత చిత్తూరు నుంచి కొంత, నెల్లూరు జిల్లా నుంచి మరి కొంత కలిపి తిరుపతిని జిల్లాగా చేశారు. ఈ నేపథ్యంలో తిరుపతి జిల్లాలో అత్యధిక ఓటర్లున్నారు. ఆ తర్వాత చిత్తూరు, ఎన్టీఆర్ జిల్లా, కాకినాడ, కృాఎష్ణా జిల్లాలున్నాయి. తిరుపతి జిల్లాలో సుమారు 17 లక్షల ఓట్లున్నాయి. మిగతా నాలుగు జిల్లాల్లోనూ ఒక్కోదాంట్లో 15 లక్షలమందికి పైనే ఓటర్లున్నారు. మరో విశేషం ఏమిటంటే ఏపీలో తొలిసారిగా ఓటు హక్కు కోసం అప్లై చేసుకున్న వారి సంఖ్య తక్కువేనని ఎన్నికల కమిషన్ వివరాలను బట్టి తెలుస్తోంది. 18 యేళ్ల వయసు నిండి, ఓటు హక్కు కోసం అప్లై చేసుకున్న వారి సంఖ్య ఎనిమిది లక్షల వరకూ ఉన్నట్టుగా తెలుస్తోంది. ఈ సంఖ్య మరి కాస్త ఎక్కువగా ఉండాల్సిందని, యువ ఓటర్లలో ఓటు హక్కుపై నమోదు పెంచే ప్రయత్నం చేయనున్నట్టుగా కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది.

# అయోధ్య రామయ్య.. ఇక బాలక్ రామ్‌గా దర్శనం

అయోధ్య: శతాబ్దాల స్వప్నం సాకారమై అయోధ్య లోని నవ నిర్మిత భవ్య మందిరంలో రామయ్య కొలువుదీరాడు. ప్రధాని చేతులమీదుగా గర్భగుడిలో శాస్త్రోక్తంగా జరిగిన ప్రాణ ప్రతిష్ఠ వేడుక చూసి భక్తజనం పులకించిపోయింది. అయితే, ఈ ఆలయంలో నూతనంగా ప్రతిష్ఠించిన రామ్‌లల్లాను ఇకపై బాలక్ రామ్ గా పిలవనున్నారు. ఈ మేరకు ట్రస్ట్ పూజారి అరుణ్ దీక్షిత్ వెల్లడించారు.

జనవరి 22న ప్రతిష్ఠించిన శ్రీరాముడి విగ్రహానికి బాలక్ రామ్‌గా పేరు పెట్టాం. అయోధ్యలో కొలువుదీరిన రామచంద్రమూర్తి ఐదేళ్ల పసిబాలుడిగా భక్తులకు దర్శనమిస్తున్నారు. అందుకే ఈ పేరును నిర్ణయించాం. ఇకపై ఈ ఆలయాన్ని బాలక్ రామ్ మందిరంగా పిలుస్తాం అని ఆయన పేర్కొన్నారు.

**రోజుకు ఆరుసార్లు హారతి..**

మంగళవారం నుంచి బాలరాముడి దర్శనానికి సామాన్య భక్తులను అనుమతించారు. ఇక, ప్రాణప్రతిష్ఠ పూర్తవడంతో హారతి వేళలు, పూజా కార్యక్రమాల్లో కొన్ని మార్పులు చేసినట్లు తెలిసింది. రోజుకు ఆరుసార్లు హారతి కార్యక్రమం నిర్వహించనున్నట్లు ట్రస్ట్‌కు చెందిన ఆచార్య మిథిలేశ్‌నందిని శరణ్ తెలిపారు. ప్రతిరోజూ మంగళ (నిద్ర లేపేందుకు), శ్రీంగార (అలంకరణ సేవలో), భోగ (నైవేద్య సమర్పణ వేళ), ఉతపన్ (దిష్టి తగలకుండా), సంధ్యా (సాయంత్రం వేళ), శయన హారతి (స్వామి వారిని నిద్ర పుచ్చేందుకు) ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు.



**నైవేద్యం ఇలా..**

పూరి, కూరతో పాటు రబ్‌డీ-ఖీర్, పాలు, పండ్లు, పాలతో చేసిన స్వీట్లను నైవేద్యంగా సమర్పించనున్నారు. సోమవారం తెలుపు, మంగళవారం ఎరుపు, బుధవారం ఆకుపచ్చ, గురువారం పసుపు, శుక్రవారం గోధుమ, శనివారం నీలం, ఆదివారం గులాబీ రంగు వస్త్రాల్లో బాలక్ రామ్ దర్శనం ఇవ్వనున్నారు.

DBS

## వేలం ప్రకటన

మా బ్యాంక్ యొక్క దిగువ పేర్కొన్న జ్యువెల్ లోన్ కస్టమర్‌లు మా రిమైండర్‌లు మరియు రిజిస్టర్డ్ అడ్రస్ కారణంగా రసీదుతో కూడిన రిజిస్టర్ చేసిన పోస్ట్‌ను ఇప్పటికే వారికి పంపిన తర్వాత కూడా వారి రుణ ఖాతాలను సెటిల్ చేయడంలో విఫలమయ్యారని సమాచారం.
పూర్తి రుణ మొత్తాన్ని **30.01.2024**న లేదా అంతకు ముందు సెటిల్ చేయకపోతే, కస్టమర్ తాకట్టు పెట్టిన సెక్యూరిటీలు **30.01.2024**న **ఉదయం 11.00 గంటలకు** లేదా బ్యాంకుకు అనుకూలమైన మరేదైనా తేదీకి వేలం ద్వారా విక్రయించబడతాయి.తదుపరి నోటీసు లేకుండా మరియు బ్యాంక్ ప్రాంగణంలో లేదా ఇ-వేలం ప్లాట్‌ఫారమ్‌లో బహిరంగ వేలం విక్రయం ద్వారా బ్యాంక్ యొక్క పూర్తి సంతృప్తి కోసం. https://egold.auctiontiger.net

| Ref. No. | కస్టమర్ పేరు | బ్రాంచ్ పేరు | స్థూల ఆదాయం | నికర ఆదాయం |
|---|---|---|---|---|
| 94239737 | మేకపోతుల వెంకటేష్ | కేశమదురం | 24.50 | 24.00 |
| 29233232 | అమర్లపూడి అనురాగ్ | హనుమకొండ | 16.90 | 14.20 |
| 14134893 | మిసరగండ రాజ్ కుమార్ | భూపాల్‌పల్లి | 29.80 | 29.80 |
| 14133889 | మిసరగండ రాజ్ కుమార్ | భూపాల్‌పల్లి | 30.10 | 30.10 |
| 14136831 | కొండ సుధాకర్ | భూపాల్‌పల్లి | 10.30 | 8.70 |
| 14134473 | గడ్డం అశోక్ | భూపాల్‌పల్లి | 31.10 | 31.10 |

తేది : 20.01.2024
స్థలం : చెన్నై
అధీకృత అధికారి
డిబిఎస్ బ్యాంక్ ఇండియా లిమిటెడ్

* DBS బ్యాంక్ ఇండియా లిమిటెడ్ అనేది DBS బ్యాంక్ లిమిటెడ్ సింగపూర్ నుండి పూర్తి లైసెన్స్ కింద అనుబంధ సంస్థ

# అన్నా చెల్లెళ్ల, రాజకీయ రణం

**● షర్మిల ఎంట్రీతో జగన్ ఎగ్జిట్ ఖాయమేనా ● జగన్ సర్కార్ పతనమే అజెండాగా చెల్లి షర్మిల ● రాజకీయ రంగంలోనే సెంటిమెంట్ ఎక్కువ ● అన్నపై షర్మిల రాజకీయ యుద్ధం**



గుంటూరు, సూర్య ప్రత్యేక ప్రతినిధి : ఏపీలో ఇప్పుడు వైఎస్ కుటుంబ రాజకీయ రణం ఓ రేంజ్ లో ప్రారంభమైంది. ఏపీ కాంగ్రెస్ పగ్గాలు చేపట్టేందుకు షర్మిల రాష్ట్రంలో ఎంట్రీ ఇచ్చారు. రాజధాని నగరానికి వచ్చే దారిలో ఆమె కాన్వాయ్ ను పోలీసులు అడ్డగించడంతో రానున్న రోజులలో అన్నా చెల్లెల్ల పొలిటికల్ వార్ ఏ స్థాయిలో సాగనుందన్న విషయం అందరికీ అవగతమైంది. ఈ వార్ లో మాటల తూటాలే కాదు, కుటుంబ రహస్యాలూ ఫైర్ వర్క్స్ మాదిరిగా ఆకాశమే హద్దుగా బయటకు వస్తాయని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. అన్నయ్య జగన్ సర్కార్ పతనమే అజెండాగా చెల్లి షర్మిల ఏపీలో అడుగుపెట్టారు. ఆమె కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలిగా బాధ్యత తీసుకోవడానికి ముందే ఏపీలో పోలీసు వ్యవస్థ పంజా విసిరింది. అన్న సర్కార్ ఇలా ఆదేశాలు జారీ చేసిందో లేదో అలా పోలీసులు ఆమె కాన్వాయ్ ని అడ్డుకున్నారు. అయితే ఇటువంటి ఉడుత బెదరింపులకు బెదిరే రకం కాదు వైఎస్ బిడ్డ షర్మిల. అసలే ఫైర్ బ్రాండ్. ఈ ఘటనే నాందిగా ఆమె అన్న సర్కార్ పై నిప్పులు చెరిగారు. ఏపీ కాంగ్రెస్ దళపతిగా పదవీ బాధ్యతలు స్వీకరించేందుకు గన్నవరం నుంచి బెజవాడకు భారీ కాన్వాయ్‌లో పార్టీ ఆఫీసుకు బయలుదేరారు. వెంటనే పోలీసులు రంగప్రవేశం చేశారు. ర్యాలీకి అనుమతి లేదంటూ కాన్వాయ్ ని ఆపేశారు. దారి మళ్లాలని ఆదేశించారు. అయితే షర్మిల ససేమిరా అన్నారు. ఏపీలో నియంత పాలన నడుస్తోంది. కాంగ్రెస్ పార్టీని చూసి జగన్ సర్కారు వణికిపోతోందని ఎలుగెత్తారు. అక్కడితో ఆగకుండా ఏంటి సార్ మమ్మల్ని చూసి భయపడుతున్నారా? ఇదేమైనా ఇండియా పాకిస్తాన్ బోర్డరా? మీ అక్రమాలిక సాగవు. కార్యకర్తల కోసం జైలుకయినా వెళతా అంటూ షర్మిల చేసిన ఘాటు వ్యాఖ్యలు సోషల్‌మీడియాలో వైరల్ అయ్యాయి. పోలీసుల వైఖరికి నిరసనగా షర్మిల అక్కడే రోడ్డుపై బైఠాయించారు. దానితో దిగొచ్చిన పోలీసులు షర్మిల కాన్వాయ్‌ను అనుమతించారు. ఈ పరిణామంతో గంటల తరబడి ట్రాఫిక్ చాలాసేపు జామయింది. తాడేపల్లి ప్యాలెస్ ఆదేశాల మేరకే.. పోలీసులు ఓవరాక్షన్ చేశారని ఎలాంటి అనుమానాలకూ తావు లేకుండా కాంగ్రెస్ నేతలు కుండబద్దలు కొట్టినట్లు చెప్పేశారు. తాడేపల్లి ప్యాలస్ నుంచి ఆదేశాలు రాకపోతే వైఎస్ బిడ్డ షర్మిలను ఆపే ధైర్యం పోలీసులు చేయరని అంటున్నారు. సీఎం జగన్ ఆదేశాలు, సజ్జల డైరక్షన్ ప్రకారమే షర్మిలను పోలీసులు అడ్డుకున్నారని కాంగ్రెస్ ఆరోపిస్తోంది. పోలీసులు ఇప్పటికైనా జగన్ సర్కారు భజన మానకపోతే, భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకుంటారని కాంగ్రెస్ హెచ్చరించింది.

**అన్నపై షర్మిల రాజకీయ యుద్ధం :** వైఎస్‌కు అసలైన వారసురాలొచ్చిదంటూ కాంగ్రెస్ పెద్ద ఎత్తున నినాదాలు చేయడం ఈ సందర్భంగా ప్రత్యేకించి చెప్పుకోవాల్సి ఉంటుంది. ఇక తనను పోలీసులు అడ్డుకోవడం వరకూ అన్న జగన్ పై విమర్శల విషయంలో కొంచం ముందు వెనుకలాడిన షర్మిల ఇక ఏ శషబిషలూ లేకుండా జగన్ కు నేరుగా లైవ్ లోనే వార్నింగ్ ఇచ్చేశారు. ఏపీలో నియంత రాజ్యం నడుస్తోంది. అయితే రాజన్న బిడ్డ ఎవరికీ భయపడదు, రాష్ట్రంలో నియంత పాలనను అంతం చేస్తా అంటూ ప్రతిన పూనారు షర్మిల. ఆ నియంత జగనేననీ, తాను అంతమొందించేది జగన్ పాలననేననీ షర్మిల ఇంత కంటే నేరుగా చెప్పాల్సిన అవసరం ఏమైనా ఉందా? ఆ ఒక్క హెచ్చరికతో షర్మిల అన్నపై రాజకీయ యుద్ధం ప్రకటించేశారు.

**రాజకీయ రంగంలోనే సెంటిమెంట్ ఎక్కువ :** సినిమా రంగం తరువాత సెంటిమెంట్ ఎక్కువగా వర్కౌట్ అయ్యే రంగమేదైనా ఉందంటే అది రాజకీయ రంగమే. సినీ రంగం కంటే రాజకీయ రంగంలోనే సెంటిమెంట్ ఎక్కువ వర్కౌట్ అవుతుంది. ఔను సినిమాలలో సక్సెస్ కాంబినేషన్ నే దర్శకులు, నిర్మాతలూ రిపీట్ చేస్తుంటారు. తమ సినిమా కథాబలం మీద ఎంత నమ్మకం ఉంచుతారో సక్సెస్ కాంబినేషన్ అన్న సెంటిమెంటును అంత కంటే ఎక్కువగా నమ్ముతారు. అదే విధంగా రాజకీయాలలో కూడా సెంటిమెంట్ కు ఉన్న ప్రాధాన్యతే వేరు. ఇప్పుడు అదే సెంటిమెంట్ కారణంగా షర్మిల ఏపీ పాలిటిక్స్ లో సెంటరాఫ్ అట్రాక్షన్ గా మారిపోయారు. ఇప్పుడు ఆ సెంటిమెంట్ ప్రకారం చూసుకుంటే షర్మిల ఎంట్రీ తో జగన్ ఎగ్జిట్ ఖాయమైపోయిందనే భావన పొలిటికల్ సర్కిల్స్ లో బలంగా వ్యక్తం అవుతోంది. తొలి సారి పొలిటికల్ ఎంట్రీ ఇచ్చిన సమయంలో అంటే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది. షర్మిల తన అన్న జగన్ కు మద్దతుగా విస్తృాఎతంగా ప్రచారం చేశారు. 2014 ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఘోరంగా పరాజయం పాలైంది. ఆ తరువాత విభజిత ఆంధ్రప్రదేశ్ లో తెలుగుదేశం అధికారంలోకి వచ్చింది. 2019 ఎన్నికలలో షర్మిల అధికార తెలుగుదేశం పార్టీ పరాజయం కోసం అన్న జగన్ కు మద్దతుగా విస్తృా ఎతంగా ప్రచారం చేశారు. ఆ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ పరాజయాన్ని మూటగట్టుకుని ప్రతిపక్షానికి పరిమితమైంది. ఆ తరువాత షర్మిల తెలంగాణలో తన రాజకీయ ప్రస్థానం ఆరంభించారు. నేరుగా బీఆర్ఎస్ ను టార్గెట్ చేశారు. సుదీర్ఘ పాదయాత్ర చేశారు.

**తెలంగాణలోనూ అదే రిపీట్ :** 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో ఆమె పార్టీ పోటీలో లేదు. కాంగ్రెస్ కు మద్దతుగా పోటీ నుంచి వైదొలగింది. ఆ ఎన్నికలలో బీఆర్ఎస్ పరాజయం పాలైంది. ప్రతిపక్షంగా ఉన్న కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. అంటే 2019 ఎన్నికలలో ఏపీలో ఆమె ప్రచారం అధికార పక్షాన్ని గద్దె దించి ప్రతిపక్షాన్ని అధికారంలోకి తీసుకువచ్చింది. 2023 ఎన్నికలలో తెలంగాణలోనూ అదే రిపీట్ అయ్యింది.

**MUTHOOT FINCORP LTD. | బంగారం వేలం ప్రకటన**

**Regd. Office: Muthoot Centre, TC No 27/3022, Punnen Road, Thiruvananthapuram, Kerala, India - 695001. CIN : U65929KL1997PLC011518, Ph: +91 471 4911400, 2331427**

దిగువ శాఖలనుండి 31.03.2023 & MSGL, SPL-16, One plus, Guide Prepaid, Super value, ADGL and all other 6 months tenure Gold loans up to 30.06.2023 and MSGB, SME Suvarna & EMI due up to 31.12.2023 వరకు బంగారు నగలపై రుణం తీసుకున్నవారందరికీ ఈ నోటీసు మూలంగా తెలియజేయునది ఏమనగా తాకట్టు పెట్టిన నగలు విడిపించుకునే గడువు ముగిసినందువలన మరియు పలుసార్లు నోటీసులు పంపబడినా విడిపించుకోనందువలన తాకట్టు పెట్టబడిన ఆభరణాలు 07.02.2024 ఉ.10.00 గంటల నుండి వేలం వెయ్యబడతాయి.

**JANAGAON DISTRICT - JANAGAON:** 147000158, F12183, F21841, F21937, F22003, F22026, F22035, F22062, F22069, F22083, F22088, F22149, F22307, F22331, F22362, F22363, F22369, F22370, F22371, F22373, F22378, F22399, F22401, F22403, F22414, F22436, F22446, F22447, F22450, F22453, F22458, F22472, F22479, F22481, F22491, F22493, F22502, F22503, F22509, F22528, F22536, F22541, F22542, F22556, F22562, F22582, F22593, F22595, F22601, F22607, F22613, F22625, F22630, F22638, F22644, F22654, F22667, F22682, F22708, F22718, F22726, F22734, F22735, F22740, F22746, F22764, F22769, F22771, F22778, F22791, F22792, F22800, F22805, F22807, F22867, F22960, F23020, F23025, F23029, F23031, F23032, F23041, F23047, F23051, F23053, F23054, F23060, F23078, F23085, F23088, F23102, F23104, F23109, F23112, F23116, F23117, F23118, F23125, F23126, F23128, F23129, F23135, F23140, F23151. **THARIGOPPULA-WARANGAL:** F18565, F18729, F18782, F18840, F18845, F19033, F19097, F19132, F19150, F19152, F19161, F19191, F19197, F19207, F19210, F19211, F19213, F19226, F19243, F19249, F19274, F19277, F19280, F19318, F19334, F19345, F19346, F19351, F19354, F19359, F19369, F19373, F19374, F19377, F19384, F19391, F19392, F19405, F19409, F19419, F19422, F19427, F19431, F19434, F19437, F19438, F19443, F19447, F19451, F19460, F19461, F19467, F19468, F19469, F19475, F19476, F19485, F19486, F19488, F19489, F19500, F19501, F19504, F19517, F19520, F19523, F19545, F19546, F19551, F19562, F19571, F19582, F19588, F19592, F19595, F19601, F19602, F19613, F19617, F19620, F19625, F19639, F19641, F19642, F19646, F19649, F19653, F19687, F19693, F19695, F19696, F19701, F19715, F19720, F19722, F19728, F19733, F19734, F19737, F19996, F20005, F20007, F20012, F20014, F20015, F20018, F20025, F20028, F20044, F20045, F20050, F20057, F20058, F20066, F20092. **JAYASHANKAR BHUPALPALLY DISTRICT - BHUPALPALLY:** F10019, F10060, F10094, F10124, F10155, F10158, F10183, F10186, F10187, F10197, F10241, F10273, F10275, F10320, F10403, F10452, F10470, F10481, F10483, F10490, F10493, F10499, F10502, F10513, F10526, F10528, F10535, F10541, F10549, F10554, F10562, F10566, F10573, F10577, F10581, F10586, F10590, F10601, F10603, F10605, F10608, F10618, F10634, F10637, F10640, F10641, F10645, F10653, F10656, F10664, F10666, F10674, F10679, F10687, F10690, F10695, F10702, F10709, F10713, F10718, F10719, F10723, F10727, F10729, F10738, F10745, F10746, F10747, F10753, F10756, F10761, F10775, F10780, F10781, F10784, F10793, F10802, F10806, F10808, F10810, F10812, F10815, F10817, F10818, F10822, F10823, F10827, F10832, F10841, F10843, F10846, F10849, F10856, F10868, F11035, F11038, F11039, F11042, F11045, F11046, F11052, F11054, F11061, F11062, F11063, F11074, F11081, F11090, F11091, F11092, F11095, F11099, F11103, F11104, F11105, F11108, F11111, F11113, F11114, F11117, F11119, F11121, F11122, F11124, F11126, F11131, F11137, F11138, F11145, F11146, F11147, F9626, F9888, F9890, F9935. **KATARAM:** F17300, F17426, F17497, F17519, F17575, F17653, F17839, F18125, F18133, F18135, F18193, F18221, F18304, F18338, F18405, F18409, F18429, F18511, F18624, F18716, F18757, F18758, F18805, F18880, F18892, F18899, F18950, F19030, F19058, F19066, F19075, F19112, F19153, F19238, F19319, F19337, F19375, F19386, F19388, F19393, F19395, F19397, F19398, F19400, F19411, F19417, F19425, F19440, F19490, F19518, F19520, F19541, F19562, F19563, F19589, F19649, F19652, F19666, F19685, F19742, F19802, F19816, F19828, F19863, F19891, F19897, F19916, F19932, F19941, F19964, F19972, F19994, F20004, F20006, F20009, F20028, F20030, F20041, F20046, F20051, F20053, F20054, F20055, F20063, F20074, F20077, F20080, F20088, F20093, F20119, F20143, F20145, F20147, F20155, F20157, F20158, F20167, F20168, F20169, F20171, F20172, F20176, F20179, F20184, F20192, F20202, F20205, F20206, F20212, F20219, F20225, F20237, F20239, F20252, F20275, F20278, F20284, F20287, F20290, F20291, F20306, F20322, F20326, F20334, F20335, F20337, F20343, F20344, F20348, F20357, F20364, F20368, F20373, F20374, F20381, F20388, F20389, F20394, F20395, F20396, F20403, F20406, F20413, F20416, F20420, F20421, F20422, F20425, F20428, F20447, F20449, F20452, F20462, F20463, F20475, F20477, F20479, F20487, F20492, F20495, F20502, F20505, F20517, F20519, F20523, F20529, F20544, F20549, F20552, F20553, F20561, F20562, F20563, F20564, F20569, F20570, F20576, F20579, F20580, F20588, F20589, F20602, F20603, F20604, F20615, F20623, F20624, F20629, F20630, F20633, F20638, F20640, F20641, F20644, F20647, F20649, F20656, F20659, F20663, F20665, F20666, F20688, F20693, F20700, F20704, F20709, F20711, F20714, F20716, F20719, F20721, F20725, F20727, F20728, F20738, F20739, F20741, F20749, F20759, F20762, F20767, F20768, F20770, F20771, F20772, F20778, F20781, F20783, F20784, F20786, F20791, F20805, F20811, F20812, F20813, F20815, F20821, F20823, F20825, F20828, F20833, F20838, F20840, F20847, F20854, F20855, F20856, F20858, F20861, F20862, F20869, F20870, F20875, F20877, F20888, F20892, F20894, F20895, F20901, F20903, F20907, F20908, F20909, F20910, F20911, F20914, F20919, F20926, F20928, F20930, F20933, F20934, F20935, F20936, F20937, F20939, F20940, F20941, F20943, F20949, F20950, F20952, F20958, F20969, F20971, F20973, F20976, F20981, F20990, F20992, F20995, F21003, F21011, F21012, F21023, F21024, F21027, F21028, F21029, F21030, F21031, F21417, F21443, F21449, F21458, F21461, F21472, F21478, F21483, F21490, F21492, F21493, F21496, F21498, F21499, F21509, F21515, F21523, F21526, F21527, F21530A, F21534, F21537, F21538, F21539, F21543, F21544, F21547, F21550, F21552, F21553, F21558, F21560, F21561, F21562, F21563, F21564, F21570, F21571, F21572, F21578, F21585, F21587, F21589, F21590, F21593, F21595, F21596, F21598, F21599, F21600, F21602, F21604, F21606, F21609, F21611, F21613, F21614, F21616, F21617, F21618, F21619, F21622, F21624, F21627, F21628, F21632, F21633, F21634, F21636, F21640, F21642, F21643, F21645, F21646, F21647, F21648, F21650, F21653, F21655, F21659, F21661, F21663, F21664, F21665, F21669, F21672, F21673, F21675, F21684, F21686, F21687, F21688, F21689, F21690, F21692, F21693, F21694, F21695, F21696, F21698, F21700, F21703, F21706, F21707, F21711, F21713, F21715, F21716, F21718, F21719, F21721, F21728, F21730, F21731, F21734, F21735, F21740, F21748, F21749, F21751, F21752, F21756, F21757, F21758, F21759, F21761, F21762, F21764, F21765, F21767, F21769, F21775, F21780, F21782, F21785, F21786, F21790, F21792, F21796, F21797, F21798, F21800, F21801, F21803, F21804, F21805, F21806, F21807, F21809, F21812, F21820, F21822, F21823, F21824, F21829, F21833, F21835, F21836, F21838, F21841, F21845, F21848, F21849, F21851, F21858, F21862, F21863, F21864, F21865, F21866, F21869, F21871, F21881, F21883, F21886, F21887, F21888, F21890, F21893, F21897, F21898, F21900, F21901, F21903, F21904, F21909. **MAHABOOBABAD DISTRICT - KESAMUDRAM:** 3973000227, F22947, F23620, F23655, F23656, F24240, F24269, F24438, F24494, F24527, F24541, F24567, F24633, F24636, F24653, F24742, F24765, F24799, F24814, F24852, F24857, F24872, F24924, F24963, F24986, F25009, F25012, F25114, F25136, F25237, F25294, F25304, F25310, F25322, F25331, F25335, F25365, F25376, F25395, F25399, F25444, F25464, F25466, F25469, F25470, F25471, F25475, F25483, F25494, F25509, F25512, F25514, F25515, F25542, F25545, F25567, F25584, F25589, F25595, F25603, F25612, F25617, F25619, F25626, F25641, F25645, F25651, F25654, F25669, F25683, F25693, F25695, F25701, F25708, F25709, F25710, F25712, F25724, F25728, F25732, F25733, F25736, F25744, F25747, F25751, F25759, F25770, F25772, F25793, F25795, F25810, F25812, F25844, F25847, F25857, F25877, F25879, F25889, F25896, F25898, F25901, F25907, F25916, F25917, F25919, F25920, F25935, F25946, F25956, F25960, F25964, F25971, F25973, F25977, F25983, F25985, F25990, F25992, F25993, F25995, F26003, F26004, F26007, F26008, F26013, F26015, F26016, F26017, F26018, F26020, F26022, F26026, F26027, F26030, F26031, F26043, F26045, F26048, F26049, F26055, F26057, F26068, F26074, F26075, F26081, F26094, F26117, F26118, F26132, F26135, F26140, F26144, F26157, F26158, F26160, F26167, F26176, F26178, F26186, F26187, F26191, F26193, F26194, F26196, F26198, F26199, F26203, F26210, F26224, F26235, F26237, F26244, F26258, F26262, F26276, F26279, F26282, F26291, F26293, F26294, F26306, F26313, F26381, F26382, F26383, F26386, F26387, F26389, F26391, F26393, F26394, F26395, F26396, F26397, F26401, F26404, F26405, F26406, F26407, F26408, F26410, F26412, F26415, F26419, F26420, F26421, F26422, F26423, F26425, F26429, F26430, F26431, F26432, F26433, F26434, F26436, F26437, F26441, F26444, F26447, F26448, F26449, F26450, F26453, F26456, F26458, F26460, F26461, F26462, F26463, F26464, F26466, F26467, F26468, F26469, F26470, F26471, F26475, F26476, F26477, F26478, F26480, F26482, F26483, F26484, F26491, F26496, F26498, F26500, KSDM#100-MG. **MAHABOOBABAD:** 1448000010, 1448000024, 1448000033, 1448000038, 1448000057, 1448000058, 1448000059, 1448000068, 1448000076, 1448000080, 1448000081, 1448000099, 1448000114, 1448000124, 1448000131, 1448000141, 1448000153, 1448000154, 1448000158, 1448000165, 1448000171, 1448000190, 1448000192, 1448000203, 1448000245, 1448000247, 1448000249, 1448000252, 1448000256, 1448000264, 1448000266, 1448000275, 1448000322, 1448000357, 1448000364, 1448000381, 1448000384, 1448000393, 1448000394, 1448000401, 1448000404, 1448000406, 1448000411, 1448000422, 1448000424, 1448000425, 1448000428, 1448000429, 1448000431, 1448000439, 1448000446, 1448000456, 1448000458, 1448000459, 1448000470, 1448000475, 1448000477, 1448000495, 1448000509, 1448000523, 1448000538, 1448000539, 1448000555, 1448000557, 1448000558, 1448000565, 1448000575, 1448000589, 1448000598, 1448000607, 1448000608, 1448000610, 1448000625, 1448000626, 1448000648, 1448000650, 1448000652, 1448000658, 1448000664, 1448000672, 1448000679, 1448000685, 1448000692, 1448000696, 1448000702, 1448000704, 1448000710, 1448000717, 1448000721, 1448000723, 1448000726, 1448000754, 1448000766, 1448000769, 1448000774, 1448000781, 1448000786, 1448000787, 1448000795, 1448000824, 1448001335, 1448001759, F43999, F64847, F69205, F79627, F79827, F80020, F80601, F80951, F81098, F81176, F81270, F81917, F82055, F82145, F82224, F82270, F82396, F82420, F82529, F82536, F82539, F82546, F82561, F82571, F82635, F82660, F82676, F82688, F82758, F82793, F82824, F82883, F82894, F82906, F82946, F82957, F83008, F83019, F83036, F83037, F83055, F83099, F83109, F83123, F83236, F83247, F83255, F83279, F83336, F83384, F83398, F83461, F83462, F83475, F83482, F83520, F83565, F83577, F83611, F83615, F83616, F83626, F83680, F83716, F83721, F83837, F83840, F83858, F83959, F83963, F84016, F84065, F84116, F84132, F84163, F84167, F84330, F84331, F84375, F84388, F84538, F84545, F84582, F84602, F84643, F84644, F84824, F84835, F84837, F84905, F84917, F84920, F84950, F84966, F84978, F84997, F85041, F85055, F85056, F85068, F85082, F85088, F85090, F85106, F85119, F85125, F85131, F85149, F85159, F85160, F85164, F85165, F85181, F85201, F85255, F85276, F85288, F85318, F85320, F85347, F85348, F85356, F85358, F85390, F85400, F85407, F85415, F85440, F85449, F85451, F85461, F85465, F85499, F85501, F85505, F85524, F85528, F85541, F85547, F85550, F85590, F85600, F85612, F85616, F85618, F85624, F85629, F85633, F85634, F85669, F85697, F85703, F85728, F85743, F85745, F85751, F85759, F85768, F85776, F85797, F85809, F85823, F85825, F85828, F85859, F85865, F85867, F85876, F85881, F85897, F85910, F85915, F85929, F85930, F85940, F85962, F85964, F85966, F85972, F85975, F85984, F85988, F85997, F86004, F86010, F86013, F86017, F86020, F86021, F86035, F86036, F86037, F86041, F86042, F86050, F86051, F86061, F86064, F86067, F86070, F86071, F86074, F86078, F86080, F86119, F86120, F86121, F86122, F86123, F86124, F86130, F86131, F86132, F86133, F86135, F86145, F86147, F86148, F86150, F86151, F86156, F86157, F86162, F86164, F86166, F86167, F86169, F86171, F86172, F86173, F86174, F86175, F86176, F86177, F86178, F86179, F86180, F86185, F86193, F86194, F86195, F86198, F86199, F86200, F86202, F86205, F86206, F86207, F86208, F86209, F86210, F86212, F86214, F86219, F86220, F86223, F86224, F86225, F86226, F86233, F86234, F86235, F86237, F86238, F86240, F86241, F86242, F86243, F86245, F86247, F86248, F86251, F86252, F86253, F86254, F86256, F86257, F86261, F86262, F86266, F86267, F86271, F86272, F86276, F86278, F86280, F86281, F86282, F86284, F86287, F86289, F86290, F86291, F86294, F86297, F86300, F86304, F86310, F86314, F86315, F86319, F86320, F86324, F86325, F86327, F86330, F86333. **MARIPEDA:** F4715, F4727, F4781, F4887, F5034, F5169, F5222, F5240, F5241, F5246, F5257, F5281, F5298, F5344, F5375, F5396, F5431, F5464, F5492, F5502, F5569, F5582, F5586, F5596, F5658, F5659, F5668, F5669, F5671, F5684, F5692, F5694, F5696, F5700, F5701, F5761, F5763, F5768, F5775, F5790, F5792, F5796, F5797, F5822, F5823, F5829, F5834, F5841, F5881, F5882, F5888, F5889, F5896, F5897, F5901, F5906, F5922, F5926, F5929, F5934, F5938, F5940, F5942, F5946, F5952, F5955, F5957, F5958, F5961, F5969, F5985, F5987, F5995, F5997, F6017, F6019, F6025, F6029, F6031, F6034, F6054, F6055, F6056, F6071, F6074, F6234, F6245, F6247, F6248, F6259, F6261, F6262, F6268, F6275, F6282, F6302, F6322, F6327, F6330, F6337, F6341. **THORRUR:** F28785, F28884, F29126, F29258, F29282, F29286, F29310, F29351, F29368, F29387, F29433, F29502, F29515, F29549, F29581, F29593, F29599, F29607, F29632, F29634, F29661, F29770, F29778, F29791, F29806, F29876, F29921, F29922, F29930, F29942, F29954, F29966, F29986, F30019, F30024, F30030, F30039, F30069, F30071, F30081, F30082, F30085, F30089, F30094, F30098, F30104, F30121, F30125, F30126, F30128, F30133, F30136, F30137, F30142, F30158, F30164, F30170, F30171, F30172, F30191, F30209, F30212, F30216, F30217, F30226, F30239, F30263, F30268, F30277, F30282, F30288, F30291, F30293, F30301, F30302, F30309, F30311, F30316, F30318, F30326, F30334, F30341, F30347, F30348, F30350, F30354, F30357, F30364, F30368, F30372, F30386, F30391, F30393, F30395, F30400, F30405, F30426, F30445, F30449, F30452, F30461, F30465, F30466, F30475, F30476, F30477, F30485, F30503, F30506, F30509, F30511, F30520, F30521, F30593, F30629, F30728, F30729, F30733, F30739, F30750, F30751, F30760, F30761, F30762, F30763, F30778, F30785, F30791, F30792, F30796, F30798, F30799, F30806, F30811, F30815, F30817, F30820, F30833, F30834, F30835, F30836, F30837, F30838, F30839, F30843, F30846, F30848, F30849, F30854, F30858, F30861, F30862, F30865, F30866, F30868, F30870, F30878, F30881, F30884, F30889, F30893, F30901, F30904, F30905, F30907, F30911, F30912, F30914, F30915, F30916.

వేలం సంబంధిత శాఖలలో నిర్వహించబడుతుంది. ఒకవేళ ఏదైనా కారణాల వలన ఆరోజు వేలం ముగియనట్లయితే, 17.02.2024 ఉ.10.00 గం.లకు **BHUPALPALLY:** Muthoot FInCorp Ltd., First Floor, B.Shankaraiah, HNo:3-222/C ,Main Road Bhupalpally, SBI Line, Above Shiva Book Stall, Bhupalpally, Telangana - 506169. **JANAGAON:** Muthoot FInCorp Ltd., First Floor, Alladi Complex, 2-6-143, Bus Stand Road, Near D S P Office, Jangaon, Telangana - 506167. **MAHABOOBABAD:** Muthoot FInCorp Ltd., First Floor, Tirumala Building, 3-5-1/2,3, Narsampet Road, Opposite APSRTC Bus Stand, Mahaboobabad, Telangana - 506101. లో వేలం వెయ్యబడతాయి. వేలంలో పాల్గొనే వేలందారులు తమ ఫోటో ఐడి కార్డు, ప్యాన్ కార్డుని చూపించాలి. వేలంపాట పాడినవారు నగదు మొత్తాన్ని RTGS ద్వారా కంపెనీ ఖాతాకు బదిలీ చెయ్యాలి.

ముథూట్ ఫిన్‌కార్ప్ లిమిటెడ్

సూర్య
విజయవాడ
బుధవారం
24 జనవరి 2024



# సంపాదకీయం

editpage@suryaa.com

భిన్నత్వంలో ఏకత్వం' నినాదంతో సాగుతున్న సువిశాల భారతంలో అధిక జనాభా, నిరక్షరాస్యత, పేదరికం, నిరుద్యోగం, అసమానతల భూతం లాంటి గంభీరమైన పలు సమస్యలు గత 7దశాబ్దాలుగా స్వతంత్ర భారతదేశాన్ని సవాళ్ళ గా వెంటాడుతూనే ఉన్నాయి. దీనికి తోడుగా భారతదేశంలో లింగ వివక్ష, బాలికల/మహిళా హక్కుల ఉల్లంఘన, బాలికల్ని విద్యకు దూరం చేయడం, ఆడ బిడ్డల్లో పోషకాహారలోపం, అమ్మాయిలకు ఆరోగ్య వసతుల లేమి లాంటి పలు సమస్యలు నేటికీ మనల్ని వెక్కిరిస్తూనే ఉన్నాయి. నేటి బాలికలే రేపటి అమ్మ, ఆలి, గృహిణి, బిడ్డ, సోదరిగా బహు పాత్రల్ని సమర్థవంతంగా తమ విధులను తూచా తప్పకుండా నిర్వహిస్తున్నప్పటికీ ఆమె అనారోగ్యాల పాలు అవుతూనే ఉన్నది. బాలికల సమస్యలను గుర్తించడంతో పాటు వాటిని పట్టుదలతో అధిగమిం చడానికి తీసుకోవలసిన చర్యలను చర్చించడం, కూతురిని కొడుకుతో సమానంగా పెంచడం లాంటి సామాజిక అంశాల్లో లోతైన అవగాహన కల్పించాలనే సదుద్దేశంతో ప్రతి ఏటా 24 జనవరి రోజున 'జాతీయ బాలికల దినోత్సవం' పాటించుట జరుగుతున్నది. కేంద్ర మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వశాఖ 2008 నుంచి నిర్వహిస్తున్న జాతీయ బాలికల దినం సందర్భంగా బాలికల హక్కుల పరిరక్షణ పట్ల అవగాహన కల్పించుట జరుగుతుంది.

గర్భంలో ఆడ శిశువు ఉందని తెలిసి భ్రూణహత్యలకు పాల్పడడంతో మొదలు అడుగడుగున లింగ వివక్షతో బాలికలను రెండవ శ్రేణి పౌరులుగా భావించడం,

## భారత బాలికలకు మానవ హక్కులు లేవా...!

లైంగిక వేధింపులు, మానభంగాలు, అత్యాచార హత్యలు, వ్యక్తిగత ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం, పాఠశాల/ఉన్నత విద్యకు దూరం చేయడం, పోషకాహారలోప అనారోగ్యాలు లాంటి సమస్యల వరకు భారత బాలికలు అభాగ్య పౌరులుగా నేటికీ వివక్షకు గురి కావడం జాతికే అవమానకరం. భారత ప్రభుత్వం బాలికల వికాసానికి తీసుకుంటున్న పలు చర్యలు ఆశించిన ఫలితాల్ని ఇవ్వడం లేదు. బాలికల వికాసానికి ప్రథమ అడుగులు ఇంటి నుండే ప్రారంభం కావాలి. అమ్మానాన్నలు కొడుకుతో సమానంగా కూతుర్లను పెంచి పోషించి విద్యాబుద్ధులు నేర్పించాలి. 2015లో భ్రూణ హత్యల కారణంగా 6 ఏండ్ల లోపు బాలల లింగ నిష్పత్తి 1000 : 900 (బాలురు : బాలికలు) మరియు 2011లో 1000 : 918 మాత్రమే ఉండడం దేశానికి శాపంగా మారనుంది. 2008లో కొన్ని ఉత్తర భారత రాష్ట్రాల్లో ఈ లింగ నిష్పత్తి 1000 : 800 వరకు పడిపోవడం దేశ దౌర్భాగ్యం. మహిళా వివక్షకు నిదర్శనంగా లింగ నిష్పత్తి పడిపోవడం జరిగితే దేశ సుస్థిరాభివృద్ధి కుంటుపడుతుందని గమనించాలి. లింగ నిష్పత్తి పడిపోకుండా లింగ నిర్ధారణ పరీక్షల నిషేధం, చట్టవ్యతిరేక అబార్షన్లను కట్టడి చేయడం, ఆడ శిశువు జననాంతర జాగ్రత్తలు, గర్భిణికి పోషకాహార కల్పన లాంటి చర్యలు విధిగా తీసుకోవాలి.

బాలికలకు పాఠశాల విద్యతో పాటు ఉన్నత విద్యను అందుబాటులోకి తేవాలి. నేటికీ పురుషుల అక్షరాస్యతా రేటు 82 శాతం ఉండగా, మహిళలకు 64 శాతం మాత్రమే ఉన్నది. మహిళా సాధికారతకు, మహిళా విద్యకు ప్రత్యక్ష సంబంధం ఉంటుంది. మహిళా విద్యతో వారిలో ఆత్మవిశ్వాసం, సంపాదన, గృహ నిర్ణయాల్లో భాగస్వామ్యం, పిల్లల విద్యాభ్యాసం, గృహ ఆరోగ్య పరిరక్షణ లాంటి సానుకూల ఫలితాలు సిద్ధిస్తాయి. గ్రామీణ బాలికల్లో పోషకాహారలోపం, రక్తహీనత, విటమిన్ లోపాలు సర్వసాధారణంగా కనిపిస్తున్నాయి. బాల్యవివాహ వ్యవస్థ నేటికీ జడలు విప్పుతూనే ఉంది. ప్రపంచవ్యాప్తంగా ప్రతి ముగ్గురు బాలికల్లో ఒక భారతీయ బాలిక బాల్యవివాహ ఉచ్చులో పడుతోందనే కఠిన వాస్తవాన్ని యూనిసెఫ్ ప్రకటించింది. బాలికలు/యువతులపై అత్యాచారాలు, లైంగిక హింసలు, ఆసిడ్ దాడులు, భ్రూణ హత్యలు, బలవంతపు వ్యభిచార వృత్తులు, గృహ హింస, వరకట్న వేధింపులు, బాలికల అక్రమ రవాణ, పని ప్రదేశాల్లో వేధింపులు, ఆడ శిశువును భారంగా భావించడం లాంటి అనేక సమస్యలు గత 10 సంవత్సరాలుగా పెరుగుతూనే ఉన్నాయి. ఇప్పటికీ అన్ని విద్యాలయాల్లో బాలికలకు ప్రత్యేక టాయిలెట్ వసతులు కల్పించకపోవడం అత్యంత బాధాకరం. బాలికలకు వైద్య సదుపాయాలు, హక్కుల పరిరక్షణ, గౌరవంతో కూడిన రక్షణలు, ఆర్థిక స్వేచ్ఛ, సాంకేతిక విద్య, మాతాశిశు ఆరోగ్య కేంద్రాలు, వ్యక్తిగత పరిశుభ్రత పట్ల అవగాహనలు కలిగించడం మన కనీస కర్తవ్యంగా భావించాలి. ప్రభుత్వాలు కల్పిస్తున్న 'సేవ్ గర్ల్ చైల్డ్', 'సుకన్య సమృద్ధి యోజన', 'బాలికా సమృద్ధి యోజన', 'బేటీ పడావో బేటీ బచావో', 'కళ్యాణ లక్ష్మి', 'సిబియస్ఈ ఉడాన్', 'నేషనల్ స్కీమ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్', 'విద్యలో మహిళలకు రిజర్వేషన్ల' కల్పన లాంటి పథకాల పట్ల అవగాహన కల్పించాలి.

ఆడ బిడ్డ పుట్టుకను మహాలక్ష్మి జననంగా భావించాలి. అమ్మాయిలో రేపటి అమ్మను దర్శించాలి. ఆడది అబల కాదని, అన్నిరంగాల్లో పురుషులతో సమానంగా దూసుకుపోతున్న ఆదిశక్తి సబల రూపంగా విశ్వసించాలి. అమ్మాయి లేని ఇల్లు నవ్వుల దీపం లేని చిక్కటి చీకటి కమ్మిన గృహంతో సమానమని నమ్ముదాం. అమ్మాయిలను ఆదరిద్దాం, ఆరాదిద్దాం. అమ్మ లేక జననం లేదు, అమ్మ ప్రేమకు ప్రత్యామ్నాయం లేదు. అమ్మాయిలో చదువుల సరస్వతి, సంపదల లక్ష్మి, ధైర్య దుర్గలను దర్శిస్తూ వారి ఉన్నతికి ఊతం అవుదాం.

# గాజాలో పిల్లల పరిస్థితి ఘోరాతి ఘోరం

జనక మోహన రావు దుంగ
8247045230

■ కాల్పుల విరమణ కోసం అత్యవసర అంతర్జాతీయ పిలుపు ■ ప్రబలుతున్న హెపటైటిస్-ఎ తదితర అంటువ్యాధులు ■ పేలవమైన పోషణ- అసురక్షిత నీరులతో అమానవీయ పరిస్థితులు ■ ఐదు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు పిల్లలలో అతిసారం కేసులు ■ బాంబు దాడి నేరుగా నవజాత శిశువులపై ప్రభావం



అన్ని యుద్ధాలలో మొదటగా ఎక్కువగా బాధపడేది పిల్లలే. యుద్ధాలకు కూడా నియమాలు ఉంటాయి. ఏ పిల్లవాడు కూడా అవసరమైన సేవలకు దూరంగా ఉండకూడదు లేదా మానవతా దృక్పథానికి దూరంగా ఉండకూడదు. సాయుధ పోరాటంలో ఏ పిల్లవాడిని బందీగా ఉంచకూడదు లేదా ఏ విధంగానూ ఉపయోగించకూడదు. ఆసుపత్రులు మరియు పాఠశాలలు బాంబు దాడుల నుండి రక్షించబడాలి మరియు అంతర్జాతీయ మానవతా చట్టం ప్రకారం వాటిని సైనిక ప్రయోజనాల కోసం ఉపయోగించకూడదు. ఇజ్రాయెల్‌లో హమాస్ నేతృత్వంలోని దాడులకు ప్రతిస్పందనగా విస్తృతమైన ఇజ్రాయెల్ బాంబు దాడులు ప్రారంభమైనప్పటి నుండి దాదాపు 20,000 జననాలు జరిగాయని కాల్పుల విరమణ కోసం అత్యవసర అంతర్జాతీయ పిలుపులను పునరుద్ఘాటిస్తూ యునిసెఫ్ నివేదించింది. తల్లులు ప్రసవించే ముందు ప్రసవ సమయంలో మరియు తరువాత తగిన వైద్య సంరక్షణ, పోషకాహారం రక్షణను పొందడంలో అనూహ్యమైన సవాళ్లను ఎదుర్కొంటున్నారు. స్వచ్ఛమైన నీరు, శుభ్రమైన మరుగుదొడ్లు మరియు పరిసరాలను శుభ్రంగా ఉంచే అవకాశం లేకపోవడంతో గాజాలో హెపటైటిస్-ఎ అంటువ్యాధులు ప్రబలుతున్నాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ తాజా సమాచారం ప్రకారం సగటున 500 మంది ఒక టాయిలెట్‌ను పంచుకుంటున్నారు మరియు 2,000 మందికి పైగా ప్రజలు ఒకే షవర్‌ని ఉపయోగించుతున్నారు. ఇది వ్యాధి వ్యాప్తి చెందే ప్రమాదాన్ని పెంచుతుంది. 2023 చివరి మూడు నెలల్లో నమోదైన ఐదు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలలో అతిసారం కేసులు 2022లో అదే కాలం నుండి వచ్చిన కేసుల కంటే 26 రెట్లు ఎక్కువగా నమోదయ్యాయి. ఖాన్ యూనిస్‌లోని నాజర్ మెడికల్ కాంప్లెక్స్‌లో యుద్ధానికి ముందు ఉన్న వైద్యులు 24 మందితో పోలిస్తే ఇప్పుడు కేవలం ఇద్దరు మాత్రమే అందుబాటులో ఉన్నారు. ఇంటెన్సివ్ కేర్ పడకలు 45 నుండి 14 కి తగ్గాయి. ప్రారంభంలో ఉన్న 20 మంది నర్సులలో నలుగురు మాత్రమే అందుబాటులో ఉన్నారు. గాజాలో అత్యంత దుర్బలమైన మహిళలు మరియు పిల్లలకు సహాయం చేయడానికి యునిసెఫ్ పాల సప్లిమెంట్లను అందజేస్తునే ఉంది. బలహీనంగా ఉన్న తల్లులు వారి నవజాత శిశువులకు పాలివ్వలేని పరిస్థితి గాజాలో ఉంది. యుద్ధం ప్రారంభమైన 105 రోజుల నుండి, స్థిరమైన బాంబు దాడి మరియు స్థానభ్రంశం నేరుగా నవజాత శిశువులపై ప్రభావం చూపుతుంది, ఫలితంగా పోషకాహార లోపం, అభివృద్ధి సమస్యలు మరియు ఇతర ఆరోగ్య సమస్యలు అధికం అవుతున్నాయి. రెండు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న సుమారు 1,35,000 మంది పిల్లలు ఈ రోజు తీవ్రమైన పోషకాహార లోపానికి గురయ్యే ప్రమాదంలో ఉన్నారు. తాత్కాలిక ఆశ్రయాలు, పేలవమైన పోషణ మరియు అసురక్షిత నీరు వంటి అమానవీయ పరిస్థితులు కనబడుతున్నాయి. కొంతమంది తల్లులు రక్తస్రావంతో చనిపోతున్నప్పుడు వారి నవజాత శిశువులు బాధపడుతున్న తీరు చూసిన వారి గుండెలను పిండేస్తున్నాయి. గాజా ఆరోగ్య మంత్రిత్వ శాఖ ప్రకారం దాదాపు 25,000 మంది మరణించినట్లు నివేదించబడిన నివేదికలపై యు యన్ మానవ హక్కుల కార్యాలయం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఇందులో 70 శాతం మంది మహిళలు మరియు పిల్లలు ఉన్నారు. కనీసం మరో 61,500 మంది గాయపడ్డారు, ఇంకా అనేక వేల మంది శిథిలాల కింద ఉన్నారు. కమ్యూనికేషన్ పరికరాలతో సహా క్లిష్టమైన పరికరాల దిగుమతిపై ఇజ్రాయెల్ ఆంక్షల వల్ల గాజాలో సురక్షితమైన మరియు ప్రభావవంతమైన సహాయ కార్యక్రమాలు జరగడం లేదు. వాడిగాజాకు ఉత్తరాన ఉన్న ప్రాంతాలలో ఉండే ప్రజల ప్రాణాలను రక్షించే ప్రయత్నాలను కూడా ఇజ్రాయెల్ సైన్యం అడ్డుకుంటున్నాయి. స్థానభ్రంశం చెందిన ప్రజలు వేలల్లో రాఫాకు చేరుకోవడం కొనసాగిస్తున్నారు.

ప్లాస్టిక్ సంచులతో తయారు చేయబడిన గుడారాలను ఉంచడానికి పురుషులు మరియు పిల్లలు ఇటుకల కోసం తవ్వడం అనే పరిస్థితి ఒక భారీ మానవ హక్కుల సంక్షోభం మరియు పెద్ద మానవ నిర్మిత మానవతా విపత్తు. ఇది గాజాకు రక్షణ ప్రతిస్పందనతో సహా మానవతా సహాయాన్ని అత్యవసరంగా పెంచవలసిన అవసరాన్ని తెలియజేస్తుంది. రోజుల తరబడి టెలికమ్యూనికేషన్ బ్లాక్అవుట్ కొనసాగుతూనే ఉంది. ఇది గాజన్‌లను ఎక్కడికి తరలించాలనే దానిపై సేవలు మరియు సమాచారాన్ని యాక్సెస్ చేయకుండా నిరోధించిందని మరియు అక్కడ ప్రజలకు గందరగోళం మరియు భయాన్ని పెంచిందని, ఇది భయంకరమైన మానవతావాద పరిస్థితని, విస్తృతమైన భయం మరియు కోపం కారణంగా పూర్తిగా గందరగోళం మధ్య ఇక్కడ ప్రెజర్ కుక్కర్ వాతావరణం ఉందని, యు యన్ హ్యూమన్ రైట్స్ ఆఫీస్ అధిపతి అజిత్ సన్‌ఘే తెలిపారు. ఇజ్రాయెల్ మరియు పాలస్తీనాలోని పిల్లల పరిస్థితికి ప్రతిస్పందించడానికి యునిసెఫ్ పిలుపునిస్తోంది. దీనికోసం తక్షణ మరియు దీర్ఘకాలిక మానవతావాద కాల్పుల విరమణ అవసరమని తెలిపింది. అపహరణకు గురైన పిల్లలందరినీ తక్షణం సురక్షితమైన మరియు షరతులు లేకుండా విడుదల చేయడం, పిల్లలను చంపడం మరియు వైకల్యంతో సహా పిల్లలందరిపై ఏదైనా తీవ్రమైన ఉల్లంఘనలకు ముగింపు పలకాలి. ఆశ్రయాలు, పాఠశాలలు మరియు ఆరోగ్యం, విద్యుత్, నీరు, పారిశుధ్యం, టెలికమ్యూనికేషన్ సౌకర్యాల వంటి పౌర మౌలిక సదుపాయాలకు రక్షణ, పౌరులు మరియు పిల్లల ప్రాణాలను కోల్పోకుండా వ్యాధుల వ్యాప్తిని నివారించడానికి అనారోగ్యంతో గాయపడిన వారికి సంరక్షణ అందించడానికి, సంఘర్షణకు సంబంధించిన అన్ని పక్షాలు అంతర్జాతీయ మానవతా చట్టాన్ని గౌరవించాలి. గాజాలో అత్యవసర వైద్య కేసులను సురక్షితంగా పొందడం కోసం క్లిష్టమైన ఆరోగ్య సేవలను పొందదానికి అనుమతించాలి. గాయపడిన లేదా అనారోగ్యంతో ఉన్న పిల్లలకు కుటుంబ సభ్యులతో పాటు సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్ళడానికి అనుమతించాలి. యూనిసెఫ్ రక్షణ మరియు మానవతా సహాయం కోసం పిల్లల యొక్క క్లిష్టమైన అవసరాలపై దృష్టి సారిస్తుంది. నీటి కంటైనర్లు, నీటి శుద్ధీకరణ కోసం క్లోరిన్ మాత్రలు మరియు నీటి బావులు, డీశాలినేషన్ ప్లాంట్లు మరియు ట్రక్కింగ్ కోసం ఇంధనాన్ని అందించడం, కుటుంబ పరిశుభ్రత కిట్‌లు మరియు వందల వేల సబ్బు బార్‌లను పంపిణీ చేస్తుంది. ఆసుపత్రులు మరియు ఆరోగ్య సదుపాయాలకు అత్యవసర వైద్య సామాగ్రిని అందజేయడం, నవజాత శిశువులకు సామాగ్రి, మంత్రసానుల కోసం కిట్‌లు, తీవ్రమైన నీళ్ల విరేచనాలు మరియు ఇతర ప్రాణాలను రక్షించే మందులను అందిస్తుంది. 5 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలకు హై ఎనర్జీ బిస్కెట్లు మరియు పిల్లలు మరియు గర్భిణీలు మరియు పాలిచ్చే స్త్రీలకు సూక్ష్మపోషక సప్లిమెంటేషన్‌తో సహా ఇతర నిత్యావసరాలతోపాటు అవసరమైన పోషకాహారాన్ని అందిస్తుంది. శీతాకాలం గాజా స్ట్రిప్‌పై ప్రభావం చూపుతుంది కాబట్టి దుప్పట్లు, గుడారాలు మరియు వెచ్చని దుస్తులను అందించడంపై దృష్టి సారిస్తుంది.

# నియంత పాలన అంతానికి జేజేలు

■ మేధావుల సదస్సులో హర్షం వ్యక్తం చేసిన నేతలు ■ కేంద్ర ప్రభుత్వ వివక్షపై ఆక్షేపణ ■ కెసిఆర్ ఇగో తో రాష్ట్రానికి రావాల్సిన రాలేకపోయాయి ■ ప్రజాస్వామిక తెలంగాణ పునరుద్ధరణ ■ భవిష్యత్తు తెలంగాణలో అమరుల ఆకాంక్షలు నెరవేరాలి ■ రాష్ట్రానికి రావాల్సిన కేంద్ర ప్రభుత్వ నిధులు తేవాలి ■ ప్రజాస్వామిక తెలంగాణ పాలన కొనసాగాలి

విద్య వెంకట్ - తెంగాణ బ్యూరో
9391618181




నియంత పాలనకు జేజేలు పలికిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు మేధావులు. మూడు తరాల ఉద్యమం, 60 ఏండ్ల కొట్లాట, చివరకు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగినప్పటికీ నీళ్లు, నిధులు, నియామకాలు మాత్రం అమలు కాక నియంతృత్వ పాలన కొనసాగిందని తెలంగాణ మేధావి వర్గాలు అభిప్రాయపడ్డారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం మలి విడత తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ గా కొనసాగిన ప్రొఫెసర్ కోదండరాం నాయకత్వంలో రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, ఉద్యోగ సంఘాలు, నిరుద్యోగ, విద్యార్థి సంఘాలు పోరాటం చేశాయి. అయితే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రెండు సార్లు తెలంగాణ రాష్ట్ర సమితి అధికారంలోకి వచ్చి కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యారు. టిఆర్ఎస్ ఉద్యమ పార్టీ కాదని ఫక్తు రాజకీయ పార్టీ అంటూ ఇతర పార్టీల్లో గెలుపొందిన ప్రజా ప్రతినిధులను తన పార్టీలో చేర్చుకొని ఇతర పార్టీల ప్రతిపక్ష హోదాను ఉండకుండా చేశారు. దీంతో కేసీఆర్ పాలనను ప్రశ్నించే వారే లేకుండా పోయారు. అమరుల స్ఫూర్తి యాత్ర పేరుతో ప్రొఫెసర్ కోదండరాం యాత్ర నిర్వహించినప్పటికీ ఆయనపై పోలీసుల నిర్బంధకాండ ఉద్యమకారులపై అణిచివేత ధోరణి కొనసాగించారు. చివరకు ధర్నా చౌక్ ను కూడా మూసివేశారు. దీంతో ప్రొఫెసర్ కోదండరాం తెలంగాణ జన సమితి పేరిట రాజకీయ పార్టీని స్థాపించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత మూడోసారి జరిగిన ఎన్నికల్లో టిజేఎస్, సిపిఐ పుత్తుతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రగతి భవన్ ను ప్రజా భవన్ గా మార్చారు. మరోవైపు ధర్నా చౌక్ నిషేధాన్ని ఎత్తివేస్తూ ప్రజా సంఘాలు తమను ప్రశ్నించవచ్చు అని స్పష్టం చేశారు. దీంతో హైదరాబాద్ వేదికగా తెలంగాణ విభజన హామీల అమలు %--% కేంద్ర ప్రభుత్వ వివక్షపై టీజేఎస్ రాష్ట్ర సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి టీజేఎస్ పార్టీతో పాటు ప్రజాసంఘాల, ఉద్యమ సంస్థల, విద్యార్థి సంఘాల ప్రతినిధులతో పాటు ప్రొఫెసర్లు మేధావులు విద్యావంతులు రైతు సంఘం నాయకులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో తెలంగాణ ఏర్పాటు తర్వాత ఏ పునర్నిర్మాణం, ఏ ప్రజాస్వామిక నిర్మాణం జరుగుతుందనుకున్నామో ఆ నిర్మాణం జరగలేదని, కేంద్రం కూడా అందించాల్సిన సాయం అందించలేదు. వెనకబబడిన రాష్ట్రానికి రావాల్సిన నిధులుగానీ, హార్టికల్చర్ యూనివర్సిటీగానీ, వరంగల్ లో కోచ్ ఫ్యాక్టరీగానీ రాలేదు. కేంద్రం చూపుతున్న ఈ వివక్షకు అయింది. 2023 ఎన్నికల్లో సాధించిన విజయం యావన్మంది ప్రజానీకం సాధించిన విజయం అని అభివర్ణించారు. ముందైతే నిరంకుశ పాలన పోయింది. ప్రగతి భవన్ చుట్టూ కంచెలు పోవడమంటే మన ఇంటి చుట్టూ కంచెలు పోయినట్లు భావించారు. ఈ ప్రజాస్వామిక స్ఫూర్తిని కొనసాగించాలి. ఇందులో ప్రజాసంఘాలు, పౌరసంఘాల కీలక పాత్ర పోషించాలి.

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసినప్పుడు విభజన చట్టంలో ఇచ్చిన హామీలను సాధించడంలో మొన్నటి వరకు అధికారంలో ఉన్న ప్రభుత్వం విఫలమైందని అన్నారు. ఇప్పటి వరకు పబ్లిక్ రంగ సంస్థల విభజన జరగలేదు. రాష్ట్ర విభజన అంశాలను పదేళ్లపాటు సాగదీసిన చరిత్ర దేశంలో ఎక్కడా లేదు. గత ప్రభుత్వం కేంద్రంలో కొట్లాడలేకపోయింది. ఎవరు మాట్లాడినా నోళ్లు ముయించిను. విభజన హామీల అమలులో జరిగిన అన్యాయంపై ఇప్పుడు చర్చకు పెట్టకపోతే భవిష్యత్ లో మరింత అన్యాయం జరిగే ప్రమాదం ఉంది. గత ప్రభుత్వం పట్టించుకోలేదు. కేంద్రం అమలు చేయలేదని, కృష్ణా జలాల్లో నీటి పంపిణీ జరగలేదు. కృష్ణా, గోదావరి మీద ఉన్న ప్రాజెక్టులపై అధికారం మాదేనని కేంద్రం గెజిట్ విడుదల చేసింది. కృష్ణా జలాల్లో 290 టీఎంసీలను నామమాత్రంగానే ఇచ్చింది. కృష్ణా నదిపై ఏ ఒక్క ప్రాజెక్టును పూర్తి చేయలేదు. దీంతో కేటాయించిన నీళ్లను కూడా వాడుకునే పరిస్థితి లేదు. రీఇంజనీరింగ్ చేసిన పాలమూరు %--% రంగారెడ్డి ప్రాజెక్టు కూడా పెండింగ్ లోనే ఉంది. తెలంగాణ పోరాటమే కృష్ణా నీళ్లలో న్యాయమైన వాటా కోసం జరిగింది. నీళ్ల పంపకాన్ని న్యాయబద్ధంగా చేయాల్సిన బాధ్యత కేంద్రానిది. కానీ కేంద్ర ఆ బాధ్యతను విస్మరించింది. తెలంగాణ హక్కుల కోసం రాష్ట్ర ప్రభుత్వం కూడా కొట్లాడలేదు. దీంతో పదేళ్లలో తెలంగాణ తీవ్ర అన్యాయానికి గురైంది. రాష్ట్రంలో సంప్రదాయకంగా వస్తున్న గ్రామీణ తాగునీటి పథకాలను గత ప్రభుత్వం ధ్వంసం చేసింది. మిషన్ భగీరథ పేరిట ఈ స్కీమ్ లను నదులతో లింక్ పెట్టింది. దీంతో నదీ జలాలు రాకుంటే తాగడానికి నీళ్లు వచ్చే పరిస్థితి లేదన్నారు. గత రాష్ట్ర ప్రభుత్వం ఖజానాను మొత్తం ఖాళీ చేసింది.

తెలంగాణ ఏర్పాటే తప్పుగా జరిగిందని, ఆంధ్రాకు నష్టం జరిగిందనే తప్పుడు ప్రచారం జరిగింది. బిడ్డ పుట్టి తల్లిని చంపింది అని ప్రచారం చేయడం తెలంగాణ ఉద్యమాన్ని తక్కువ చేసి చూడడమే ఉద్యోగుల పంపిణీ క్రమంలో ఆంధ్రాకు పోయిన తెలంగాణ ఉద్యోగులు ఉన్నారు. సీఎంగా ఉన్నప్పుడు కేసీఆర్ ఫైల్ చూడక వారు తెలంగాణకు రాలేకపోయారు. అడ్వకేట్లు, న్యాయమూర్తులు రోడ్డెక్కితేగానీ హైకోర్టు విభజన జరగలేదని అభిప్రాయం వ్యక్తం చేశారు. తెలంగాణ ఒక ప్రజాస్వామిక వాతావారణం, తెలంగాణ ఇప్పుడే వచ్చిందా అనే ఫీలింగ్ కలుగుతుంది. విభజన జరిగినప్పుడు కలిగిన ఆనందం ఈ పదేళ్లలో ఎందుకు నీరుగారిపోయిందని ప్రశ్నించుకోవాల్సిన అవసరం ఉంది. రాష్ట్ర రాజకీయాల్లో మాఫియా కల్చర్ వచ్చిందని, దీనిని ఎలా తట్టుకుంటారని రోశయ్య సీఎంగా ఉన్నప్పుడే ఓ టీవీ డిబేట్ లో అడిగితే ఆయన నిజమేనని తేలింది. తెలంగాణ వచ్చాక హైదరాబాద్ చుట్టుపక్కల భూఆక్రమణలు పెరిగాయి. ఈ భూఆక్రమణలకు పాల్పడే సెక్షన్ కు విలువలుగానీ, ప్రజల మీదు ప్రేమగానీ ఉండవు. ఈ వర్గం ఎలా ఎదిగింది. తెలంగాణను క్యాప్చర్ చేసిందనే విషయాన్ని విశ్లేషించుకోవాలి. ఇలాంటి విలువల్లేని, విధ్వంసం చేసే వ్యక్తుల నుంచి భవిష్యత్ తెలంగాణను ఎలా కాపాడుకోవాలో ఆలోచించాలి కోదండరాం ప్రజల్లో తిరిగితే అప్పటి పాలకులు ఇన్ సెక్యూర్డ్ గా ఫీలయ్యారు. తెలంగాణ వస్తూనే శృతి, విద్యాసాగర్ ల ఎన్ కౌంటర్ జరిగింది. విద్యాహక్కు కోసం 30 మంది టీచర్లం అమరవీరుల స్థూపం దగ్గర ర్యాలీతీస్తామంటే నన్ను అరెస్ట్ చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో హక్కుల మీద జరిగిన దాడి తెలంగాణలోనూ కొనసాగిందని, గత పదేళ్లలో విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం జరిగింది. ప్రభుత్వం ప్రవేశపెట్టిన శ్వేతపత్రాల్లో నిధుల వేటి మీద ఖర్చు చేశారో మాత్రమే ఉంది. అవి ఎలా దుర్వినియోగానికి గురయ్యాయో డీటైల్డ్ గా లేదు. రాష్ట్ర ఆదాయం బాగా పెరిగింది. కానీ పెరిగిన ఆదాయం ఏమైంది.

ప్రజలకు విద్యా, వైద్య అవకాశాలు పెరిగాయా ? జీవన ప్రమాణాలు పెరిగాయా అనే సూచికల ఆధారంగా అంచనా వేయాల్సి ఉంటుంది. అన్ని అభివృద్ధి సూచికల్లో దేశంలో చివరిస్థానాల్లో తెలంగాణ ఉంది బాలిక విద్యలో దేశంలో 30వ స్థానంలో ఉందని, శిశు మరణాల్లో గతంలో 8వ స్థానంలో 19వ స్థానంలో ఉంది. కాళేశ్వరం ప్రాజెక్టు కోసం చేసిన ఖర్చు బడ్జెటేతర రుణాలతోనే చేశారు. ఈ అప్పు బడ్జెట్ లో కనిపించదు. కానీ ఈ అప్పు తిరిగి చెల్లించేటప్పుడు మాత్రం బడ్జెట్ లో చూపించాల్సి ఉంటుంది. మొదటి ఐదేళ్లు అప్పులు కొంత జాగ్రత్తగానే చేశారు. 2019 %--% 20 తర్వాత విచ్చలవిడిగా అప్పులు చేశారు. కేంద్రం ఇచ్చిన మినహాయింపులు కూడా అప్పులు ఎక్కువ చేయడానికి అవకాశం దొరికిందన్నారు. గ్రాంట్స్ ఇన్ ఎయిడ్ కేంద్రం నుంచి 37 వేల కోట్లు వస్తుందని బడ్జెట్ లో చూపారు కానీ వచ్చింది రూ.8 వేల కోట్లు మాత్రమే వచ్చింది. బడ్జెట్ ను డిజైన్ చేయడంలోనే లోపముంది. ఏ మంత్రి ప్రభుత్వంలో పవర్ ఫుల్ గా ఉంటే వారి శాఖలకు కేటాయింపులు ఎక్కువగా ఉన్నాయి.

రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రామచంద్రు నాయక్ మాట్లాడుతూ తెలంగాణ నష్టపోయిందనే అవగాహన ఢిల్లీలో చాలా తక్కువ మంది లో ఉంది. ఢిల్లీలో రాజకీయం కంటే బ్యూరోక్రసీ ఎక్కువగా కంట్రోల్ చేస్తుంది.

మనం పట్టుబట్టి వారికి వివరిస్తే.. మన రాష్ట్రానికి రావాల్సిన నిధులను రాబట్టుకోవచ్చునని, నేషనల్ హైవేస్ 2,300 కిలోమీటర్లు మాత్రమే మంజూరయ్యాయి. మళ్లీ అప్పటి సీఎం, మంత్రితో బ్యూరోక్రాట్స్ తో మాట్లాడించి 3,300 కిలోమీటర్ల అదనంగా మంజూరు చేయించుకోగలిగాం. నీళ్లు, నిధులు, నియామకాల కోసం తెలంగాణ తెచ్చుకున్నామని మనం చెప్పుకుంటాం.

కానీ బ్రజేష్ కుమార్ మిశ్రాను నీళ్ల వాటా పంచాయతీ ఉందని, పరిష్కరించమని కోరాం అని అన్నారు. కానీ ఆయన తెలంగాణ ఏర్పాటైంది నీళ్ల పంచాయతీ కాదు. ఇది పొలిటికల్ బేసిస్ మీద స్టేట్ క్రియేట్ చేశారని తెలుస్తోంది. కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ గురించి కేంద్ర రైల్వే మంత్రిని అడగండని చెప్తే.. తాను వెళ్లి ప్రధానిని అడుగుతానని సీఎం కేసీఆర్ చెప్పేవారు. సీఎం కేసీఆర్ ఇగో వల్ల చాలా నష్టపోయింది. ఎన్నికల తర్వాత తమకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు వచ్చాయని ప్రజలే కాదు నిర్బంధం అనుభవించిన మేధావులు కూడా చెప్తున్నారు తెలంగాణ సాధించడంలో ప్రజల లక్ష్యం ఒకటైతే కేసీఆర్ లక్ష్యం మరొకటి ఉంది. ఇటీవల బయటికొచ్చిన స్కామ్ లు ఇదే విషయాన్ని వెల్లడిస్తున్నాయి. ఈ ప్రాంతంలో అభివృద్ధి వికేంద్రీకరణ జరగాలి. నిరుద్యోగం పోవాలి అని అనుకున్నారు. కేసీఆర్ స్వభావాన్ని హరగోపాల్ సార్ లాంటి వారు ముందే పసిగట్టి హెచ్చరించారు. దేశంలో హైలీ కరప్టడ్ పొలిటీషియన్ ర్యాంకు కేసీఆర్ కే దక్కుతుంది. తెలంగాణ వస్తే నిరుద్యోగులుగా ఉన్నవాళ్లకు ఉద్యోగాలు వస్తాయనుకున్నారు. ముల్కీ ఉద్యమం కాలం నుంచి ఉద్యోగాలే ప్రధాన డిమాండ్ గా ఉంది. కానీ కేసీఆర్ పదేళ్లలో నిరుద్యోగులకు చేసిందేమి లేదు.

తెలంగాణ ఉద్యమంలో బలిదానాలు పెరగడానికి కారణం కేసీఆర్ ఉపన్యాసాలే కేసీఆర్ కు తాను ప్రధాని కావాలి. కొడుకు సీఎం కావాలి. అల్లుడు మంత్రి కావాలి. బిడ్డ కేంద్ర మంత్రి కావాలి అనే యావే తప్పా ప్రజల కోసం ఏనాడు ఆలోచించలేదు. మనం పొలాలకు నీళ్లు రావాలి. రైతు ఆత్మహత్యలు ఉండొద్దు. మద్యం షాపులు తగ్గించే తెలంగాణ రావాలని కోరుకున్నామన్నారు.

రాష్ట్రంలో గత పదేళ్లలో పాలన లేకుండా పోయింది. ఏడు లక్షల అప్పు చేసింది అన్ని వ్యవస్థలను ధ్వంసం చేసింది జవాబుదారీతనం లేకుండా పోయింది విభజన హామీలను సాధించడంలో బీఆర్ఎస్ సర్కార్ ఫెయిలైంది. బయ్యారం స్టీల్ ప్లాంట్, రైల్వే కోచ్ ఫ్యాక్టరీ అన్నీ పెండింగ్ లో ఉన్నాయి

నీళ్ల పంపిణీ జరగలేదు. విభజన చట్టంలోని అంశాల అమలు బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలోనైన సీఎం రేవంత్ రెడ్డి తో మాట్లాడి తెలంగాణకు కేంద్రం నుండి రావాల్సిన నిధులు పలు ప్రాజెక్టులను స్నేహపూర్వక వాతావరణం లో తీసుకురావాల్సిన అవసరం ఉందని మేధావులు చెప్పడంతో తెలంగాణ ప్రజల్లో కొత్త ప్రభుత్వంలో రాష్ట్రానికి న్యాయం జరుగుతుందన్న విశ్వాసంతో మేధావులు ఉన్నారు. ధనిక రాష్ట్రమైన తెలంగాణ అప్పుల కుప్పగా మారిన నేపథ్యంలో కనీసం కేంద్రం నుండి రావాల్సిన బకాయిలు వసూలు చేస్తే రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధికి ఉపయోగపడుతుందని చెప్పక తప్పదు.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

## కార్పొరేషన్ పదవుల్లో మహిళలకు ప్రాధాన్యత ఇవ్వాలి

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి సునీత రావు గారి అధ్యక్షతన స్టేట్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్, ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ హసీనా హాజరయ్యారు. ఎగ్జిక్యూటివ్ మీటింగ్ పలు అంశాలపై సమీక్ష సమావేశం లో చర్చించడం జరిగింది. మొత్తం డిస్ట్రిక్ కమిటీలు, బ్లాక్ కమిటీలు, డివిజన్ కమిటీ లు,మండల కమిటీలు , పట్టణ కమిటీలు, వార్డ్ కమిటీలు మొత్తం పూర్తి చేయాలని సూచించడం జరిగింది. వచ్చేది పార్లమెంటు ఎలక్షన్స్ కాబట్టి ప్రతి ఒక్కరు పార్టీ గెలువు కోసం పనిచేయాలని దిశా నిర్దేశం చేయడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు గ్యారెంటీలను ఏ విధంగా అమలు చేస్తున్నాము ప్రజలకు వివరించాలని తెలియజేయడం జరిగింది.

## ముఖ్యమంత్రిని కలిసిన ప్రభుత్వ సలహాదారులు, కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్సీలు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కొత్తగా నియామకమైన ప్రభుత్వ సలహాదారులు, ఎమ్మెల్సీలు జూబ్లీహిల్స్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారులుగా నియామకమైన షబ్బీర్ అలీ, వేణుగోపాల్ రావు, వేం నరేందర్ రెడ్డి, ఢిల్లీలో ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా నియామకమైన మల్లు రవి, కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్సీలు మహేష్ కుమార్ గౌడ్, బల్మూరి వెంకట్ ను ముఖ్యమంత్రి అభినందించారు. దావోస్ పర్యటనలో తెలంగాణకు 40వేల కోట్లకు పైగా పెట్టుబడుల కోసం ఒప్పందాలు చేసుకోడంపై సీఎం రేవంత్ రెడ్డికి వారంతా అభినందనలు తెలిపారు.



# పార్లమెంట్ ఎన్నికలే రేవంత్ టార్గెట్

- గ్యారెంటీల చుట్టూ ప్రచార పరిభ్రమణం
- వడివడిగా రేవంత్ అడుగులు- పథకాల ప్రభంజనం
- మెజార్టీ ఓట్ల గ్యారెంటీలపై ప్రత్యేక దృష్టి
- ఆ పథకాలకే ఇక విస్తృత ప్రచారం




తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: ఒకవైపు పార్లమెంటు ఎన్నికలు సమీప దూరంలో ఉండడం, ఎన్నికల కోడ్ సైతం సమీపిస్తుండడం, మరోవైపు ఆరు గ్యారెంటీలపై విపక్షాలు ఆరోపణస్త్రాలు సంధించడం వంటి పలు కారణాల నేపథ్యంలో ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేసే దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కసరత్తు చేస్తున్నారు. బహుముఖమైన రీతిలో ఒత్తిడి పెరగడంతో ప్రభుత్వంలో కదలిక వచ్చినట్టయింది. ఇదే విషయమై కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ సైతం ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దిశా నిర్దేశం చేశారు. మహాలక్ష్మీ గ్యారెంటీలో భాగంగా ఉన్న మరో రెండు స్కీమ్ లను అమలు చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం దాదావు సిద్ధమయ్యింది. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్న ప్రభుత్వం, రూ.500కే సిలిండర్ , నెలకు రూ.2,500 ఇచ్చే స్కీమ్ లను త్వరలోనే అమలు చేయనుంది. తెలంగాణ వాసులకు ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పనుంది. ఆరు గ్యారెంటీలపై దేశమంతా విస్తృఎతమైన చర్చ జరుగుతున్న నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో ఉన్న రెండు స్కీమ్ లను అమలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఇందులో మెజారిటీ ప్రజలు లబ్దిదారులుగా ఉండే రెండు పథకాలు ఉన్నాయి. త్వరలోనే లోక్ సభ ఎన్నికలు రానున్నాయి. అయితే ఈ ఎన్నికల కోసం షెడ్యూల్ విడుదల కావడానికి ముందే వీటిని అమలు చేయాలని తెలంగాణ ప్రభుత్వం భావిస్తోంది. మహాలక్ష్మీ గ్యారెంటీలో భాగంగా ఉన్న రూ.500లకే సబ్సిడీ సిలిండర్లను హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని ఇతర జిల్లాల్లో అర్హులైన మహిళలకు అందించాలని భావిస్తున్నది. అలాగే ఇదే గ్యారెంటీలో ఉన్న నెలకు రూ. 2500 ఆర్థిక సాయం అందించే మరో స్కీమ్ ను కూడా అమలు చేసేం



దుకు తెలంగాణ కాంగ్రెస్ ప్రబుత్వం సన్నధమవుతోంది. ఇటీవల దావోస్, లండన్, దుబాయ్ పర్యటన ముగించుకుని తిరిగి వచ్చిన తెలంగాణ ముఖ్యమంత్రి మహాలక్ష్మి గ్యారెంటీల్లో భాగమైన ఈ రెండు పథకాల అమలుకు ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించినట్లు ఒక కథనం ప్రచారంలో ఉంది. కాగా గతేడాది డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు ప్రజా పాలన కార్యక్రమాన్ని తెలంగాణ ప్రభుత్వం చేపట్టింది. ఎన్నికల సమయంలో ఇచ్చిన 6 గ్యారెంటీలను అమలు చేసేందుకు ప్రజల నుంచి నేరుగా దరఖాస్తులు స్వీకరించింది.

ఇందులో రూ.500 సబ్సిడీ ఎల్పీజీ సిలిండర్ల కోసం మొత్తం 91.49 లక్షల మంది మహిళలు దరఖాస్తు చేసుకున్నారు. అలాగే 92.23 లక్షల మంది మహిళలు ఆర్థిక సాయం కోసం దరఖాస్తు చేసుకున్నారు. మిగిలిన హామీల కంటే సబ్సిడీ గ్యాస్, ఆర్థిక సాయం వంటి పథకాల కోసమే ఎక్కువ సంఖ్యలో దరఖాస్తులు రావడం గమనార్హం. లోక్ సభ ఎన్నికలకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి (ఎంసీసీ) ప్రకటనకు ముందే మహాలక్ష్మి పథకంలోని రెండు అంశాలను అమలు చేయాలన్నది తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. కాగా. ఆరు గ్యారెంటీ అమలు కోసం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నేతృఎత్వంలోని మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు అయిన సంగతి తెలిసిందే. అయితే ఈ మంత్రివర్గ ఉప సంఘం ఫిబ్రవరి మొదటి వారంలో లబ్ధిదారుల ఎంపికకు మార్గదర్శకాలను రూపొందించిన తర్వాత మహిళా లబ్ధిదారులను గుర్తించేందుకు ఇంటింటి పరిశీలన ప్రారంభించాలని రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించినట్లు తెలుస్తోంది. సమాజంలో మహిళలకు ప్రోత్సాహం, అభ్యున్నతే లక్ష్యంగా చెబుతూ కాంగ్రెస్ పార్టీ ఈ మహాలక్ష్మీ గ్యారెంటీని అమలు చేస్తామని తెలిపింది. ఇందులో ముఖ్యంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, నెలకు రూ.2500 ఆర్థిక సాయం, రూ. 500 గ్యాస్ సిలిండర్ వంటి పథకాలు ఉన్నాయి. అయితే ఇప్పటికే ఉచిత బస్సు పథకం ప్రారంభమై విజయవంతంగా కొనసాగుతోంది. మరో రెండు స్కీమ్ లు ఇంకా పెండింగ్ లో ఉన్నాయి.




# డిక్స్‌విల్లే నాచ్ ప్రైమరీలో ట్రంప్‌పై నిక్కీ హేలీ విజయం

- అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ తరఫున అభ్యర్థిత్వ కోసం పోటాపోటీ
- నాచ్ ప్రైమరీలో ఆరుకు ఆరు ఓట్లు హేలీ కైవసం

వాషింగ్టన్: అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ తరఫున అభ్యర్థిత్వ కోసం పోటీపడుతున్న భారతీయ అమెరికన్ నిక్కీ హేలీ మాజీ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ పై డిక్స్విల్లే నాచ్ ప్రైమరీలో విజయం సాధించారు. మొత్తం ఆరుకు ఆరు ఓట్లను హేలీ కైవసం చేసుకున్నారు. న్యూ హ్యాంప్షైర్ ఫస్ట్ రౌండ్లో డిక్స్విల్లే నాచ్లోని ఆరు రిజిస్ట్రర్డ్ ఓటర్లు హేలీని ఎన్నుకున్నారు. దీనిపై నిక్కీ హేలీ హర్షం వ్యక్తం చేశారు." న్యూ హ్యాంప్షైర్లో ఇది ఒక గొప్ప ఆరంభం...గొప్ప రోజు.. థ్యాంక్యూ డిక్స్విల్లే నాచ్.." అంటూ ఓ ట్వీట్లో ఆమె తన స్పందనను తెలియజేసారు. ఇద్దరు ఇండిపెండెంట్లు, నలుగురు రిజిస్ట్రర్డ్ రిపబ్లికన్లు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. కాగా, రిపపబ్లిక్ పార్టీలో అధ్యక్ష అభ్యర్థిత్వం కోసం జరుగుతున్న అంతర్గత ఎన్నికల్లో ట్రంప్ ముందంజలో ఉండగా, ఆ తర్వాత స్థానంలో నిక్కీ కొనసాగుతున్నారు. ఇద్దరి మధ్య వ్యత్యాసం కేవలం పది శాతం మాత్రమేనని చెబుతున్నారు.

### పార్టీ మార్పుపై గుత్తా సుఖేందర్ రెడ్డి క్లారిటీ

# పార్టీ మారను

- అవకాశం ఇస్తే భువనగిరి లేదా నల్గొండ నుంచి తన కుమారుడు ఎంపీగా పోటీ
- కాంగ్రెస్ గాలి వీచడం వల్లే బి.ఆర్.ఎస్ ఓటమి
- శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి పార్టీ మారుతున్నట్లు సోషల్ మీడియాలో చర్చ కొనసాగుతోంది. అందుకే ఆయన బీఆర్ఎస్ నల్గొండ లోక్ సభ సన్నాహక సమావేశానికి హాజరు కాలేదని చెబుతున్నారు. అయితే పార్టీ మార్పుపై గుత్తా సుఖేందర్ రెడ్డి స్పందించారు. పార్టీ మారుతున్నట్లైతే తన కొడుకు అమిత్ రెడ్డికి టికెట్ ఎందుకు అడుగుతాను అని గుత్తా ప్రశ్నించారు. కాంగ్రెస్ కు దగ్గరవుతున్నట్లు వస్తున్న వార్తల్లో వాస్తవం లేదన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో నల్లగొండ జిల్లాలో బీఆర్ఎస్ అభ్యర్థుల ఓటమికి తానే కారణమైతే ఖమ్మం, మహబూబ్ నగర్ , వరంగల్ జిల్లాలో ఓటమికి ఎవరు కారణమని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ గాలి వచ్చిందని,అందుకే బీఆర్ఎస్ ఓడిపోయిందని చెప్పారు. అభివృఎద్ధి చేసిన మంత్రులు కూడా ఓడిపోయినట్లు గుత్తా చెప్పారు. ఖమ్మం, మహబూబ్ నగర్ ఎంపీ సీట్లతో పాటు నల్గొండ సీటు విషయంలో కూడా పోటీ ఉన్నట్లు గుత్తా పేర్కొన్నారు. బీఆర్ఎస్ అవకాశం ఇస్తే తన కొడుకు అమిత్ భువనగిరి లేదా నల్గొండ సీటు నుంచి లోక్ సభకు పోటీ చేస్తారని చెప్పారు. దీనిపై మరో మూడు నాలుగు రోజుల తర్వాత అధిష్టానం క్లారిటీ వస్తుందని భావిస్తున్నట్లు వివరించారు. కేఆర్ఎంబీ కేంద్రం పరిధిలోకి వెళ్తే తెలంగాణకు నష్టమేనని అన్నారు. సాగు, తాగు నీళ్లకు ఇబ్బంది అవుతుందని పేర్కొన్నారు. కృఎష్ణా బేసిన్ ప్రాజెక్ట్ లు కేఆర్ఎంబీ పరిధిలోకి పోకుండా చూడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు. మరోవైపు మాజీ మంత్రి కేటీఆర్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఇంటికి వెళ్లినట్లు తెలుస్తోంది. నల్గొండ జిల్లా ఎంపీ స్థానంపై ఇరువురి మధ్య చర్చ జరిగినట్లు సమాచారం. గుత్తా పార్టీ మారుతున్నారనే ప్రచారం నేపథ్యంలో కేటీఆర్ గుత్తా ఇంటికి వెళ్లడం చర్చనీయంశంగా మారింది.

# ఫ్రీ కరెంటుకు వేళాయే

- ఫిబ్రవరి నుంచి కరెంటు అమలు
- కెసిఆర్ నిర్వాకంతో ఖజానా గుల్ల
- వందరోజుల మాటకు కట్టుబడి ఉన్నాం
- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: తెలంగాణ ప్రజలకు తీపి కబురు అందింది. వచ్చే నెల నుంచి 200 యూనిట్ల మేరకు ఉచిత విద్యుత్ అందుతుందని తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మంగళవారం వెల్లడించారు. గత ప్రభుత్వ నిర్వాకం వల్ల రాష్ట్రం గుల్ల అయిందని ఫైర్ అయ్యారు. ఖజానాను గుల్ల చేసిందని అన్నారు. అందుకే హామీల అమలులో కాస్త జాప్యం ఏర్పడుతున్నదని వివరించారు. అయితే అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలను అన్నింటినీ నెరవేరుస్తామని భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ హామీలపై సమీక్ష నిర్వహించినట్టు మంత్రి వెంకట్ రెడ్డి తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ముందుగానే చెప్పినట్టు వంద రోజుల్లో నెరవేరుస్తామని చెప్పారు. రానున్న లోక్ సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఒక్క స్థానాన్ని కూడా గెలుచుకోబోదని అన్నారు. ఇక గత ప్రభుత్వంలో విద్యుత్ శాఖ మంత్రిగా పని చేసిన జగదీశ్ రెడ్డి జైలుకు పోవడం ఖాయం అని పేర్కొన్నారు.ఆరు గ్యారంటీల్లో ఇప్పటికే కొన్నింటిని అమలు చేస్తున్నామని మంత్రి వెంకట్ రెడ్డి తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణం సహా రెండు గ్యారంటీలను అమలు చేస్తున్నామని వివరించారు. త్వరలోనే మిగిలిన గ్యారంటీలను కూడా అమలు చేస్తామని చెప్పారు.

### ఆర్థిక కష్టాల్లో అగ్రరాజ్యం..

# ప్రమాదంలో ఐటీ ఉద్యోగుల భవిష్యత్!

వాషింగ్టన్: అగ్రరాజ్యం అమెరికాను ఆర్థిక కష్టాలు చుట్టుముడు తున్నాయి. ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్ల పెంపు, ద్రవ్యోల్బణం వంటి అంశాలు జాబ్ మార్కెట్పై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ఫలితంగా చిన్న చిన్న స్టార్టప్స్ నుంచి బడా బడా టెక్ కంపెనీల వరకూ ఉద్యోగుల్ని తొలగిస్తున్నాయి. దీంతో 2024 జాబ్ మార్కెట్ మరింత దారుణంగా తయారయ్యే అవకాశం ఉందని పలు నివేదికలు వెలుగులోకి వచ్చాయి. అందుకు ఊతం ఇచ్చేలా 2022లో అమెరికన్ కంపెనీలు 363,832 మందికి లే-ఆఫ్లు ప్రకటించగా.. 2023లో గత ఏడాది అత్యధికంగా 721,677 మందికి ఉద్వాసన పలికాయి. ఆ మొత్తం తొలగింపుల్లో 168,032 మంది మెటా, అమెజాన్ ఉద్యోగులేనని అమెరికాకు చెందిన ప్రముఖ స్టాఫింగ్ సంస్థ ఛాలెంజర్, గ్రే అండ్ క్రిస్మస్ తెలిపింది. లేబర్ కాస్ట్ ఎక్కువ. కాబట్టే ఈ ఏడాది సైతం సంస్థలు పొదుపు మంత్రం జపిస్తున్నాయి.

క్యూ1లో నియామకాలు తగ్గించి..ఉద్యోగులకు కోత విధించేందుకు సిద్ధంగా ఉన్నాయని ఛాలెంజర్ గ్రే అండ్ క్రిస్మస్ సంస్థ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఆండీ ఛాలెంజర్ ఓ ఇంటర్వ్యూలో తెలిపారు.

**టెక్ కంపెనీల్లో ఎక్కువే**

కోవిడ్-19 వంటి సమయాల్లో ఓ వెలుగు వెలిగిన ఐటీ రంగం.. కృఎత్తిమ మేధ వంటి టెక్నాలజీ కారణంగా నేల చూపులు చూస్తోంది.



ఆర్థిక మాంద్యం, ప్రాజెక్ట్ లేమి వంటి సమస్యల్ని ఎదుర్కొంటున్న ఆయా టెక్ కంపెనీలు ఖర్చుల్ని తగ్గించుకునే పనిలో పడ్డాయి. అందుకు ఏఐ టెక్నాలజీ అస్త్రంగా ఉపయోగించుకుంటున్నాయి.

ఉద్యోగుల్ని ఇంటికి సాగనంపుతున్నాయని ఆండీ ఛాలెంజర్ తెలిపారు. టెక్నాలజీ తర్వాత ఈ రంగాల్లో తొలగింపులు ఎక్కువే ఈ ఏడాది మొత్తం సంస్థలు ఆర్థిక సామర్ధ్యాలకు అనుగుణంగా ఉద్యోగుల్ని నియమించుకునేలా కసరత్తు చేస్తున్నట్లు ఛాలెంజర్ చెప్పారు. 2023లో రీటైల్ కంపెనీలు 78,840 మందిని తొలగించాయి. ఈ ఏడాది సైతం రీటైల్ రంగంలో తొలగింపులు ఉంటాయన్న ఛాలెంజర్..ఆ రంగం తర్వాత హెల్త్కేర్, ప్రొడక్ట్ మ్యానిఫ్యాక్చరింగ్ రంగాలు ఉద్యోగుల్ని తొలగించే అవకాశం ఉందనే అభిప్రాయం వ్యక్తం చేశారు.

# రావి నారాయణరెడ్డి గొప్ప మహనీయుడు

- రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖామాత్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి
- రావి నారాయణరెడ్డి త్యాగాలను మరువలేం
- సచివాలయంలో మంత్రులు కోమటిరెడ్డి, పొంగులేటిని కలిసిన రావి కుటుంబసభ్యులు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: తెలంగాణా సాయుధ రైతాంగ పోరాట యోధుడు, నల్లగొండ తొలి లోక్సభ సభ్యులు రావి నారాయణరెడ్డి త్యాగాలు, పోరాటాలు నేటి తరానికి తెలియచేసి ఆయన స్పూర్తిని ప్రస్తుతం ప్రజా ప్రభుత్వం ముందుకు తీసుకువెళుతుందని రాష్ట్ర ఆర్అండ్బీ , రెవెన్యూ శాఖల మంత్రులు కోమటిరెడ్డి వెంకట్రెడ్డి , పొంగులేటి శ్రీనివాసరెడ్డిలు అన్నారు. మంగళవారం సచివాలయంలో రావి నారాయణరెడ్డి మనుమరాలు, తెలంగాణా సాయుధ రైతాంగా పోరాట అమరుల స్మారక ట్రస్ట్ సభ్యురాలు రావి ప్రతిభారెడ్డి ఇతర కుటుంబసభ్యులు, యాదాద్రి భువనగిరి కలెక్టరేట్కు రావి నారాయణరెడ్డి పేరు పెట్టాలని, ప్రతి యేటా జయంతి, వర్ధంతులను అధికారికంగా నిర్వహించాలని, భువనగిరి, హైదరాబాద్లలో రావి విగ్రహాలను నెలకొల్పాలని, తెలంగాణా సాయుధ పోరాటాన్ని పాఠ్యాంశంగా ప్రవేశపెట్టాలని విజ్ఞప్తి చేశారు.

**సానుకూలంగా స్పందించిన ఇరువురు మంత్రులు**

ముఖ్యమంత్రి తో చర్చించి వీలైనంత త్వరగా రావి స్పూర్తిని ముందుకు తీసుకువెళ్లే కార్యక్రమాన్ని తీసుకుంటామని హామీ ఇచ్చారు. తన 500 ఎకరాల భూమిని దానం చేయటంతో పాటు, దేశంలోనే అత్యధిక ఓట్లతో తొలి పార్లమెంటులో అడుగుపెట్టిన రావి నారాయణరెడ్డి ని స్మరించటం, ఆయన ఆశయాలను ముందుకుతీసుకు వెళ్లటం తమ కర్తవ్యమని మంత్రి కోమటిరెడ్డి పేర్కొన్నారు.



ఖాన్ యూనిస్ : గాజాలో ఇజ్రాయెల్ సైన్యం పోరాటాన్ని ఉధ్ధృఎతం చేసింది. రెండో అతిపెద్ద నగరమైన ఖాన్ యూనిస్ ను తమ బలగాలు చుట్టుముట్టినట్లు తాజాగా ప్రకటించింది. సెంట్రల్ గాజాలో 24 మంది ఇజ్రాయెల్ సైనికులు ప్రాణాలు కోల్పోయిన వేళ ఈ పరిణామం చోటు చేసుకుంది. తమ రక్షణ సిబ్బంది మరణాలపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన

# ఇజ్రాయెల్ గుప్పిట ఖాన్ యూనిస్

- 24 మంది ఇజ్రాయెల్ సైనికులు ప్రాణాలు కోల్పోయిన ఇజ్రాయెల్
- సంపూర్ణ విజయం సాధించేవరకు పోరాడతామన్న ప్రధాని నెతన్యాహు
- నగరం కింది సొరంగాల్లో దాక్కున్న ఉగ్రసంస్థ అగ్రనేతలు

ప్రధాని నెతన్యాహు హమాస్పై సంపూర్ణ విజయం సాధించేవరకు పోరాడతామని మరోసారి స్పష్టం చేస్తూ బందీల ను విడిపించుకుంటామన్నారు. కొంతకాలంగా ఖాన్ యూనిస్లో తీవ్ర పోరు కొనసాగుతోంది. ఉగ్రసంస్థ అగ్రనేతలు ఈ నగరం కింది సొరంగాల్లో దాక్కున్నట్లు ఇజ్రాయెల్ అధికారులు చెబుతున్నారు. పైగా ఇది హమాస్ అగ్రనేత యహ్యా సిన్వార్ స్వస్థలం. ప్రస్తుతం అతడి ఆచూకీ తెలియాల్సిఉంది. అంతకుముందు స్థానికంగా ఐడీఎఫ్ జరిపిన దాడిలో 50 మంది పాలస్తీనావాసులు మృఎతి చెందిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై స్పందించిన అమెరికా.. రెండు వర్గాల మధ్య పోరులో అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోకుండా చర్యలు తీసుకోవాలని ఇజ్రాయెల్కు సూచించింది. గతేడాది అక్టోబరు 7న హమాస్ ఉగ్రవాదుల మెరుపు దాడులతో ఇజ్రాయెల్లో దాదావు 1200 మంది మృఎతి చెందారు. 250 మందిని బందీలుగా తీసుకెళ్లారు. దీంతో ఉగ్రనెట్వర్క్ అంతమే లక్ష్యంగా గాజాపై నెతన్యాహు సైన్యం విరుచుకుపడుతోంది. నవంబరులో కాల్పుల విరమణ సమయంలో 100 మందికి పైగా బందీలు విముక్తులయ్యారు. మరో 130 మంది ప్రత్యర్థి చెరలో ఉన్నట్లు ఇజ్రాయెల్ చెబుతోంది. మరోవైపు.. గాజాలో 25 వేలకు పైగా పాలస్తీనీయులు మృఎతి చెందారు. 217 మంది సైనికులు ప్రాణాలు కోల్పోయినట్లు ఐడీఎఫ్ వెల్లడించింది.

# పార్లమెంట్ ఎన్నికల్లో టిఆర్ఎస్‌కు వచ్చేది 0 ఎంపీలే

- బీఆర్ఎస్ నేతలకు ఉద్యమకారులు ఇప్పుడు గుర్తుకు వచ్చారా
- ఎంపీ సీట్లు అమ్ముకున్న చరిత్ర బిఆర్ఎస్‌ది
- దమ్ముంటే 17 సీట్లలో ఉద్యమకారులకు అవకాశం కల్పించాలి
- హరీష్, కేటీఆర్‌లు తెలంగాణ ప్రజలకు ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాలి
- భూ కబ్జాదారులకు టికెట్లు ఇచ్చే చరిత్ర బిఆర్ఎస్‌దే
- పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి ఒంటరిగా పోటీ చేస్తుంది
- ఎం రఘునందన్ రావు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితికి ఒక్క సీటు కూడా గెలిచే ప్రసక్తే లేదని మాజీ ఎమ్మెల్యే, బిజెపి సీనియర్ నాయకులు ఏం రఘునందన్ రావు అన్నారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నేడు నిర్వహించిన మీడియా సమావేశంలో మాజీ శాసనసభ్యులు రఘునందన్ రావు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ నాయకులు సమీక్షల పేరుతో రోజుకో కొత్త మాట చెబుతున్నరని, బీఆర్ఎస్ పార్టీలో కష్టపడిన వారికే గుర్తింపు ఇస్తామంటూ హరీశ్ రావు అంటున్నడు. పదేళ్లు అధికారంలో ఉండి. అధికారం కోల్పోయిన తర్వాత కార్యకర్తలు గుర్తుకువచ్చారా అని ప్రశ్నించారు. ఉద్యమకారులకు సముచిత స్థానం కల్పిస్తామని మాటలు చెబుతున్నరు. పదేండ్ల తర్వాత ఉద్యమకారులు గుర్తుకువచ్చారా..? అసలు ఉద్యమకారులకు సీట్లు, పార్టీలో కష్టపడినవారికి సముచిత స్థానం కల్పిస్తామనే మీ మాటలకు కట్టుబడి ఉండే చిత్తశుద్ధి



ఉందా..? పార్లమెంటు ఎన్నికల్లో మీ నీతి, నిజాయితీ నిరూపించుకోవాలి.జై తెలంగాణ అంటూ ఉద్యమించి బలిదానమైన కుటుంబాలకు అన్యాయం చేశారు. ఎన్నికలు వచ్చినప్పుడే ఉద్యమకారులు గుర్తుకువస్తారని విమర్శించారు.మలిదశ ఉద్యమంలో ఆత్మాహుతి చేసుకున్న శ్రీకాంతాచారి తల్లి శంకరమ్మకు అన్యాయం చేసింది బీఆర్ఎస్ పార్టీ.

అమరవీరుల కుటుంబాలకు, ఉద్యమకారులకు, కార్యకర్తలకు అన్యాయం చేసినందుకు క్షమాపణ కోరాలి.హరీశ్, కేటీఆర్ ఇద్దరు.. కొత్త అమరవీరుల స్థూపం దగ్గర చేసిన తప్పులకు ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పి అమరవీరుల కుటుంబాలకు, ఉద్యమకారులకు, అసలుసిసలైన కార్యకర్తలకే ఎన్నికల్లో సీట్లు ఇస్తామని ప్రమాణం చేయాలి.మెదక్, చేవెళ్ల, మహబూబ్ నగర్ ఎంపీ టికెట్లు బీఆర్ఎస్ అమ్ముకుందనే ఆరోపణలు వినపడుతున్నాయి. రింగురోడ్డు సమీపంలోని వందలకోట్ల విలువైన భూములు అమ్మి సంపాదించుకున్న వారికి, మల్లన్నసాగర్, పోచమ్మసాగర్ పేరిట రైతుల భూములను ముంచి నష్టపరిహారం ఇవ్వకుండా మోసం చేసినోళ్లకు మెదక్ సీటు అమ్ముకుంటున్నారనే వార్తలు వస్తున్నాయన్నారు. హరీశ్, కేటీఆర్ లకు సీట్లు అమ్ముకోవడం తప్ప ఉద్యమకారులు, కార్యకర్తలను గౌరవించింది లేదు.బీజేపీ, కాంగ్రెస్ కలిసి బీఆర్ఎస్ ను ఖతం చేయాలని చూస్తున్నాయని కేటీఆర్ ప్రచారం చేస్తున్నడు. నిజామాబాద్ లో జరిగిన బహిరంగ సభలో స్వయంగా ప్రధాని మోదీ గారు కేసీఆర్ బండారాన్ని బట్టబయలు చేశారు. కేసీఆర్ ఢిల్లీ వెళ్లి తన కొడుకును సీఎంగా చేస్తానని, అందుకు ప్రధాని ఆశీస్సులు ఉండాలని కోరాడని, అందుకు తిరస్కరించినట్లు సాక్షాత్తు మోదీ గారే స్పష్టంగా చెప్పారు. ప్రపంచంలోని హిందూ బంధువుల ఆకాంక్షలకు అనుగుణంగా అయోధ్యలోని రామమందిరం నిర్మాణం కోసం బీజేపీ కొట్లాడింది. అసెంబ్లీ ఎన్నికల మాదిరిగానే పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ ను ప్రజలు బొందపెడ్తరు. బీఆర్ఎస్ ఒక్క సీటు కూడా గెలవదు.

కేటీఆర్, హరీశ్ రావు అహంకారంతోనే బీఆర్ఎస్ ఓడిపోయింది. భారతీయ జనతా పార్టీ దేశంలోని ఎన్డీయే భాగస్వామ్య పక్షాలను కలువుకొని మొత్తం స్థానాల్లో, తెలంగాణలో ఒంటరిగా పోటీ చేస్తుంది. ఎంఐఎంతో పొత్తుపెట్టుకుని, మైనారిటీ హక్కులంటూ ఊరేగింది బీఆర్ఎస్.

నేడు ఎంఐఎం బీఆర్ఎస్ ను విడిచి కాంగ్రెస్ వైపు వెళ్తుంటే బీజేపీపై విమర్శలు చేస్తున్నరు.ఇప్పటికైనా కేటీఆర్, హరీశ్ రావు బుద్ధి తెచ్చుకొని కార్యకర్తలను, ఉద్యమకారులను గౌరవించాలి. కలెక్టర్లు, ఎమ్మెల్సీలు, వ్యాపారవేత్తలకు పార్టీ సీట్లు అమ్ముకోవడం మానుకోవాలి. పార్లమెంటు ఎన్నికల్లో కేసీఆర్, కేటీఆర్, హరీశ్, సంతోష్, కవిత ఐదుగురు పోటీ చేస్తే ప్రజలు ఓడించి బుద్ధి చెబుతరన్నారు.



# ఎన్నికల ప్రక్రియలో ఎలక్షన్ సీజర్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ అమలుకు చర్యలు

వెలగపూడి, సూర్య ప్రత్యేక ప్రతినిధి : రాష్ట్రంలో త్వరలో జరగనున్న సాధారణ ఎన్నికల నేపథ్యంలో ప్రేరేపిత రహిత ఎన్నికల పర్యవేక్షణను పెంపొందించేందుకు రూపొందించబడిన ఎలక్షన్ సీజర్ మేనేజ్మెంట్ సిస్టమ్ అమలుకు భారత ఎన్నికల సంఘం చర్యలు చేపట్టింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీల మధ్య అంతరాయం లేని సమన్వయం, గూఢచార భాగస్వామ్యాన్ని నిర్ధారించడం ఈ వ్యవస్థ యొక్క ప్రధాన లక్ష్యం. ఆన్లైన్ ప్లాట్ ఫార్మ్ ద్వారా అమలయ్యే ఈ విధానం అమలు వల్ల ఎన్ఫోర్సుమెంట్ ఏజన్సీలు తీసుకునే చర్యలు, వాటికి సంబంధించిన వివరాలు అన్నీ ఎప్పటి కప్పుడు ఆన్ లైన్లో నమోదు కావడమే కాకుండా అప్డేటెడ్ సమాచారం అందుబాటులో ఉండటం వల్ల ఎటు వంటి మానవ తప్పిదాలకు, అక్రమాలకు అవకాశం లేకుండా ఉండేందుకు ఆస్కారం ఏర్పడుతుంది. 2023 డిసెంబర్ మాసంలో చత్తీస్గడ్, మధ్యప్రదేశ్, మిజోరాం, రాజస్థాన్, తెలంగాణ రాష్ట్రాలకు జరిగిన సాధారణ ఎన్నికల్లో తొలిసారి ఈ వ్యవస్థను విజయవంతంగా వినియోగించడం జరిగింది. ఆ అనుభవంతో త్వరలో ఎన్నికలు జరుగునున్న రాష్ట్రాల్లో కూడా ఈ విధానాన్ని అమలు పర్చేందుకు అవసరమైన శిక్షణను ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, తమిళనాడు, కేరళ, కర్ణాటక రాష్ట్రాల అధికారులకు ఇచ్చేందుకు బెంగుళూరుకు అధికార బృాఎందాన్ని పంపింది. ఈ ప్రక్రియలో భాగంగా భారత ఎన్నికల సంఘం అధికార బృాఎంధం బెంగుళూరులో మంగళవారం నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనాతో పాటు పలు కేంద్ర, రాష్ట్ర ఎన్ఫోర్స్మెంట్ ఏజెన్సీల నోడల్ అధికారులు వీడియో కాన్ఫరెన్సు ద్వారా వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయం నుండి పాల్గొన్నారు.

# అభివృద్ధే లక్ష్యం





● అర్హులైన ప్రతి ఒక్కరికీ పారదర్శకంగా సంక్షేమ పథకాలు ● చంద్రబాబుకు పక్క పార్టీలు, పక్క రాష్ట్రంలో కూడా స్టార్ క్యాంపెయినర్లు ఉన్నారు.. నాకెవరూ లేరు ● దత్తపుత్రుడు, వదిన, మీడియా అధిపతులు చంద్రబాబు క్యాంపెయినర్లు అన్న జగన్ ● రాష్ట్రాన్ని విడగొట్టిన పార్టీలోకి వెళ్లిన అభిమానులు కూడా స్టార్ క్యాంపెయినర్లే ● ప్రతి ఇంట్లోని అక్కాచెల్లెమ్మలే నా స్టార్ క్యాంపెయినర్లు ● ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి

అనంతపురం జిల్లా ఉరవకొండ నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : టీడీపీ అధినేత చంద్రబాబు ఏనాడూ ఒక్క మంచి పని కూడా చేయలేదని ఏపీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి విమర్శించారు. చెడు మాత్రమే చేసిన చంద్రబాబుకు గజదొంగల ముఠా ఉందని అన్నారు. రామోజీరావు, ఈనాడు, ఆంధ్రజ్యోతి, టీవీ5, వీళ్లకు తోడు దత్త పుత్రుడు ఉన్నారని ఎద్దేవా చేశారు. వీళ్లకు మనం ప్రతిరోజూ సమాధానం చెప్పుకోవాల్సి వస్తోందని అన్నారు. వైసీపీ పాలనలో ప్రతి ఇంట్లో మేలు జరుగుతున్నా మీడియా మొత్తం తన వైపే ఉండటంతో ఏం చెప్పినా చెల్లుబాటు అవుతుందని చంద్రబాబు భావిస్తున్నారని చెప్పారు. అనంతవురం జిల్లా ఉరవకొండలో వైఎస్సార్ ఆసరానిధుల జమ కార్యక్రమంలో జగన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు ఏ సంక్షేమం చేయకపోయినా, ఆయనను ఆకాశానికి ఎత్తేసేందుకు స్టార్ క్యాంపెయినర్లు ఉన్నారని జగన్ అన్నారు. పక్క పార్టీల్లో, పక్క రాష్ట్రంలో ఆయనకు స్టార్ క్యాంపెయినర్లు ఉన్నారని చెప్పారు. దత్తపుత్రుడు (పవన్) ఒక స్టార్ క్యాంపెయినర్ అయితే, ఆయన వదిన (పురందేశ్వరి) మరో స్టార్ క్యాంపెయినర్ అని విమర్శించారు.


పక్క రాష్ట్రంలో శాశ్వతంగా ఉండే మీడియా అధిపతులు చంద్రబాబుకు క్యాంపెయిన్ చేస్తుంటారని దుయ్యబట్టారు. రాష్ట్రాన్ని విడగొట్టిన పార్టీలోకి వెళ్లిన చంద్రబాబు అభిమాని కూడా ఆయన స్టార్ క్యాంపెయినరే అని అన్నారు. పసుపు, కమలాల మనుషులతో పాటు చాలా మంది స్టార్ క్యాంపెయినర్లు ఆయనకు ఉన్నారని చెప్పారు. వీరిలో కొందరు వేదికలపై కనిపిస్తే, మరికొందరు టీవీల్లో కనిపిస్తారని చెప్పారు. బాబును భుజాన మోసే ముఠాలో చాలా మంది ఉన్నారని అన్నారు. తనకు ఒక్క స్టార్ క్యాంపెయినర్ కూడా లేరని, మన ప్రభుత్వంలో మంచి జరిగిన ప్రతి ఇంటిలోని అక్కాచెల్లెమ్మలే తన స్టార్ క్యాంపెయినర్లు అని చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పారదర్శకంగా సంక్షేమ పథకాలు : టీడీపీ హయాంలో జన్మభూమి కమిటీ స్థాయి నుంచి సీఎం స్థాయి వరకు లంచాలిస్తేనే పనులు జరిగేవని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి విమర్శించారు. ఇప్పుడు అర్హులైన ప్రతి ఒక్కరికీ పారదర్శకంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయని చెప్పారు.

# నేతాజీ స్ఫూర్తితో అరాచక శక్తులపై పోరాడదాం : చంద్రబాబు



అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు నివాళులర్పించారు. పోరాటం అనేది లేక పోతే సగం జీవితాన్ని కోల్పోయినట్లేనంటూ నేతాజీ చెప్పిన మాటల్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఆయన స్ఫూర్తితో అరాచక శక్తులపై పోరాడదామని పిలుపునిచ్చారు. నేతాజీ జయంతిని దేశం శౌర్యదినోత్సవంగా నిర్వహిస్తోన్న వేళ ఆ దేశభక్తుని సేవలు స్మరించుకుందామని చంద్రబాబు పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ఎక్స్ (ట్విటర్) లో పోస్ట్ చేశారు.

# విశ్వ హిందీ పరిషత్ సమన్వయకర్తగా అచార్య యార్లగడ్డ



అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : పద్మభూషణ్ అచార్య యార్లగడ్డ లక్ష్మి ప్రసాద్ కు మరో అరుదైన గౌరవం దక్కింది. హిందీ భాషాభివృాఎద్ది కోసం ప్రపంచవ్యాప్తంగా కృాఎషి చేస్తున్న విశ్వ హిందీ పరిషత్, అచార్య యార్లగడ్డను అమెరికా, కెనాడా దేశాలకు హిందీ భాషా సమన్వయకర్తగా నియమించింది. అక్కడి ఔత్సాహికులకు యార్లగడ్డ హిందీ నేర్చుకోవటంలో ప్రత్యేక తర్ఫీదును ఇస్తారు. నెలరోజుల తరువాత కెనడా చేరుకుని అక్కడ కూడా హిందీ అధ్యయనానికి అవసరమైన చర్యలను పర్యవేక్షిస్తారు. ఈ నేపథ్యంలో విశ్వ హిందీ పరిషత్తు నేతృాఎత్వంలో సంయోజకుడు విపన్ కుమార్ మంగళవారం అచార్య యార్లగడ్డకు డిల్లీలో స్వాగతం పలికి మెమొంటో, శాలువాతో సత్కరించారు. ఈ క్రమంలో యార్లగడ్డ మంగళవారం అమెరికా బయలు దేరి వెళ్లారు.

# తెర వెనుక కేవీపీయే !



● షర్మిల ఎంట్రీతో కాంగ్రెస్‌కు జవసత్వాలు ● కాంగ్రెస్ పుంజుకోవడానికి అవసరమైన వ్యూహరచన అంతా కేవీపీదే ● పిసిసి అధ్యక్షురాలిగా వైఎస్ షర్మిల బాధ్యతలు ● రాష్ట్రంలో మారుతున్న రాజకీయ పరిణామాలు

అమరావతి, సూర్య ప్రత్యేక ప్రతినిధి : కేవీపీ రామచందర్ రావు ను దివంగత నేత వైఎస్ రాజశేఖర రెడ్డి ఆత్మగా చెబుతుంటారు. వైఎస్ రాజశేఖర రెడ్డి తనయుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కాంగ్రెస్ నుంచి బయటకు వచ్చి సొంత పార్టీని పెట్టినప్పటికీ కేవీపి కాంగ్రెస్‌లోనే ఉండిపోయారు. రాష్ట్ర విభజన తర్వాత గత పదేళ్లుగా ఆయన కాంగ్రెస్‌లోనే ఉన్నారు. రాజకీయంగా ఆయన క్రియాశీలంగా వ్యవహరించడం లేదని ఇప్పటి వరకూ అందరూ అనుకుంటూ వచ్చారు. అయితే ఆయన కాంగ్రెస్ కు ఏపీలో పూర్వ వైభవం తీసుకురావడానికి తెరవెనుక చక్రం తిప్పుతూనే ఉన్నారని తాజాగా రాష్ట్ర కాంగ్రెస్ లో చోటుచేసుకుంటున్న పరిణామాలను బట్టి అర్ధమౌతోంది. ఇప్పటి వరకు కాంగ్రెస్ ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా ఉండి, ఇటీవలే షర్మిలకు రూట్ క్లియర్ చేస్తూ రాజీనామా చేసిన గిడుగు రుద్రరాజు కేవీపి రామచందర్ రావుకు సన్నిహితుడు. గిడుగు రుద్రరాజు రాజకీయాలలోకి వచ్చిందే కేవీపీ రామచంద్రరావు ద్వారా. ఆయన ఆశీస్సులతోనే గిడుగు ఎమ్మెల్సీ అయ్యారు. ఆ తరువాత పీసీసీ చీఫ్ అయ్యారు. ఇప్పుడు ఏపీ సీఎం జగన్ సోదరి షర్మిల కాంగ్రెస్‌లో చేరి పిసిసి పగ్గాలు చేపట్టారు. షర్మిల ఏపీ సీఎం సోదరి మాత్రమే కాదు. వైఎస్ రాజశేఖరరెడ్డి తనయ కూడా. ఆ షర్మిలకు మార్గం సుగమం చేయడానికే పిసిసి పదవికి రుద్రరాజు రాజీనామా చేశారు. పిసిసి అధ్యక్షురాలిగా వైఎస్ షర్మిల బాధ్యతలు స్వీకరించారు. అంతకు ముందు షర్మిల ఇడుపులపాయలో తన తండ్రి రాజశేఖర రెడ్డికి నివాళులు అర్పించారు. హైదరాబాద్ నుంచి ఇడుపులపాయ కు వెళ్లిన ఆమెతో కేవీపి రామచందర్ రావు కూడా ఉన్నారు. అంటే షర్మిల కాంగ్రెస్ లో చేరిక వెనుక, అలాగే రాష్ట్రంలో కాంగ్రెస్ పుంజుకోవడానికి అవసరమైన వ్యూహరచన అంతా కేవీపీదేనని అవగతమౌతోందని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. అలాగే ఇక ముందు కూడా రాష్ట్రంలో కాంగ్రెస్ వ్యూహాలు, ఎన్నికల ప్రణాళికలు అన్నీ కేవీపీ చేతుల మీదుగానే జరుగుతాయని అంటున్నారు.

అందుకే షర్మిలకు పార్టీ పగ్గాలు : రాష్ట్ర విభజన తర్వాత ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా తుడిచిపెట్టుకుపోయింది. ఈ స్థితిలో వైఎస్ షర్మిల కాంగ్రెస్‌కు తిరిగి ఊపిరిపోస్తారా, పార్టీకి రాష్ట్రంలో పూర్వ వైభవం తీసుకువస్తారా అన్నది పక్కన పెడితే పిసిసి అధ్యక్షురాలిగా పార్టీలో ఆమె వైఎస్ రాజశేఖరరెడ్డి లెగసీని కొనసాగిస్తారని మాత్రం స్పష్టంగా తెలుస్తోంది. రాష్ట్రంలో కాంగ్రెస్ నామమాత్రంగా మారిపోవడానికి ముఖ్యకారణం వైఎస్ జగన్. విభజన అనంతరం ఆయన కాంగ్రెస్ అధిష్ఠానంతో విభేదించి సొంత కుంపటి పెట్టుకోగానే పార్టీలోని వైఎస్ అనుచరులు అంతా ఆయన వెంట పార్టీని వీడారు. అంతకు ముందు అంటే వైఎస్ రాజశేఖరరెడ్డి బతికి ఉన్న సమయంలో, ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రాష్ట్ర కాంగ్రెస్ మొత్తం ఆయన వెనుకనే నడిచేది. కొద్ది మంది ఆయనతో విభేదించినా వారి గొంతు వినిపించే పరిస్థితి కూడా రాష్ట్ర కాంగ్రెస్ లో ఉండేది కాదు. పార్టీలోని తన వ్యతిరేకులందరినీ వైఎస్ రాజశేఖరరెడ్డి దాదావు క్రియా రహితంగా చేసేశారు. ఆ కారణంగానే వైఎస్ జగన్ వైసీపీ అంటూ సొంత పార్టీ పెట్టుకోగానే ఆయన వెంట అప్పటి వరకూ కాంగ్రెస్ లో క్రియా శీలంగా ఉన్న నేతలంతా వెళ్లిపోయారు. దాంతో రాష్ట్ర కాంగ్రెస్ లో కొందరు మిగిలినా వారు రాజకీయంగా పెద్దగా ప్రభావం చూపలేకపోవడంతో రాష్ట్రంలో పార్టీ పరిస్థితి నామమాత్రంగా మారిపోయింది. మిగిలిపోయింది. రాష్ట్రంలో కాంగ్రెస్ గత పదేళ్లుగా నిర్వీర్యం అయిపోవడానికి రాష్ట్ర విభజన ఎంత కారణమో, వైఎస్ జగన్ కూడా అంతే కారణం అని చెప్పడానికి ఇసుమంతైనా సందేహం అవసరం లేదు. అయితే జగన్ తన పాలనలో తనను నమ్మి వచ్చిన వారి విశ్వాసాన్ని కోల్పోయారు. అలాగే ప్రజాదరణనూ కోల్పోయారు. సరిగ్గా ఇదే సమయంలో రాష్ట్రంలో పార్టీ పరిస్థితి ఉనికి మాత్రంగా మారిపోవడానికి కారణమైన జగన్ పార్టీని దెబ్బ తీయడానికి కాంగ్రెస్ హైకమాండ్ వైఎస్ లెగసీనే నమ్ముకుంది. అందుకే షర్మిలకు పార్టీ పగ్గాలు అప్పగించింది. అయితే ఈ వ్యూహం ఇంత పక్కాగా, పకడ్బందీగా, సజావుగా అమలు కావడంలో తెరవెనుక చక్రం తిప్పింది వైఎస్ ఆత్మగా చెప్పుకునే కేవీపీయే అని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. వైసీపీ ఫ్యాన్ తిరిగే అవకాశాలు మృాఎగ్యం : కేవీపీ వ్యూహం ఫలించి ఆమె ఏపీ కాంగ్రెస్ పగ్గాలు అందుకున్నారు. అందుకున్నారు సరే.

సొంత అన్న జగన్ పార్టీని ఆమె ఏ మేరకు దెబ్బ తీస్తారు. వైసీపీలో ఉన్న పూర్వ కాంగ్రెస్ నేతలలో ఎంత మంది షర్మిల కారణంగా సొంత గూటికి చేరుకుంటారు. ఆమె ప్రభావం ఏపి రాజకీయాల్లో ఏ మేరకు ఉంటుంది అన్నది రానున్న రోజుల్లో స్పష్టంగా తెలుస్తుంది. అయతే విశ్లేషకులు మాత్రం షర్మిల ఎంట్రీతో రాష్ట్రంలో వైసీపీ ఫ్యాన్ తిరిగే అవకాశాలు దాదావు మృాఎగ్యం అనే అంటున్నారు. షర్మిల ఎంట్రీతో రాష్ట్రంలో కాంగ్రెస్ వుంజుకోవడం ఖాయమనే చెబుతున్నారు. కాంగ్రెస్ పార్టీ షర్మిలకు ఏపీ పగ్గాలు అప్పగించడంతోనే వైఎస్ రాజకీయ వారసురాలు షర్మిల మాత్రమేనన్నది తేటతెల్లమైపోయిందంటున్నారు. ఇక షర్మిల కారణంగా రానున్న ఎన్నికలపై ఇప్పటి వరకూ వచ్చిన సర్వేల మేరకు వైసీపీ గెలుస్తుందని భావిస్తున్న సీట్ల సంఖ్య గణనీయంగా తగ్గిపోతుందని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. సాధారణంగా ఎన్నికలలో త్రిముఖ పోటీ ఉంటే చీలిపోయేది ప్రభుత్వ వ్యతిరేక ఓటే. దాని వల్ల లబ్ధి పొందేది అధికార పార్టీయే. కానీ షర్మిల ఎంట్రీతో ఏపీలో మాత్రం ప్రభుత్వ అనుకూల ఓటులో భారీ చీలిక వచ్చే అవకాశాలున్నాయని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. అంటే జగన్ పార్టీని ఓటమికి మరింత చేరువ చేసేందుకు ఏపీ కాంగ్రెస్ పగ్గాలు షర్మిల చేపట్టడం కారణమౌతుందని అంటున్నారు.

# వైసీపీకి ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు రాజీనామా



నరసరావుపేట, సూర్య బ్యూరో ప్రతినిధి : వైసీపీకి నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృాఎష్ణ దేవరాయలు రాజీనామా చేశారు. పార్టీ ప్రాథమిక సభ్యత్వంతో పాటు ఎంపీ పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు మంగళవారం మీడియాతో మాట్లాడారు. కొంతకాలంగా పార్టీలో నెలకొన్న పరిస్థితుల దృాఎష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. వైసీపీలో కొంత అనిశ్చితి ఏర్పడిందని, దానికి తాను బాధ్యుడిని కాదని శ్రీకృాఎష్ణదేవరాయలు చెప్పారు. గత కొద్దిరోజులుగా జరుగుతున్న పరిణామాలతో కార్యకర్తలు కొంత అయోమయానికి గురవుతున్నారని, దానికి తెరదించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. నరసరావుపేట లోక్‌సభ స్థానంలో కొత్త అభ్యర్థిని నిలబెట్టాలని పార్టీ ఆలోచిస్తోందన్నారు. నాలుగున్నరేళ్లలో నియోజకవర్గ అభివృాఎద్ధికి తన వంతు కృాఎషి చేశానని చెప్పారు. కొద్దిరోజుల క్రితం సీఎం జగన్‌తో లావు శ్రీకృాఎష్ణదేవరాయలు భేటీ అయ్యారు. ఆ తర్వాత ఆయన మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. నా అభిప్రాయాలతో సీఎం కన్విన్స్ అయ్యారని అనుకోవడం లేదు.

# ద్వారకా తిరుమలలో గోపాలపురం నియోజకవర్గ వైసిపి విస్తృతస్థాయి సమావేశం



కొవ్వూరు, సూర్య బ్యూరో ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్‌లో రెండోసారి ప్రభుత్వం ఏర్పాటు చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి తీసుకున్న నిర్ణయాలకు అనుగుణంగా రాష్ట్ర హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత ముందుకు దూసుకెళ్తున్నారు. దీనిలో భాగంగా గోపాలవురం నియోజకవర్గంలో ఈ నెల 25వ తేదీన గురువారం నూతన క్యాంవు కార్యాలయం ప్రారంభోత్సవం, నియోజవర్గ నాయకుల పరిచయ వేదిక, విస్తృాఎతస్థాయి సమావేశాలు నిర్వహించడానికి శ్రీకారం చుట్టారు. గురువారం ఉదయం 9:00 గంటలకు దేవరపల్లి మండలం యర్నగూడెం గ్రామం చేరుకుని, 9:30 గంటలకు యర్నగూడెంలో నూతన క్యాంవు కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం ఉదయం 10 గంటలకు క్యాంవు ఆఫీస్ నుండి ద్వారకా తిరుమల వరకు ర్యాలీ నిర్వహిస్తారు. మధ్యాహ్నం 12:30 గంటలకు ద్వారకా తిరుమల కావు కళ్యాణ మండపం ఎదురుగా ఉన్న లేఅవుట్ వద్ద వైఎస్సార్సీపీ రీజనల్ కోఆర్డినేటర్, ఎంపీ మిథున్ రెడ్డి సమక్షంలో హోంమంత్రి తానేటి వనిత అధ్యక్షతన నియోజకవర్గ స్థాయి పరిచయ కార్యక్రమంతో పాటు విస్తృాఎత స్థాయి సమావేశం నిర్వహిస్తారు.

# సంక్షేమం..అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యత

● తణుకు ప్రథమ శ్రేణి గ్రంధాలయ భవన నిర్మాణానికి రూ.1.03 కోట్లు
● గ్రంథాలయ భవన నిర్మాణ శంఖుస్థాపన సభలో మంత్రి కారుమూరి



తణుకు, సూర్య బ్యూరో ప్రతినిధి : సంక్షేమం, అభివృాఎద్ధికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అత్యధిక ప్రాధాన్యత నిచ్చారని రాష్ట్ర పౌరసరఫరాల, వినియోగదారులు శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. తణుకు బ్యాంక్ కాలనీలో రూ.1.03 కోట్లు నిధులతో తణుకు ప్రథమ శ్రేణి గ్రంథాలయ భవన నిర్మాణానికి మంగళవారం మంత్రి కారుమూరి శంఖుస్థాపన చేసి వూజలు నిర్వహించారు. అనంతరం శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి కారుమూరి మాట్లాడుతూ ముఖ్యంగా తణుకులో శిథిలావస్థకు చేరిన గ్రంధాలయ భవన ప్రాంతంలో నూతన భవనాన్ని నిర్మించేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసినట్లు చెప్పారు. గ్రంధాలయాలు విజ్ఞాన బాండాగారాలని చదువరులంతా సద్వినియోగపరచుకోవాలని సూచించారు. ఈ గ్రంథాలయంలో పూర్తిస్థాయిలో అన్ని సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు.

ఆధునిక వసతులతో గ్రంధాలయం : గ్రంధాలయంలో ఉండే వుస్తక సంపద ద్వారా విద్యార్థులు విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ చీర్ల పద్మశ్రీ అన్నారు. విజ్ఞానం అందించే గ్రంథాలయ భవనాల్లో ఆధునిక సౌకర్యాలు కల్పించే ఉద్దేశ్యంతోనే శిధిలావస్థకు చేరిన భవనాన్ని తొలగింపచేసి నూతన భవన నిర్మాణానికి కృాఎషిచేసినట్లు చెప్పారు. రాబోయే రోజుల్లో ఆధునిక వసతులున్న భవనాన్ని అందుబాటులోకి తీసుకువచ్చి చదువరులకు మంచి వాతావరణాన్ని కలుగచేస్తామని చెప్పారు.

విద్యార్థి ఉన్నతికి గ్రంథాలయాలే తోడ్పాటు : వుస్తక సంపద కొలువుతీరే గ్రంథాయాలు మంచి విజ్ఞానాన్ని అందిస్తాయని ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్ అన్నారు. తణుకులాంటి ప్రాంతంలో గ్రంధాలయ ఆవశ్యకత ఎంతో ఉందని స్పష్టం చేశారు. నూతన భవన నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.1.03 కోట్లు నిధులు కేటాయించడం శుభసూచకమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ గుబ్బల తమ్మయ్య, డీఈఈ నాగబాబు, ఏఈ సదాశివరావు, లైబ్రేరియన్ సుగుణకుమారి, వైఎస్సార్సీపీ పట్టణ అధ్యక్షులు మంగెన సూర్య, జేసీఎస్ పట్టణ కన్వీనర్ యిందుగపల్లి బలరామకృాఎష్ణ, వైద్యవిభాగం జిల్లా అధ్యక్షులు డాక్టర్ దాట్ల సుందరరామరాజు, 25వ వార్డు నాయకులు రేలంగి రాంబాబు, జిలాని, సురేష్ రెడ్డి, కలవవూడి బాబు, ఎ. శ్రీనివాస్, కాంట్రాక్టర్ బలగం సోమేశ్వరరావు, గుబ్బల సూర్యచంద్రరావు, పిల్లి సూరిబాబు, తాడిపర్తి వాసు పాల్గొన్నారు.

# లెండి ప్రాజెక్టు ప్రొఫెసర్ కోదండరాం సందర్శన



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కామారెడ్డి జిల్లా లెండి ప్రాజెక్టు ను టీజేఎస్ అధినేత ప్రొఫెసర్ కోదండరాం మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ కోదండరామ్ మాట్లాడుతూ నర్సింహా రావు మహా రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడటంతో 1984 లో ఈ ప్రాజెక్టు ను ప్రారంభం చేశారు..మహారాష్ట్ర సీఎం ఎస్బి చౌహాన్, ఉమ్మడి రాష్ట్ర సీఎం ఎన్టీఆర్ ఇద్దరి మధ్య ఒప్పందం కుదిరింది అన్నారు. 1987 లో ఈ ప్రాజెక్టు పనులు ప్రారంభం చేశారనీ, సారవంతమైన భూమిలు కోల్పోయిన రైతులకు వునరావాసం కోసం అందోళనలు చేయడంతో మహారాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టు పనులు పెండింగ్ లో పెట్టారన్నారు. ఈ ప్రాజెక్టు అయ్యే ఖర్చులు మహారాష్ట్ర 62%, ఉమ్మడి రాష్ట్ర వాట 38% నిధులు ఖర్చులు చేయాలనీ ఒప్పంద కుదిరిందనీ, ఈ ప్రాజెక్టు పూర్తి కావడానికి వునరావాసం కలువుతూ మొత్తం 800 కోట్ల రూపాయలు కావాలన్నారు. ఈ ప్రాజెక్టు కుడి కాలువ తెలంగాణ రాష్ట్రం లో కి వస్తుంది మొత్తం 19కిలోమీటర్ల మేర కామన్ కెనాల్ సుమారుగా 8కిలోమీటర్ల మేర అండర్ పైవు లైన్ నిర్మాణ పనులు అంటే మద్నూర్ మండలం సరిహద్దు వరకు మహారాష్ట్ర ప్రభుత్వం పనులు పూర్తి చేయాలనీ కోరారు. తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం లెండి ప్రాజెక్టు గురించి కనీసం పట్టించు కోలేదని అన్నారు. తెలంగాణ ప్రభుత్వంలో మేము కూడా మిత్ర పక్షంగా ఉన్నాం అందుకే ఇరిగేషన్ మంత్రితో మాట్లాడి లెండి ప్రాజెక్టు పనులు పూర్తి అయ్యేవిదంగా కృాఎషి చేస్తమని అన్నారు.

# వైసీపీ ఖాళీయేనా ?

● ఉమ్మడి కృష్ణా జిల్లాలో వైసీపీ దాదాపు ఖాళీ ● మంటలు రేపుతున్న గుంటూరు కారం ● వైసీపీలో పతాక స్థాయికి అసంతృప్తి ● కొత్తగా ప్రకటించిన అభ్యర్థులపై అసమ్మతి



విజయవాడ, సూర్య ప్రత్యేక ప్రతినిధి : ఉమ్మడి కృాఎష్ణా జిల్లాలో వైసీపీకి గడ్డు పరిస్థితులు నెలకొన్నాయి. మూడు రాజధానుల అంశానికి తోడు, జగన్ సిట్టింగుల మార్పు ప్రయోగం కూడా ఆ పార్టీకి జిల్లాలో చోటే ఉండని పరిస్థితిని తీసుకువచ్చింది. సరిగ్గా ఎన్నికల వేళ ఉమ్మడి కృాఎష్ణా జిల్లాలో వైసీపీ నేతలు ఒక్కరొక్కరుగా పార్టీని వీడే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఇప్పటికే ఆ వలసల ఉదృాఎతి మొదలైనట్లు పరిశీలకులు చెబుతున్నారు. మరీ ముఖ్యంగా విజయవాడ ఎంపీ కేశినేని నాని తెలుగుదేశం గూటిని వీడి వైసీపీ తీర్థం వుచ్చుకున్న తరువాత వైసీపీలో అసంతృాఎప్తి పతాక స్థాయికి చేరుకుందని అంటున్నారు. కేశినేని నాని పార్టీలో చేరకుండానే ఆయనను ఇన్ చార్జిగా జగన్ ప్రకటించడం పార్టీలో తొలి నుంచీ ఉంటున్న వారిలో అసంతృాఎప్తికి, ఆగ్రహానికీ కారణమైందని చెబుతున్నారు. వైసీపీని వీడే వారి జాబితా కొండవీటి చాంతాడును మించిపోవడం ఖాయమని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. ఇప్పటికే జిల్లా నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే పార్థసారథి బయటకు వచ్చేశారు. అలాగే బాలశౌరి కూడా తాను పార్టీ వీడుతున్నట్లు ప్రకటించేశారు. ఇంకా వసంత కృాఎష్ణ ప్రసాద్, మల్లాది విష్ణు, గత ఎన్నికలలో విజయవాడ పశ్చిమ నియోజకవర్గం నుంచి వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసిన బొప్పన భవన్ కుమార్, జగ్గయ్యపేట ఎమ్మెల్యే సామినేని ఉదయభాను ఇలా చెప్పుకుంటూ పోతే సీనియర్ నాయకులు చాలా మందే ఉంటారని చెబుతున్నారు. ఇలా వైసీపీకి గుడ బై చెప్పి బయటకు వచ్చే వారంతా వచ్చే ఎన్నికలలో పార్టీకి వ్యతిరేకంగా పని చేయడం ఖాయంగా కనిపిస్తోంది. షర్మిల కాంగ్రెస్ గూటికి చేరి ఆ పార్టీ రాష్ట్ర పగ్గాలు చేపట్టిన తరువాత వైసీపీలోని పాత కాంగ్రెస్ వాదులందరికీ ఒక ధైర్యం వచ్చిందని అంటున్నారు. వైఎస్ రాజశేఖరరెడ్డిపై అభిమానం, గౌరవంతో వైసీపీ గూటికి చేరిన వీరందరూ ఇప్పటి వరకూ పార్టీలో ఎన్ని అవమానాలు ఎదురైనా మౌనంగా ఉన్నారు. ఎప్పుడైతే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పగ్గాలను వైఎస్ తనయ షర్మిల చేపట్టారో వారందరికీ ఇప్పుడు కాంగ్రెస్ బెస్ట్ ఆప్షన్ గా మారిపోయింది. వీరు కాక ఇప్పటికే తెలుగుదేశం, లేదా జనసేనలో సీటు రిజర్వ్ చేసుకున్న వారు కూడా జగన్ కు జెల్ల కొట్టేసి పార్టీ మారేందుకు రెడీ అయిపోయారు. మొత్తం మీద ఉమ్మడి కృాఎష్ణా జిల్లాలో వైసీపీ దాదావు ఖాళీ అయిపోయినా ఆశ్చర్య పోవలసిన పని లేదని అంటున్నారు. ఎదుటి పార్టీలను చీల్చి లబ్ధి పొందుదామనుకున్న జగన్ కు తన పార్టీ నుంచే నేతలు కుప్పతెప్పలుగా బయటకు పోవడం మింగుడు పడటం లేదనీ, వీరి వలసలను ఎలా ఆపాలో తెలియక తాడేపల్లి ప్యాలెస్ గోడలకు తలబాదుకుంటున్నారని నెటిజన్లు సెటైర్లు వేస్తున్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో వైసీపీ కష్టాలు అన్నీ ఇన్నీ కాదు. ఎవరి మాటా లెక్క చేయకుండా సీఎం జగన్ తమ పార్టీ అభ్యర్థులను ప్రకటించేయగా పాత అభ్యర్థులు ఆయా స్థానాలలో రచ్చ లేవుతున్నారు. కొత్త అభ్యర్థులను వైసీపీ క్యాడర్ దగ్గరకు కూడా రానివ్వడం లేదు. కొందరు కొత్త అభ్యర్థులకు టికెట్లు ఇస్తే తాము మద్దతుగా పని చేసేది లేదని ద్వితీయ శ్రేణి నేతలు తేల్చి చెప్పేస్తున్నారు. పాత, కొత్త నేతలు కలిసి పనిచేసుకుంటూ ముందుకెళ్లాలని అధిష్ఠానం ఆదేశాలను ఎవరూ లెక్క చేయడం లేదు. ఇప్పుడు అధిష్ఠానం దిగి వచ్చి బాబ్బాబు ఈ సారికి కలిసి పని చేయడం అంటూ బతిమలాడుతున్నా పట్టించుకోవడం లేదు. ఇక్యత అన్నది రియాలిటీలో కనిపించడం లేదు. దీంతో ఉమ్మడి గుంటూరు జిల్లాలో వైసీపీ కాడి వదిలేసినట్లైంది. పార్టీలో ఉన్న వారిలో కొందరు ఇప్పటికే పక్క పార్టీలలో చేరేందుకు సన్నాహాలు చేసుకుంటుండగా ఆ అవకాశం లేక వైసీపీలోనే మిగిలిపోయే వారు కూడా వారు ఎవరికి వారే యమునా తీరే అన్నట్లు వ్యవహరిస్తున్నారు.




# కొత్త బడ్జెట్‌కు కేంద్రం కసరత్తులు

**ఈ నెల 31వ తేదీ నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1వ తేదీన బడ్జెట్ ప్రవేశపెడతారు. అయితే, ఇది పూర్తి స్థాయి బడ్జెట్ కాదు. దీనిని మధ్యంత బడ్జెట్ గా చెబుతారు. లోక్‌సభ ఎన్నికల అనంతరం ఏర్పడి కొత్త ప్రభుత్వం 2024- 25 ఆర్థిక ఏడాదికి సంబంధించిన పూర్తి స్థాయి బడ్జెట్ ప్రవేశపెడతారు. ఇంతకీ ఈ మధ్యంతర బడ్జెట్ అంటే ఏంటి? ఏయే సందర్భంలో ఇలా బడ్జెట్ ప్రవేశపెడతారు, దాని ప్రాముఖ్యత ఏమిటి? అనేది తెలుసుకుందాం.**



## బడ్జెట్ తయారీలో కీలక సభ్యులు

**రెవెన్యూ కార్యదర్శి సంజయ్ మల్హోత్రా, ఆర్థిక వ్యవహారాల శాఖ కార్యదర్శి అజయ్ సేథ్, పెట్టుబడి మరియు పబ్లిక్ అసెట్ మేనేజ్‌మెంట్ విభాగం కార్యదర్శి తుహిన్ కాంత పాండే, ఆర్థిక సేవల విభాగం కార్యదర్శి వివేక్ జోషి, టివి సోమనాథన్, ఆర్థిక కార్యదర్శి, వి అనంత నాగేశ్వరన్, ప్రధాన ఆర్థిక సలహాదారు, ఎఫ్‌ఎమ్ నిర్మలా సీతారామన్.**

బడ్జెట్ 2024 ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రజల చేతుల్లోకి మరిన్ని నిధులను చొప్పించడంపై దృష్టి సారించి వరుసగా ఆరో బడ్జెట్‌ను సమర్పించనున్నారు. పన్ను స్లాబ్‌లకు సంభావ్య సర్దుబాట్లు లేదా ప్రామాణిక తగ్గింపుల పెరుగుదల అమలు చేయబడవచ్చు. బడ్జెట్‌లో గ్రామీణ ఉపాధి హామీ పథకం కోసం మరిన్ని నిధులు కేటాయించవచ్చు మరియు రైతులకు అధిక చెల్లింపులను అందించవచ్చు. సాధారణ ఎన్నికలకు ముందు వినియోగాన్ని పెంచడానికి మహిళలు మరియు అట్టడుగు వర్గాలు అదనపు ప్రయోజనాలను పొందే అవకాశం ఉంది.

### 25వ ఆర్థిక సంవత్సరంలో నాలుగు నెలల ఖర్చు

సాధారణంగా, సాధారణ ఎన్నికలకు ముందు లోక్‌సభలో ప్రవేశపెట్టే మధ్యంతర బడ్జెట్‌లలో తాజా పన్ను ప్రతిపాదనలు లేదా కొత్త పథకాలు ఉండవు. మధ్యంతర బడ్జెట్‌లో, 2024-25 ఆర్థిక సంవత్సరంలో 4 నెలల ఖర్చులను భరించేందుకు ప్రభుత్వం పార్లమెంటు నుండి అనుమతి కోరుతుంది. కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పూర్తి బడ్జెట్‌ను సమర్పించే సమయానికి 4 నెలలు వేచి ఉండలేని తక్షణ ఆర్థిక సమస్యలను పరిష్కరించే ప్రతిపాదనలు ఇందులో ఉండవచ్చు. నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఆర్థిక వ్యవస్థలో మందగించిన వినియోగ డిమాండ్‌కు సంబంధించిన సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం ఉంది.డెలాయిట్ ఇండియా పార్ట్‌నర్ రజత్ వాహీ మాట్లాడుతూ, ఎఫ్ఎంసిజి మరియు ప్రజలు రోజువారీగా వినియోగించే చాలా ఉత్పత్తుల విషయంలో, వినియోగ వస్తువుల కంపెనీలు 8-10 త్రైమాసికాల్లో ధరలను పెంచాయని, ప్రధానంగా ఇన్‌పుట్ ఖర్చులు పెరగడం వల్లనే. కాబట్టి, గ్లోబల్ సప్లై చైన్ ప్రభావం, ఇన్‌పుట్ ధరలు పెరగడం, ద్రవ్యోల్బణ ప్రభావం, వడ్డీ రేట్లు పెరగడం, ఇవన్నీ తక్కువ ఆదాయాన్ని ప్రభావితం చేస్తున్నాయి. ఇది గ్రామీణ ప్రాంతాలే కాదు, పట్టణ ప్రాంతాల్లోని పేద సెగ్మెంట్ ఈ సమస్యలను చూస్తున్నాయి." వహీ అన్నారు.

### వ్యవసాయానికి అంతంతే!

వ్యవసాయ వృద్ధి ప్రభుత్వం ఊహించినంతగా లేదు. వ్యవసాయ ఆదాయాన్ని రెట్టింపు చేయాలనేది ప్రణాళిక, ద్రవ్యోల్బణం కారణంగా అది ఇంకా రావడాన్ని మేము చూడలేదు" అని వాహీ జోడించారు. రుణ ఎగవేతదారుల సంఖ్య గణనీయంగా పెరిగినందున ధరల పెరుగుదల యొక్క పెద్ద ప్రభావం సమాజంలోని పేద వర్గాలపై పడుతుందని వహీ అన్నారు. జిడిపి యొక్క ముందస్తు అంచనాల ప్రకారం, వ్యవసాయ రంగం వృద్ధి 2022-23లో 4 శాతం నుండి ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 1.8 శాతానికి తగ్గుతుందని అంచనా. ఇండియా రేటింగ్స్ అండ్ రీసెర్చ్ చీఫ్ ఎకనామిస్ట్ దేవేంద్ర కుమార్ పంత్ మాట్లాడుతూ, వచ్చే ఆర్థిక సంవత్సరంలో నాలుగు నెలల పాటు జీతాలు, వేతనాలు, వడ్డీ చెల్లింపులు మరియు రుణ సేవలపై ప్రభుత్వం డబ్బును వెచ్చించేలా చేయడమే ఓటు-ఆన్-ఖాతా యొక్క ముఖ్య ఉద్దేశ్యం.

### ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంతో పాటు, మధ్యంతర బడ్జెట్‌లో ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన ప్రభుత్వం యొక్క ఇతర నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలకు కూడా నిధులు కేటాయించే అవకాశం ఉంది. సమాజంలోని ఒక నిర్దిష్ట వర్గం ఒత్తిడిలో ఉంటే, ఏదైనా చర్య తీసుకోవడానికి మనం 4-5 నెలలు వేచి ఉండగలమా? 5 నెలల్లో, మనం ఏమీ చేయకపోతే, పరిస్థితి మరింత దిగజారవచ్చు. . కొన్ని బలహీన వర్గాలకు (మధ్యంతర బడ్జెట్‌లో) కొంత జోక్యం ఉండవచ్చు" అని పంత్ చెప్పారు.ఏప్రిల్-నవంబర్ మధ్యకాలంలో పారిశ్రామికోత్పత్తి సూచీ (ఐఐపీ) గణాంకాలు గత ఏడాది ఇదే కాలంలో 5.3 శాతం నుంచి 0.6 శాతానికి క్షీణించాయని వెల్లడించింది. 2023 ఎనిమిది నెలల కాలంలో వినియోగదారు నాన్-డ్యూరబుల్స్ అవుట్‌పుట్ 5.6 శాతానికి పెరిగినప్పటికీ, 2022 ఏప్రిల్-నవంబర్ కాలంలో ఉత్పత్తి 2.2 శాతం క్షీణించినందున ఇది అనుకూలమైన పునాదిపై ఉంది.

### కొత్త పన్ను విధానం?

కొత్త పన్ను విధానాన్ని మరింత ఆకర్షణీయంగా మార్చడం ద్వారా వినియోగ డిమాండ్‌ను పెంచే మార్గాలలో ఒకటి, తద్వారా పన్ను చెల్లింపుదారుల చేతుల్లో ఎక్కువ డబ్బు మిగిలిపోతుంది. పన్ను స్లాబ్ ట్వీకింగ్ అనేది బడ్జెట్‌లో ఎల్లప్పుడూ పరిగణనలోకి తీసుకోవలసిన సందర్భం... కొత్త పన్ను విధానంలో గృహ రుణాలపై వడ్డీకి తగ్గింపులను చేర్చాలని ప్రభుత్వంపై ఒత్తిడి ఉండవచ్చు" అని డెలాయిట్ ఇండియా భాగస్వామి సంజయ్ కుమార్ చెప్పారు. ఏమైనప్పటికీ ఎక్కువ మంది ప్రజలు కొత్త పన్ను విధానంలోకి మారాలని కోరుకుంటున్నారు, ఇది పాత పన్ను విధానం నుండి తక్కువ రేటుతో కానీ తక్కువ మినహాయింపులతో, గృహ రుణాలు, పిల్లల విద్య వంటి నిర్దిష్ట ఖర్చుల కోసం పన్ను చెల్లింపుదారుడు తగ్గింపులను క్లెయిమ్ చేయవచ్చు. ఈపీఎఫ్ సహకారం బీమా ప్రీమియం. ఎన్నికల్లో గెలిచి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పూర్తి స్థాయి బడ్జెట్ పెడతారు. అయితే, ఎన్నికలకు ముందు బడ్జెట్ కాబట్టి అధికార పార్టీ భారీ తాయిలాలకు తెరలేపే అంచనాలు ఉన్నాయనే ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలో వచ్చే ఏడాది ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టే బడ్జెట్‌లో అలాంటి అద్భుత ప్రకటనలు ఏవీ ఉండకపోవచ్చని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కుండ బద్ధలు కొట్టారు. ఎలాంటి అద్భుత ప్రకటనలు లేకుండానే బడ్జెట్ ఉండొచ్చని వెల్లడించారు.



## హల్వా వేడుకలు

ఇదిలా ఉంటే ఏటా బడ్జెట్‌కు ముందు సంప్రదాయం ప్రకారం కేంద్ర ఆర్థిక శాఖ కార్యాలయంలో హల్వా వేడుక నిర్వహిస్తారు. దీని వెనుక ఉన్న కారణం చూస్తే ఏటా బడ్జెట్ ప్రతులకు సంబంధించిన ముద్రణ వ్యవహారాన్ని కేంద్ర ఆర్థిక శాఖ అత్యంత గోప్యంగా ఉంచుతుంది. బడ్జెట్ ప్రతుల ముద్రణలో పాల్గొనే సిబ్బంది మొత్తం, ముద్రణ పూర్తి అయి పార్లమెంటులో బడ్జెట్ ప్రవేశ పెట్టే వరకూ వారంతా ఆర్థిక శాఖ కార్యాలయంలోని నార్త్ బ్లాక్ లోనే ఉంటారు. ఆ సమయంలో వారు ఇంటికి కూడా వెళ్లారు. వారు బయటి ప్రపంచంతో సంప్రదించేందుకు ఫోన్ కూడా అందుబాటులో ఉండదు. ముద్రణ పనిలో ఆర్థిక శాఖ సిబ్బంది నిమగ్నం కావడానికి ముందు వారికి తీపి తినిపించాలనే ఉద్దేశంతో హల్వా చేయడం ఆచారంగా వస్తోంది. హల్వాను భారతీయ ప్రత్యేక వంటకంగా పరిగణిస్తారు. అందుకే హల్వా తయారీతో బడ్జెట్ ప్రతుల ముద్రణ ప్రారంభిస్తారు. కాగా, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1న పార్లమెంట్‌లో ప్రవేశఫెట్టేది మధ్యంతర బడ్జెట్. లోక్‌సభ ఎన్నికల తర్వాత కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 2024-25 ఆర్థిక సంవత్సరానికి పూర్తి బడ్జెట్‌ను జూలైలో సమర్పించనున్నారు.

### మధ్యంతర బడ్జెట్ అంటే ఏమిటి?

సాధారణ ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో లేదా కొత్త ప్రభుత్వం ఏర్పాటయ్యేందుకు ముందు ప్రభుత్వం సమర్పించే ఆర్థిక ప్రణాళికే మధ్యంతర బడ్జెట్. ఎన్నికల తర్వాత కొత్త ప్రభుత్వం పూర్తి స్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టే వరకు స్వల్ప కాలానికి ప్రభుత్వ వ్యయ అవసరాలు తీర్చేందుకు ఇది తాత్కాలికంగా ఏర్పాటుగా ఉంటుంది. మార్చి 31వ తేదీతో ఆర్థిక ఏడాది ముగిసే వరకు కేంద్ర బడ్జెట్ చెల్లుబాటులో ఉంటుంది. ఏప్రిల్ 1 నుంచి కొత్త ప్రభుత్వం ఏర్పడే వరకు మధ్య జరిగే ప్రభుత్వ ఖర్చులు, మధ్యంతర కాలంలో ఇతర వ్యయాలు భరించేందుకు ప్రస్తుత ప్రభుత్వానికి పార్లమెంట్ అనుమతి అనేది తప్పనిసరి. అందుకే ప్రస్తుత ప్రభుత్వం మధ్యంతర బడ్జెట్ ప్రవేశపెడుతుంది.మధ్యంతర బడ్జెట్‌లో సాధారణంగా వ్యయం, రాబడి, ఆర్థిక లోటు, ఆర్థిక పని తీరు, రాబోయే ఆర్థిక ఏడాదికి సంబంధించిన అంచనాలు మాత్రమే ఉంటాయి. ఇందులో ఎలాంటి ప్రధాన విధానపరమైన ప్రకటనలు ఉండవు. ఎన్నికల సంఘం ప్రవర్తనా నియామవళి ప్రకారం.. మధ్యంతర బడ్జెట్‌లో ఓటర్లను ప్రభావితం చేసేలా ఏ పథకాన్ని చేర్చకూడదు. అలాగే ఈ బడ్జెట్ లో ఆర్థిక సర్వేను సమర్పించాల్సిన అవసరం కూడా లేదు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 116 ప్రకారం స్వల్పకాలిక వ్యయాలను కవర్ చేసేందుకు భారత కన్సాలిడేటెడ్ ఫండ్ నుంచి ప్రభుత్వానికి ముందస్తు మంజూరు చేసేదే ఓట్ ఆన్ అకౌంట్. ఈ ఫండ్ నుంచి ఏదైనా నగదు ఉపసంహరణ చేయాలంటే ప్రతి ఏటా కేంద్ర బడ్జెట్ ద్వారా ఆమోదం పొందాల్సి ఉంటుంది. కొత్త ఆర్థిక ఏడాది ప్రారంభమైనప్పుడు, కన్సాలిడేటెడ్ ఫండ్ నుంచి ఏదైనా ఖర్చు చేసేందుకు ప్రభుత్వం అనుమతి అవసరం. అయితే, ఇందుకు సంబంధించిన బిల్లులు ఆమోదించేందుకు సమయం పడుతుంది. అందుకే ప్రభుత్వ వ్యయానికి ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ పార్లమెంట్ తాత్కాలిక ఆమోదంగా చెబుతారు

### ఆర్బీఐ తాజా నివేదికలు


. దేశంలోని ప్రభుత్వ రంగ బ్యాంకుల పనితీరు సరిగ్గానే ఉందని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) తాజా నివేదికలు తేటతెల్లం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో బ్యాంకింగ్ రంగానికి సంబంధించి నిర్మలా సీతారామన్ బడ్జెట్‌లో ఎలాంటి ప్రతిపాదనలు చేస్తారన్నది ఆసక్తికరంగా మారింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వ రంగ బ్యాంకులు ఇప్పటి వరకు రూ.68,500 కోట్ల నికర లాభాలను ఆర్జించాయి. ప్రభుత్వ రంగ బ్యాంకుల రీక్యాపిటలైజేషన్ కోసం వరుసగా రెండోసారి 2023-24 బడ్జెట్‌లో నిర్మాలా సీతారామన్ ఎలాంటి కేటాయింపులు చేయలేదు. దేశంలోని ప్రభుత్వ రంగ బ్యాంకుల పరిస్థితి పట్ల కేంద్ర ప్రభుత్వం సంతృప్తికరంగా ఉందన్నదానికి ఇది సంకేతం. బ్యాంకులు తమ వనరులను పెంపొందించుకోవడానికి మార్కెట్ నుండి నిధులను సేకరిస్తున్నాయి. 2022-23 ఆర్థిక సంవత్సరంలో బ్యాంకులు రీక్యాపిటలైజేషన్ కోసం 20,000 కోట్ల రూపాయల మద్దతు పొందాయి. అమెరికా ఫెడరల్ రిజర్వ్ తాజా నిర్ణయాలు భారత బ్యాంకింగ్ వ్యవస్థపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతోంది. ఆ కారణంతోనే ఇటీవల దేశీయ స్టాక్ మార్కెట్‌లో బ్యాంకింగ్ రంగ షేర్లు భారీగా నష్టపోయాయి. అలాగే బ్యాంకుల మూడో త్రైమాసిక ఫలితాలు కూడా కాస్త నిరాశాజనకంగానే ఉన్నాయి. ఈ నేపథ్యంలో బ్యాంకింగ్ రంగానికి ఊతమిచ్చేందుకు నిర్మలా సీతారామన్ ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారన్నది ఆసక్తికరంగా మారింది.

## ఓటాన్ అకౌంట్ బడ్జెట్



సీఐఐ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్లోబల్ ఎకనమిక్ పాలసీ ఫోరమ్ సదస్సులో నిర్మలా సీతారామన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వచ్చే ఏడాది బడ్జెట్ పై మాట్లాడారు. ఎన్నికల సమయం కావడంతో ఫిబ్రవరి 1 వ తేదీన ప్రవేశపెట్టేది ఓటాన్ అకౌంట్ బడ్జెట్ మాత్రమేనని, ప్రభుత్వ ఖర్చుల కోసం మాత్రమే ఈ బడ్జెట్ ప్రవేశ పెట్టనున్నామని ఆమె చెప్పారు. కాబట్టి ఈ సారి బడ్జెట్‌లో అద్భుతమైన ప్రకటనలు ఉండకపోవచ్చని ఆర్థిక మంత్రి చెప్పారు. కీలక ప్రకటనల కోసం కొత్త ప్రభుత్వం ఏర్పాటయ్యాక ప్రవేశ పెట్టే బడ్జెట్ వరకు వేచి చూడాలని ప్రజలకు సూచించారు. సాధారణంగా ఏటా ఫిబ్రవరి 1 న కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెడుతుంటుంది. 2024 వేసవిలో సార్వత్రిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఈ సారి ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశ పెడతారు. బ్రిటీష్ కాలం నుంచి ఈ సంప్రదాయం కొనసాగుతోంది.

## రుణ ఎగవేత దారుల ప్రభావం




రుణ ఎగవేతదారుల సంఖ్య గణనీయంగా పెరిగినందున ధరల పెరుగుదల యొక్క పెద్ద ప్రభావం సమాజంలోని పేద వర్గాలపై పడుతుందని వహీ అన్నారు. వ్యవసాయ వృద్ధి ప్రభుత్వం ఊహించినంతగా లేదు. వ్యవసాయ ఆదాయాన్ని రెట్టింపు చేయాలనేది ప్రణాళిక, ద్రవ్యోల్బణం కారణంగా అది ఇంకా రావడాన్ని మేము చూడలేదు, "అని వాహీ తెలిపారు. జిడిపి యొక్క ముందస్తు అంచనాల ప్రకారం, వ్యవసాయ రంగం వృద్ధి 2022-23లో 4 శాతం నుండి ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 1.8 శాతానికి తగ్గుతుందని అంచనా. ఇండియా రేటింగ్స్ అండ్ రీసెర్చ్ చీఫ్ ఎకనామిస్ట్ దేవేంద్ర కుమార్ పంత్ మాట్లాడుతూ, వచ్చే ఆర్థిక సంవత్సరంలో నాలుగు నెలల పాటు జీతాలు, వేతనాలు, వడ్డీ చెల్లింపులు రుణ సేవలపై ప్రభుత్వం డబ్బును వెచ్చించేలా చేయడమే ఓటు-ఆన్-ఖాతా యొక్క ముఖ్య ఉద్దేశ్యం. అయితే, సమాజంలోని ఒక నిర్దిష్ట వర్గం ఒత్తిడిలో ఉంటే, ఏదైనా చర్య తీసుకోవడానికి మనం 4-5 నెలలు వేచి ఉండగలమా? 5 నెలల్లో, మనం ఏమీ చేయకపోతే, పరిస్థితి చెడు నుండి అధ్వాన్నంగా మారవచ్చు. కొన్ని బలహీన వర్గాలకు (మధ్యంతర బడ్జెట్‌లో) కొంత జోక్యం ఉండవచ్చు అని పంత్ చెప్పారు.



# ఆ బాజ్బాల్ అప్రోచ్ తమకు కలిసొస్తుంది

## వైస్ కెప్టెన్ జస్ప్రీత్ బుమ్రా

ఇంగ్లాండ్‌తో అయిదు టెస్టు సిరీస్కు భారత్ సన్నద్ధమవుతోంది. ఉప్పల్ వేదికగా భారత్-ఇంగ్లాండ్ల టెస్టు గురువారం ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో ఇరు జట్లు కఠోర సాధన చేస్తున్నాయి. తమ బజ్ బాల్ సిద్ధాంతంతోనే రోహిత్ సేనపై పైచేయి సాధించాలని ఇంగ్లాండ్ల భావిస్తుంది. అయితే ఆ బాజ్బాల్ అప్రోచ్ తమకు కలిసొస్తుందని టీమిండియా స్టార్ బౌలర్, వైస్ కెప్టెన్ జస్ప్రీత్ బుమ్రా అన్నాడు. దూకుడుగా ఆడే క్రమంలో ఇంగ్లిష్ బ్యాటర్లు తప్పులు చేసే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని బుమ్రా తెలిపాడు. "బాజ్బాల్ గురించి పెద్దగా ఆలోచించట్లేదు. అయితే ఇంగ్లాండ్ల జట్టు విజయవంతమైన క్రికెట్ ఆడుతోంది. టెస్టు క్రికెట్ ఆడటానికి మరో మార్గం ఉందని ప్రపంచానికి తన దూకుడు చూపిస్తోంది. మరోవైపు బౌలర్గా ఇది నాకు కలిసొస్తుందని భావిస్తున్నా. వికెట్లు సాధించడానికి అనుకూలంగా ఉంటుందని ఆశిస్తున్నా. పరిస్థితులను నాకు తగ్గట్టుగా మార్చుకోవడానికి నేను ఆలోచిస్తాను" అని బుమ్రా అన్నాడు. 2021లో ఇంగ్లాండ్లో భారత్ పర్యటన గురించి బుమ్రా తన అనుభవాలు పంచుకున్నాడు. ఇంగ్లాండ్ల పేసర్ జేమ్స్ అండర్సన్ గొప్ప బౌలర్ అని కొనియాడాడు. చిన్నప్పటినుంచి అండర్సన్ బౌలింగ్ను చూస్తున్నాని, 41 ఏళ్ల వయసులోనూ అతడు గొప్పగా సత్తాచాటుతున్నాడని అన్నాడు. క్రికెట్ పట్ల అతడికి ఉన్న ఆకలి, అభిరుచికి ఇది నిదర్శమని పేర్కొన్నాడు.

# తొలి మ్యాచ్‌లో ఢిల్లీతో ముంబయి ఢీ




## పూర్తి షెడ్యూల్ ఇదే

ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) షెడ్యూల్ విడుదలైంది. ఫిబ్రవరి 23న డబ్లూపీఎల్ రెండో సీజన్ ప్రారంభం కానుంది. బెంగళూరు, ఢిల్లీ వేదికగా 23 రోజుల పాటు లీగ్ సాగనుంది. తొలి మ్యాచ్లో డిఫెండింగ్ ఛాంపియన్ ముంబయి ఇండియన్స్తో రన్నరప్ ఢిల్లీ క్యాపిటల్స్ తలపడనుంది. ఢిల్లీ వేదికగా మార్చి 15న ఎలిమేనటర్, మార్చి 17న ఫైనల్ మ్యాచ్లు జరగనున్నాయి. గత సీజన్ మాదిరిగానే ఢిల్లీ క్యాపిటల్స్, గుజరాత్ జెయింట్స్, ముంబయి ఇండియన్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, యూపీ వారియర్స్ అయిదు జట్లు బరిలోకి దిగుతున్నాయి. అయితే ఐపీఎల్ తరహాలో ఉమెన్స్ ప్రీమియర్ లీగ్లో ప్లేఆఫ్స్ ఉండవు. పాయింట్స్ టేబుల్లో అగ్రస్థానంలో నిలిచిన జట్టు నేరుగా ఫైనల్గా చేరుతుంది. రెండు, మూడు స్థానాల్లో ఉన్న జట్లు ఫైనల్ బెర్త్ కోసం ఎలిమేటర్ మ్యాచ్లో తలపడతాయి. కాగా, ఫైనల్తో కలిపి 12 మ్యాచ్లు జరగనున్నాయి. తొలి 11 మ్యాచ్లకు బెంగళూరు, మిగిలిన మ్యాచ్లకు ఢిల్లీ ఆతిథ్యం ఇవ్వనుంది.

**డబ్ల్యూపీల్ 2024 షెడ్యూల్:**

ఫిబ్రవరి 23- ముంబయి ఇండియన్స్ వర్సెస్ ఢిల్లీ క్యాపిటల్స్ (బెంగళూరు), ఫిబ్రవరి 24- రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు వర్సెస్ యూపీ వారియర్స్ (బెంగళూరు), ఫిబ్రవరి 25- గుజరాత్ జెయింట్స్ వర్సెస్ ముంబయి ఇండియన్స్ (బెంగళూరు),
ఫిబ్రవరి 26- యూపీ వారియర్స్ వర్సెస్ ఢిల్లీ క్యాపిటల్స్ (బెంగళూరు), ఫిబ్రవరి 27- రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు వర్సెస్ గుజరాత్ జెయింట్స్ (బెంగళూరు), ఫిబ్రవరి 28- ముంబయి ఇండియన్స్ వర్సెస్ యూపీ వారియర్స్ (బెంగళూరు)
ఫిబ్రవరి 29- రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు వర్సెస్ ఢిల్లీ క్యాపిటల్స్ (బెంగళూరు), మార్చి 1- యూపీ వారియర్స్ వర్సెస్ గుజరాత్ జెయింట్స్ (బెంగళూరు), మార్చి 2- రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు వర్సెస్ ముంబయి ఇండియన్స్ (బెంగళూరు).
మార్చి 3- గుజరాత్ జెయింట్స్ వర్సెస్ ఢిల్లీ క్యాపిటల్స్ (బెంగళూరు), మార్చి 4- యూపీ వారియర్స్ వర్సెస్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (బెంగళూరు), మార్చి 5- ఢిల్లీ క్యాపిటల్స్ వర్సెస్ ముంబయి ఇండియన్స్ (ఢిల్లీ), మార్చి 6- గుజరాత్ జెయింట్స్ వర్సెస్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఢిల్లీ), మార్చి 7- యూపీ వారియర్స్ వర్సెస్ ముంబయి ఇండియన్స్ (ఢిల్లీ),
మార్చి 8- ఢిల్లీ క్యాపిటల్స్ వర్సెస్ యూపీ వారియర్స్ (ఢిల్లీ)
మార్చి 9- ముంబయి ఇండియన్స్ వర్సెస్ గుజరాత్ జెయింట్స్ (ఢిల్లీ), మార్చి 10- ఢిల్లీ క్యాపిటల్స్ వర్సెస్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఢిల్లీ), మార్చి 11- గుజరాత్ జెయింట్స్ వర్సెస్ యూపీ వారియర్స్ (ఢిల్లీ), మార్చి 12- ముంబయి ఇండియన్స్ వర్సెస్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఢిల్లీ) మార్చి 13- ఢిల్లీ క్యాపిటల్స్ వర్సెస్ గుజరాత్ జెయింట్స్ (ఢిల్లీ) మార్చి 15- ఎలిమినేటర్ (ఢిల్లీ) మార్చి 17- ఫైనల్ (ఢిల్లీ).



# షమికి అవార్డు..

## రవిశాస్త్రి భావోద్వేగం

హైదరాబాద్లో బీసీసీఐ అవార్డుల ఫంక్షన్ గ్రాండ్గా జరిగింది. టీమిండియా ప్లేయర్లతో పాటు దేశవాళీ క్రికెటర్లు, బీసీసీఐ పెద్దలు ఈ వేడుకకు వచ్చారు. నాలుగేళ్ల తర్వాత నిర్వహించిన బీసీసీఐ వార్షిక అవార్డుల కార్యక్రమానికి హర్షా భోగ్లే వ్యాఖ్యాతగా వ్యవహరించాడు. బీసీసీఐ అధ్యక్షుడు రోజర్ బిన్నీ, కార్యదర్శి జైషా చేతుల మీదుగా పలు ప్లేయర్లు అవార్డును అందుకున్నారు. అంతర్జాతీయ క్రికెట్లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన ఆటగాళ్లకు బీసీసీఐ పాలీ ఉమ్రిగర్ అవార్డును అందజేసింది. 2019-20 క్యాలెండర్ ఏడాది నుంచి ఈ అవార్డులను ప్రకటించి సత్కరించింది. 2019-20కి గానూ పేసర్ మహ్మద్ షమి, 2020-21కి స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్, 2021-22కి ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా, 2022-23 క్యాలెండర్కి గానూ యువ ఓపెనర్ శుభ్మన్ గిల్ అవార్డులు అందుకున్నారు. ఈ క్రమంలో అశ్విన్ దిగ్గజ క్రికెటర్ సచిన్ టెండూల్కర్ రికార్డును సమం చేశాడు. బీసీసీఐ ఉత్తమ క్రికెటర్ అవార్డును అత్యధిక సార్లు అందుకున్న రెండో ఆటగాడి సచిన్తో కలిసి అశ్విన్ నిలిచాడు. వీరిద్దరు రెండు సార్లు పాలీ ఉమిగ్రర్ అవార్డు అందుకున్నారు. ఈ అవార్డు రేసులో విరాట్ కోహ్లి అగ్రస్థానంలో ఉన్నాడు. కోహ్లిని అయిదు సార్లు అవార్డుతో బీసీసీఐ సత్కరించింది. అలాగే ఉమెన్స్ క్రికెట్లో స్పిన్ ఆల్రౌండర్ దీప్తి శర్మ 2019-20, 2022-23 క్యాలెండర్లలో ఉత్తమ క్రికెటర్గా అవార్డు గెలుచుకుంది. 2020-21, 2021-22కి గానూ స్టార్ క్రికెటర్ స్మతి మంధాన అవార్డును అందుకుంది. కాగా, మాజీ ఆటగాళ్లకు అందించే సీకే నాయుడు లైఫ్టైమ్ అచీవ్మెంట్ అవార్డును ఫరూక్ ఇంజనీర్, రవిశాస్త్రి అందుకున్నారు. ఈ సందర్భంగా రవిశాస్త్రి భావోద్వేగంతో మాట్లాడాడు. భారత క్రికెట్తో తనకి ఉన్న అనుబంధాన్ని వివరించాడు. దేశం తరవున ప్రాతినిథ్యం వహించినందకు గౌరవంగా ఉందని రవిశాస్త్రి అన్నాడు. గతంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నామని ఇప్పుడు ప్రపంచ క్రికెట్లో బీసీసీఐ గొప్ప శక్తిగా అవతరించిందని అన్నాడు. తన దష్టిలో అత్యంత విలువైన పతకం గబ్బా టెస్టులో రిషభ్ పంత్ విన్నింగ్ షాట్ అని పేర్కొన్నాడు. టీమిండియా సాధించిన చార్త్రిక గబ్బా టెస్టు విజయంలో రవిశాస్త్రి భారత జట్టు కోచ్గా కీలకపాత్ర పోషించాడు.

# అందుకే కేఎల్ రాహుల్‌ను తప్పిస్తున్నాం




ఇంగ్లాండ్తో టెస్టు సిరీస్కు టీమిండియా సన్నద్ధమవుతోంది. అయిదు టెస్టుల సిరీస్లో భాగంగా ఉప్పల్ వేదికగా భారత్-ఇంగ్లాండ్ల తొలి మ్యాచ్ గురువారం ప్రారంభం కానుంది. అయితే ఇంగ్లాండ్ల టెస్టు సిరీస్లో వికెట్ కీపర్ బాధ్యతల నుంచి కేఎల్ రాహుల్ను తప్పిస్తున్నట్లుగా టీమిండియా కోచ్ రాహుల్ ద్రవిడ్ల తెలిపాడు. రాహుల్ను కేవలం బ్యాటర్గా మ్రామే కొనసాగుతాడని వివరించాడు. "ఇంగ్లాండ్ల సిరీస్లో కేఎల్ రాహుల్ వికెట్ కీపర్గా ఆడట్లేదు. టెస్టు సిరీస్కు ఎంపిక చేసే ముందే అతడి విషయంలో స్పష్టంగా ఉన్నాం.
ఇద్దరు వికెట్ కీపర్లుగా కేఎస్ భరత్, ధ్రువ్ జురేల్ను జట్టులోకి తీసుకున్నాం. రాహుల్ అద్భుతంగానే తన బాధ్యతలు నిర్వర్తిస్తున్నాడు. దక్షిణాఫ్రికా టెస్టు సిరీస్ను 'డ్రా'గా ముగించడంలో కీలక ప్రా పోషించాడు" "కానీ భారత్లో పరిస్థితులు, ఇంగ్లాండ్తో అయిదు టెస్టు మ్యాచ్లను దష్టిలో పెట్టుకొని ఈ నిర్ణయాన్ని తీసుకున్నాం. కేఎస్ భరత్, ధ్రువ్ జురెల్లలో ఒకరు వికెట్ కీపర్గా తుది జట్టులోకి వస్తారు. ఇక్కడ స్పిన్కు అనుకూలించే పిచ్ పరిస్థితుల్లో రవిచంద్రన్ అశ్విన్, రవీంద్ర జడేజా బౌలింగ్కు స్పెషలిస్ట్ వికెట్ కీపర్ కావాలి" అని ద్రవిడ్ల అన్నాడు. గాయంతో రిషభ్ పంత్ దూరమవ్వగా కేఎస్ భరత్ వికెట్ కీపర్గా జట్టులోకి వచ్చాడు. అతడు చివరిగా గత వరల్డ్ టెస్టు ఛాంపియన్షిప్ ఫైనల్లో ఆడాడు. రెండు ఇన్నింగ్స్లో కలిపి 28 పరుగులే చేశాడు. అయిదు టెస్టులు ఆడిన భరత్ 18 సగటుతో 129 పరుగులు చేశాడు. అంతర్జాతీయ క్రికెట్లో గుర్తుండిపోయే ప్రదర్శన చేయనప్పటికీ దేశవాళీ, భారత్-ఎ జట్టు తరవున భరత్ రాణిస్తున్నాడు. ఇటీవల ఇంగ్లాండ్ల లయన్స్తో జరిగిన అనధికారిక టెస్టులో సెంచరీతో సత్తాచాటాడు. ఇంగ్లాండ్తో తొలి టెస్టు తుది జట్టులో వికెట్ కీపర్గా భరత్కు చోటు దక్కే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.

## రింకూకు ప్రమోషన్.. బీసీసీఐ కీలక ఆదేశాలు

# కోహ్లి స్థానంలో?




నయా ఫినిషర్ రింకూ సింగ్ను మూడు ఫార్మాట్లకు సిద్ధం చేసేలా బీసీసీఐ కీలక చర్యలు చేపడుతోంది. రంజీట్రోఫీలో ఉత్తరప్రదేశ్ తరవున ఆడుతున్న రింకూని తక్షణమే భారత్-ఎ జట్టుతో చేరమని బీసీసీఐ అతడికి మంగళవారం కీలక ఆదేశాలు జారీచేసింది. ఇంగ్లాండ్ల లయన్స్ జట్టుతో జరగనున్న రెండో టెస్టుకు ఎంపిక చేస్తూ రింకూకి కబురు పంపింది. అయితే ఇంగ్లాండ్ల లయన్స్ జట్టుతో జరగనున్న రెండు, మూడు అనధికారిక టెస్టులకు బీసీసీఐ 'ఇండియా-ఏ' జట్టును ఇటీవలే ప్రకటించింది. రింకూ సింగ్ కేవలం మూడో టెస్టుకు మ్రామే ఎంపికయ్యాడు. తెలుగు కుర్రాడు తిలక్ వర్మ, వాషింగ్టన్ సుందర్, అర్షదీప్ సింగ్ మ్రాం రెండు టెస్టులకూ సెలక్ట్ అయ్యారు. దీంతో రంజీ ట్రోఫీలో యూపీ తరవున బిహర్ మ్యాచ్లోకి రింకూ బరిలోకి దిగాడు. సోమవారం 'డ్రా'గా ముగిసిన ఆ మ్యాచ్లో రింకూ మూడో స్థానంలో బ్యాటింగ్కు దిగి పది పరుగులు చేశాడు. మరోవైపు విరాట్ కోహ్లి తొలి రెండు టెస్టులకు దూరమవుతున్నట్లు బీసీసీఐ సోమవారం ప్రకటించింది. వ్యక్తిగత కారణాలతో స్టార్ ప్లేయర్ అందుబాటులో ఉండట్లేదని వివరించింది.
ఈ నేపథ్యంలో రింకూను ఇంగ్లాండ్ల లయన్స్తో రెండో టెస్టుకు ఎంపిక చేయడంతో క్రికెట్ వర్గాల్లో ఆసక్తికరంగా మారింది. చివరి మూడు టెస్టులకు కూడా కోహ్లి దూరమైతే రింకూను బ్యాకప్గా వాడుకోవడానికి బీసీసీఐ సిద్ధమవుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. అయితే కోహ్లి స్థానానికి సీనియర్ ప్లేయర్ పుజారాతో పాటు రజత్ పటిదార్, సర్ఫరాజ్ ఖాన్ పోటీ పడుతున్నారు. ప్రస్తుతం రంజీ ట్రోఫీలో సౌరాష్ట్రలో జట్టులో పుజారా, భారత్-ఎ జట్టులో యువ ప్లేయర్లు రజత్, సర్ఫరాజ్ ఉన్నారు. అయితే రజత్, సర్ఫరాజ్లలో ఒకరు కోహ్లి ప్లేస్లో టీమిండియాలోకి వెళ్లే అవకాశం ఉందని, అందుకే రింకూ రెండో టెస్టులోనూ భారత్-ఎ జట్టులో స్థానం దక్కించుకున్నాడని క్రికెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.
కాగా, ఇంగ్లాండ్ల లయన్స్తో రెండో అనధికార టెస్టు కోసం బీసీసీఐ ఇవాళ ప్రకటించిన జట్టులోనూ రజత్ పటిదార్, సర్ఫరాజ్ ఖాన్ ఉన్నారు. వారి స్థానంలో భర్తీగా రింకూ సింగ్ పేరును ప్రకటించలేదు. అహ్మదాబాద్ వేదికగా రేపటి నుంచి ఇంగ్లాండ్ల లయన్స్తో భారత్-ఎ జట్టు రెండో టెస్టు ఆడనుంది. మరోవైపు ఉప్పల్ వేదికగా భారత్-ఇంగ్లాండ్ల తొలి టెస్టు గురువారం ప్రారంభం కానుంది.
రెండో అనధికార టెస్టుకు 'భారత్ -ఎ' జట్టు : అభిమన్యు ఈశ్వరన్ (కెప్టెన్), సాయి సుదర్శన్, రజత్ పటిదార్, సర్ఫరాజ్ ఖాన్, తిలక్ వర్మ, కుమార్ కుషాగ్రా, వాషింగ్టన్ సుందర్, సౌరభ్ కుమార్, అర్ష్దీప్ సింగ్, తుషార్ దేశ్పాండే, విద్వాత్ కావరప్ప, ఉపేంద్ర యాదవ్, ఆకాశ్ దీప్, యశ్ దయాల్, రింకూ సింగ్
మూడో అనధికార టెస్టుకు 'భారత్- ఎ' జట్టు : అభిమన్యు ఈశ్వరన్ (కెప్టెన్), సాయి సుదర్శన్, రజత్ పటిదార్, తిలక్ వర్మ, రింకూ సింగ్, కుమార్ కుషాగ్రా, వాషింగ్టన్ సుందర్, షామ్స్ ములానీ, అర్ష్దీప్ సింగ్, తుషార్ దేశ్పాండే, విద్వాత్ కావరప్ప, ఉపేంద్ర యాదవ్, ఆకాశ్ దీప్, యశ్ దయాల్

# చరిత్ర సృష్టించిన సన్‌రైజర్స్.. సంచలన విజయం!



సౌతాఫ్రికా టీ20 లీగ్ లో డిఫెండింగ్ ఛాంపియన్ సన్రైజర్స్ ఈస్టర్న్ కేప్ సంచలన విజయాన్ని నమోదు చేసింది. ఎస్ఏ టీ20 లీగ్ చర్త్రిలోనే ప్రత్యర్థి జట్టును అత్యల్ప స్కోరుకు కట్టడి చేసిన జట్టుగా సన్రైజర్స్ చర్త్రి సష్టించింది. సోమవారం ప్రిటోరియా క్యాపిటల్స్తో జరిగిన మ్యాచ్లో ఈ ఘనత సాధించింది. తొమ్మిది వికెట్ల తేడాతో ప్రిటోరియాను చిత్తు చేసింది. టాస్ గెలిచిన సన్రైజర్స్ బౌలింగ్ ఎంచుకుంది. ప్రిటోరియా క్యాపిటల్స్ ఓపెనర్లు సాల్ట్ (10), విల్ జాక్స్ (12)దూకుడుగానే ఇన్నింగ్స్ ఆరంభించారు. కానీ మూడో ఓవర్ ఆఖరి బంతికి అసలు కథ మొదలైంది. 25 పరుగుల వద్ద సాల్ట్ను డేనియల్ వోరల్ ఔట్ చేశాడు. అనంతరం కాసేపట్లోనే క్యాపిటల్స్ 33 పరుగులకే ఆరు వికెట్లు కోల్పోయింది. సన్రైజర్స్ బౌలర్ల ధాటికి ప్రత్యర్థి బ్యాటర్లు వరుసగా పెవిలియన్కు క్యూ కట్టారు. ఈ దశలో క్యాపిటల్స్ కెప్టెన్ పార్నల్ (9బీ 14 బంతుల్లో), ఈథన్ (1బీ 10 బంతుల్లో)తో కలిసి టెస్టు మోడ్లోకి వెళ్లి వికెట్లను కాపాడుకోవడానికి ప్రయత్నించారు. కానీ సన్రైజర్స్ బౌలర్లు వాళ్లకి ఆ అవకాశం ఇవ్వలేదు. వికెట్ల వేట కొనసాగిస్తూ 13.3 ఓవర్లలోనే 52 పరుగులకు ఆలౌట్ చేశారు. ఎస్ఏ టీ20 లీగ్ చర్త్రిలో ఏ జట్టుకైనా ఇదే అత్యల్ప స్కోరు. సన్రైజర్స్ బౌలర్లలో బార్ట్మన్ నాలుగు వికెట్లు, డేనియల్ వోర్నల్ మూడు, మార్కో జేన్సన్ రెండు వికెట్లతో సత్తాచాటారు. అనంతరం ఛేదనకు దిగిన సన్రైజర్స్ ఈస్టర్న్ కేప్ 6.5 ఓవర్లలోనే వికెట్ కోల్పోయి లక్ష్యాన్ని సునాయాసంగా ఛేదించింది. నెట్ రన్ రేటును మెరుగుపర్చుకుని బోనస్ పాయింట్ కూడా సాధించుకుంది. అయితే ఓపెనర్ డేవిడ్ల మలన్ (1) రెండో ఓవర్లోనే ఔటయ్యాడు. వన్డౌన్లో వచ్చిన టామ్ అబెల్ (31లిబీ 22 బంతుల్లో)తో కలిసి మరో ఓపెనర్ హెర్మన్ (20బీ 17 బంతుల్లో) దూకుడుగా ఆడుతూ జట్టును విజయతీరాలకు చేర్చాడు. ఈ విజయంతో సన్రైజర్స్ జట్టు పాయింట్ల పట్టికలో రెండో స్థానానికి ఎగబాకింది.

# వార్నర్ భయ్యా.. అసలు నీకేమైంది?

## టీ20లో టెస్టు ఇన్నింగ్స్




ఫార్మాట్తో సంబంధం లేకుండా ఆది నుంచి బౌలర్లపై విరుచుకుపడటం ఆస్ట్రేలియా స్టార్ ఓపెనర్ డేవిడ్ల వార్నర్ స్టైల్. కానీ గత కొన్ని రోజులుగా వార్నర్లో దూకుడు తగ్గింది. టీ20ల్లో టెస్టు తరహా ఇన్నింగ్స్ ఆడుతున్నాడు. బిగ్ బాష్ లీగ్తో పాటు ఇంటర్నేషనల్ లీగ్ టీ20లోనూ అదే ప్రదర్శన కొనసాగిస్తున్నాడు. తాజాగా తన స్లో ఇన్నింగ్స్ దుబాయ్ క్యాపిటల్స్ ఓటమికి ప్రధాన కారణమయ్యాడు. ఈ సీజన్లో దుబాయ్ జట్టుకు వార్నర్ కెప్టెన్ బాధ్యతలు నిర్వర్తిస్తున్న సంగతి తెలిసిందే. షార్జా వారియర్స్తో సోమవారం జరిగిన మ్యాచ్లో దుబాయ్ క్యాపిటల్స్ అయిదు వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. టాస్ ఓడి మొదట బ్యాటింగ్కు దిగిన దుబాయ్ నిర్ణీత 20 ఓవర్లలో ఏడు వికెట్లకు 170 పరుగులు చేసింది. సామ్ బిల్లింగ్స్ (52బీ 31 బంతుల్లో), సికిందర్ రజా (48బీ 23 బంతుల్లో) సత్తాచాటారు.

# అండగా ఉన్నందుకు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌కి కృతజ్ఞతలు



వైవిధ్యమైన కథలతో, కమర్షియల్ చిత్రాలు నిర్మిస్తూ, అభిరుచి గల నిర్మాతగా గుర్తింపు పొందిన నిర్మాత ఎస్కెఎన్. ఇటీవల ఆయన తన తండ్రిని కోల్పోయిన సంగతి తెలిసిందే. ఇంకా ఎస్‌కెఎన్ మరియు అతని కుటుంబం అంతా తన తండ్రి గారి మరణంతో బాధలోనే ఉన్నారు. కాగా ఈరోజు ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ హైదరాబాద్‌లోని ఎస్ కె ఎన్ నివాసానికి వెళ్లి ఆయనకు ఓదార్పు నిచ్చాడు. ఎస్‌కెఎన్ తండ్రిగారి చిత్రపటానికి నివాళులు అర్పించారు. మొదట్నుంచి అల్లు అర్జున్ యొక్క ప్రతిభ మరియు అంకితభావానికి అమితమైన ఆరాధకుడు అయిన ఎస్ కె ఎన్, ఆయన్ని చాలా గౌరవిస్తారు, ప్రేమిస్తారు. ఈరోజు బన్నీ తన ఇంటికి రావడం ఎస్ కె ఎన్ కి చాలా ఓదార్పు నిచ్చింది. ఇలాంటి కష్ట సమయంలో నా ఇంటికి వచ్చినందుకు, నాకు ధైర్యం చెప్పినందుకు నా ప్రియమైన ఐకాన్ స్టార్ అల్లు అర్జున్గారికి నేను చాలా కృతజ్ఞతలు తెలువుతున్నాను. మా నాన్నగారి మృాఎతికి ఆయన వచ్చి సానుభూతి మరియు సంతాపం తెలియ చేసినందుకు ధన్యవాదాలు. 'బేబీ', 'టాక్సీవాలా' వంటి విజయవంతమైన చిత్రాలతో ఎస్ కె ఎన్ అందరికి సుపరిచితుడే.

# సిద్ధార్థ్ రాయ్ లాంటి కాన్సెప్ట్ తీయాలంటే చాలా ధైర్యం కావాలి:యండమూరి వీరేంద్రనాథ్



పాపులర్ చైల్డ్ ఆర్టిస్ట్, యంగ్ హీరో దీపక్ సరోజ్ 'సిద్ధార్థ్ రాయ్' తో హీరోగా అరంగేట్రం చేస్తున్నారు. హరీష్ శంకర్, వంశీ పైడిపల్లి వంటి పెద్ద దర్శకుల దగ్గర పనిచేసిన వి యశస్వీ ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయమౌతున్నారు. శ్రీ రాధా దామోదర్ స్టూడియోస్, విహాన్ విహిన్ క్రియేషన్స్ బ్యానర్లపై జయ అడపాక, ప్రదీప్ పూడి, సుధాకర్ బోయిన సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. యువతను ఆకట్టుకునే ప్రోమోలతో ఇప్పటికే ఈ చిత్రం హ్యూజ్ బజ్ ని క్రియేట్ చేసింది. టీజర్, పాటలకు అద్భుతమైన స్పందన వచ్చింది. ఈరోజు ఈ సినిమా థియేట్రికల్ ట్రైలర్ను లాంచ్ చేశారు. ప్రముఖ రచయిత యండమూరి వీరేంద్రనాథ్ , దర్శకులు సాయి రాజేష్, వీరశంకర్, లక్ష్మీ భూపాల ఈ వేడుకలో ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ట్రైలర్ లాంచ్ ఈవెంట్ లో ప్రముఖ రచయిత యండమూరి వీరేంద్రనాథ్ మాట్లాడుతూ.. దర్శకుడు యశస్వీ తను నమ్మిందే బలంగా తీసే క్రియేటర్. 'సిద్ధార్థ్ రాయ్' లాంటి సినిమా ఇంతవరకు తెలుగులోనే కాదు ఏ భాషలోనూ రాలేదు. ప్రతి మనిషిలో రెండు కాన్ఫ్లిక్ట్ లు వుంటాయి. ఇలాంటి కాన్సెప్ట్ తీయాలంటే చాలా ధైర్యం వుండాలి. ఇలాంటి సినిమా ఖచ్చితంగా విజయం సాధిస్తుంది. హీరో, హీరోయిన్ అద్భుతంగా పెర్ఫార్మ్ చేశారు. సంగీతం, కెమరా వర్క్ చాలా బావుంది. అనుకున్న బడ్జెట్ కి రెండు రెట్లు ఎక్కువ పెట్టి తీశారు. టీం అందరికీ ఆల్ ది బెస్ట్ తెలిపారు.


పూజా భలేకర్

# 200 కోట్లు+ గ్రాస్ వసూలు చేసిన హను-మాన్

క్రియేటివ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ, తేజ సజ్జా ఒరిజినల్ ఇండియన్ సూపర్ హీరో చిత్రం హను-మాన్ అన్ని ప్రాంతాలలో బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టిస్తూనే వుంది. ఈ చిత్రం గ్రాండ్‌గా సెకండ్ వీకెండ్ రన్‌ని పూర్తి చేసుకొని 200 కోట్ల క్లబ్లో చేరింది. ఆడియన్స్ అంచనాలని మించిన ఈ చిత్రం ప్రతిరోజూ మంచి నెంబర్స్ తో బలమైన పట్టును సాధిస్తోంది. ఓవర్సీస్లో అత్యధిక వసూళ్లు సాధించిన తెలుగు సినిమాల్లో ఈ చిత్రం ఐదో స్థానంలో నిలిచింది. తెలుగు రాష్ట్రాల్లో హయ్యస్ట్ గ్రాస్ సాధించిన చిత్రాల్లో ఒకటిగా నిలిచింది. లిమిటెడ్ రిలీజ్, మినిమమ్ టికెట్ ప్రైస్ అయినప్పటికీ, హను-మాన్ అనేక బాక్సాఫీస్ రికార్డులను బద్దలు కొట్టింది. కె నిరంజన్ రెడ్డి నిర్మించిన ఈ సినిమా నార్త్‌లో కూడా అద్భుతంగా దూసుకుపోతోంది. ట్రేడ్ విశ్లేషకులు, ట్రెండ్ ప్రకారం హను-మాన్ జోరు ఇంకా బలంగా వుండబోతుంది.



## జనవరి 26న బీఫోర్ మ్యారేజ్

తెలుగు తెరపైకి మరో యూత్ ఫుల్ ఎంటర్‌టైనర్ వచ్చేస్తోంది. యూత్ ను ఎట్రాక్ట్ చేసే కథతో పాటు మెసేజ్ ఇస్తూ తెరకెక్కిన చిత్రం 'బీఫోర్ మ్యారేజ్'. మూడు దశాబ్దాల క్రితం సుజన ఆర్ట్స్



బ్యానర్‌పై టార్జాన్ సుందరి, ప్రేమ ఘర్షణ, సంసార వీణా.. వంటి సినిమాలు నిర్మించిన వై నాగేశ్వర్ రెడ్డి తనయుడు ఎద్దుల జగదీశ్వర్ రెడ్డి నిర్మాతగా పరిచయమవుతూ హనుమ క్రియేషన్స్ పై నిర్మిస్తున్న మూవీ బిఫోర్ మ్యారేజ్. భరత్ – నవీన రెడ్డి హీరో హీరోయిన్లుగా శ్రీధర్ రెడ్డి ఆటాకుల దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం రిపబ్లిక్ డే సందర్భంగా జనవరి 26న థియేటర్లలో విడుదల కాబోతోంది. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ సభ్యులు హైదరాబాద్ ఫిలించాంబర్‌లో ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దర్శకుడు శ్రీధర్ రెడ్డి ఆటాకుల మాట్లాడుతూ.. పెళ్లికి ముందు తప్పు అనిపించని పొరపాటు.. లైఫ్‌లో ఒక్కసారిగా ఊహించని మార్పులు చోటు చేసుకుంటాయని, అదే విషయాన్ని వాస్తవానికి దగ్గరగా సినిమాను తెరకెక్కిం చాము. టీమ్‌లో ప్రతి ఒక్కరూ బాగా చేశారు. ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా క్వాలిటీ విషయంలో నిర్మాత సహకరించారు. సినిమా హిట్టవుతుందన్న నమ్మకం ఉంది. నిర్మాత ఎద్దుల జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. చిన్న విషయమే కదా అని యువత పెడదోవ పడితే ఏం జరుగుతుందో కళ్లకు కట్టినట్టు చూపించిన సినిమా ఇది. యదార్ధ సంఘటనల ఆధారంగా ఈ సినిమాను నిర్మించాము. సినిమాలో సింగర్ మంగ్లీ పాడిన పాట భారీ హిట్టవుతుంది.

## శ్రీకాంత్ చేతుల మీదుగా మూడో కన్ను ట్రైలర్



సెవెన్ స్టార్ క్రియేషన్స్ మరియు ఆడియన్స్ పల్స్ ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ ద్వారా ప్లాన్ బి డైరెక్టర్ కె.వి రాజమహి మరియు సునీత రాజేందర్ దేవులపల్లి నిర్మిస్తున్న చిత్రం మూడో కన్ను. అమెరికాలో జరిగిన యదార్థ సంఘటన ఆధారంగా నిర్మిస్తున్న ఈ ఆంథాలజీ చిత్రానికి నలుగురు కొత్త దర్శకులయిన సూరత్ రాంబాబు, కె బ్రహ్మయ్య ఆచార్య, కృష్ణమోహన్, మావిటి సాయి సురేంద్రబాబు వీళ్ళని పరిచయం చేస్తున్నారు. నాలుగు కథలు, నలుగురు దర్శకులు, ఈవెంట్లో హీరో శ్రీకాంత్ మాట్లాడుతూ.. ప్రొడ్యూసర్ మరియు రాజ్ మహి నాకు బాగా తెలిసినవాడు ఎప్పట్నుంచో అతను నాకు తెలుసు. సినిమాల్లో కానీ కథని నమ్మి సునీత రాజేందర్, మరియు కె.వి రాజ మహి నిర్మాతగా వచ్చారు. ఈ సినిమా మీద ఒక మంచి కాన్ఫిడెన్స్ ఉంది. ఈ సినిమా మంచి సక్సెస్ అవుతుంది. చిన్న సినిమాలే మంచి సక్సెస్ సాధిస్తాయి. ఈ ట్రైలర్ చాల బాగుంది ఇప్పుడే చూశాను, ఈ టీంకి పనిచేసిన వాళ్లందరికీ మరియు నలుగురు డైరెక్టర్స్ కి అల్ ది బెస్ట్ చెప్పారు. దర్శకుడు నటుడు : వీరశంకర్ గారు మాట్లాడుతూ రాజమహి ఒక దర్శకుడు అయి ఉండి తాను కొత్తగా నలుగురు డైరెక్టర్స్ పరిచయం చేయటం గొప్ప విషయం తాను రాసె కథలు ఒక రియల్ ఇన్సిడెంట్ ద్వారా ఉంటాయి .

## ప్రేమలో ట్రైలర్ లాంచ్

చందు కోడూరి హీరోగా, చర్ష్మి శ్రీఖర్ హీరోయిన్గా డ్రీమ్ జోన్ పిక్చర్స్ బ్యానర్ మీద ప్రేమలో అనే చిత్రాన్ని నిర్మించారు. చందు కోడూరి స్వీయ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని రాజేష్ కోడూరి నిర్మించారు. జనవరి 26న విడుదల అవుతుంది. అయితే ఈరోజు ఈ చిత్రం యొక్క ట్రైలర్ను ప్రముఖ నటుడు శివాజీ రాజా విడుదల చేశారు. అనంతరం.. హీరో, దర్శకుడు చందు కోడూరి మాట్లాడుతూ.. నాకు సినిమా ఇండస్ట్రీలో ఉండటమే ఆనందం. ఇంతవరకు సరైన గుర్తింపు లేకపోయినా ఇక్కడే ఉన్నాను. ఇప్పుడు ప్రేమలో అనే సినిమాతో దర్శకుడిగా ప్రేక్షకుల ముందుకు



రాబోతోన్నాను. హీరోగా, దర్శకుడిగా చేసిన ఈ మూవీ ట్రైలర్ను శివాజీ రాజా గారు రిలీజ్ చేయడం ఆనందంగా ఉంది. ఆయన ఈ చిత్రంలో అద్భుతంగా నటించారు. ఈ సినిమా కోసం టీం అంతా చాలా కష్టపడింది. హీరోయిన్ చర్ష్మి శ్రీకర్ చక్కగా నటించారు. కెమెరామెన్ రామ్ పి నందిగం గారు చాలా నాచురల్ గా ఈ సినిమాను తీశారు. ఎడిటర్ పవన్ కళ్యాణ్ మేజర్, రైటర్ పద్మభూషన్ వంటి చిత్రాలు చేశారు. నేను అడగ్గానే నా కోసం ఆయన ఒప్పుకున్నారు. ఆయనకు థాంక్స్. డైలాగ్ రైటర్ రవి ఐ మంచి మాటలు రాశారు. సందీప్ గారు మంచి సంగీతం ఇచ్చారు. బీజీఎం నెక్ష్ట లెవెల్ లో ఉంటుంది. హీరోయిన్ చర్ష్మి శ్రీకర్ చక్కగా నటించారు. నిర్మాతగా మా అన్నయ్య రాజేష్ ఈ సినిమా కోసం డబ్బు పెట్టడమే కాకుండా, ఓ మేనేజర్లా కష్టపడ్డారు. భారీ తారాగణం, ఎలివేషన్స్.. టెక్నీషియన్స్ లేరు.. కానీ భారీ ఎమోషన్స్ ఉన్నాయి. కథలో బలం ఉంది.. కాన్సెప్టో దమ్ముంది. అందుకే ఈ సినిమాను చేశాను. భారీ ఎమోషన్స్ పండించాలంటే బడ్జెట్ ఉండాల్సిన పని లేదు. తెలుగులో ఇప్పటివరకు ఎవ్వరూ ట్రై చేయని కథను చేశాను అని అన్నారు.

# ఎపిక్ అడ్వెంచర్ జై హనుమాన్ ప్రీ-ప్రొడక్షన్ ప్రారంభం



ప్రపంచవ్యాప్తంగా 'హను-మాన్' చారిత్రాత్మక విజయం తర్వాత విజనరీ ప్రశాంత్ వర్మ దేశవ్యాప్తంగా ప్రజాదరణ పొందారు. ఈ క్రియేటివ్ డైరెక్టర్, ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ (పివిసియు) నుండి మరో ఎపిక్ అడ్వెంచర్ను మన ముందుకు తీసుకువస్తున్నారు. ప్రీక్వెల్ ముగింపులో ప్రశాంత్ వర్మ 'జై హనుమాన్ 'అనే సీక్వెల్‌ను అనౌన్స్ చేశారు. భారీ స్థాయిలో తెరకెక్కనున్న ఈ సీక్వెల్‌కి సంబం ధించి దర్శకుడు ఇప్పటికే స్క్రిప్ట్‌ను సిద్ధం చేసుకున్నారు. ఇది లార్జర్ దెన్ లైఫ్ కథతో భారీ కాన్వాస్, అగ్రశ్రేణి ప్రొడక్షన్, సాంకేతిక ప్రమాణాలతో మునుపెన్నడూ లేని అనుభవాన్ని అందించబోతోంది. ప్రీ-ప్రొడక్షన్ ప్రారంభించడానికి ప్రశాంత్ వర్మ గొప్ప సందర్భాన్ని ఎంచుకున్నారు. అయోధ్య రామాలయ ప్రారంభోత్సవం రోజున, ప్రశాంత్ వర్మ హైదరాబాద్లోని హనుమాన్ ఆలయంలో యాగంలో పాల్గొన్నారు. ప్రాజెక్ట్ కోసం ఆశీర్వాదం తీసుకోవడానికి సినిమా స్క్రిప్ట్‌ను హనుమంతుని విగ్రహం ముందు ఉంచారు. ప్రీ-ప్రొడక్షన్ ప్రారంభించడానికి ఇంతకంటే మంచి సందర్భం తమకు లభించదని వారు భావించారు. రెండు పోస్టర్లను విడుదల చేశారు. ఒకటి ప్రశాంత్ వర్మ హనుమంతుని ముందు నిలబడి స్క్రిప్ట్‌ను పట్టుకున్నట్లు చూపిస్తే, మరొకటి సీక్వెల్ ప్రకటించిన హను-మాన్ నుండి చివరి సీక్వెన్స్‌ను చూపుతుంది.

# ఫిబ్రవరి 2 నుంచి మిస్ పర్ఫెక్ట్ స్ట్రీమింగ్



సూపర్ హిట్ వెబ్ సిరీస్ లు అందిస్తూ ప్రేక్షకుల ఆదరణ పొందుతున్న డిస్నీ ప్లస్ హాట్ స్టార్..మిస్ పర్ఫెక్ట్ అనే మరో సరికొత్త సిరీస్ ను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తోంది. ఈ వెబ్ సిరీస్ లో లావణ్య త్రిపాఠీ, అభిజీత్ దుద్దాల, అభిజ్ఞ ఉతలూరు కీలక పాత్రల్లో నటించారు. మిస్ పర్ఫెక్ట్ వెబ్ సిరీస్ ను అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్ పై సుప్రియ యార్లగడ్డ నిర్మించారు. విశ్వక్ ఖండేరావ్ దర్శకత్వం వహించారు. ఫిబ్రవరి 2వ తేదీ నుంచి డిస్నీ ప్లస్ హాట్ స్టార్ లో మిస్ పర్ఫెక్ట్ స్ట్రీమింగ్ కు రెడీ అవుతోంది. ఇవాళ ఈ వెబ్ సిరీస్ ట్రైలర్ ను రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా హీరోయిన్ లావణ్య త్రిపాఠీ మాట్లాడుతూ – అయోధ్య రామమందిర ప్రారంభోత్సవం రోజున మా సిరీస్ ట్రైలర్ రిలీజ్ చేసుకోవడం హ్యాపీగా ఉంది. ఈ సిరీస్ స్టార్ట్ చేసినప్పుడు నేను మిస్ పర్ఫెక్ట్. సిరీస్ కంప్లీట్ అయ్యేలోపు మిసెస్ పర్ఫెక్ట్ అయ్యాను. ఈ సిరీస్ కు ముందు నేను చేసిన కొన్ని ప్రాజెక్ట్స్ కు స్ట్రెస్ ఫీలయ్యాను. అలాంటి టైమ్ లో మిస్ పర్ఫెక్ట్ లాంటి ఒక స్క్రిప్ట్ దొరకడం రిలీఫ్ లా ఫీలయ్యాను. శ్రూఎతి, ఫ్రాన్సిస్ మీ ఇద్దరు సూపర్బ్ స్క్రిప్ట్ ఇచ్చారు. చదువుతున్నంత సేపు ఎంజాయ్ చేశాను. సుప్రియ గారితో సోగ్గాడే చిన్ని నాయన మూవీకి వర్క్ చేశాను. ఆ సినిమా హిట్టయ్యింది. ఈ సిరీస్ కూడా అలాగే బిగ్ సక్సెస్ కావాలి. నాకు హాట్ స్టార్ అంటే చాలా ఇష్టం. సిరీస్, మూవీస్ చూస్తుంటాను. అభిజీత్ ను కూల్ స్టార్ అని పిలుచుకోవచ్చు. నువ్వు బాగా నటించావు అని చెబితే..నిజమా అని అడుగుతాడు. మా డైరెక్టర్ విశ్వక్ ఒక మిస్టర్ పర్ఫెక్ట్. డైలాగ్స్ సరిగ్గా చెప్పని సీన్స్ ఎన్నిసార్లైనా టేక్స్ చేయిస్తారు. ఆయన దగ్గర చాలా నేర్చుకున్నాం. అభిజ్ఞ మంచి నటి. ఈ సిరీస్ లో తన పర్ ఫార్మెన్స్ తో ఆకట్టుకుంటుంది. టైటిల్ కు తగినట్లే మా మిస్ పర్ఫెక్ట్ పర్ఫెక్ట్ గా ఉంటుంది. హాట్ స్టార్ లో తప్పకచూడండి అన్నారు.

# వర్మ చేతుల మీదుగా హనీమూన్ ఎక్స్‌ప్రెస్ పాట



ఎన్ ఆర్ ఐ ఎంటర్టైన్మెంట్స్ (యు ఎస్ ఎ) సమర్పణలో న్యూ రీల్ ఇండియా ఎంటర్‌టైన్మెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ పతాకం పై చైతన్య రావు, హెబ్బా పటేల్ హీరో, హీరోయిన్ గా నటించిన చిత్రం హనీమూన్ ఎక్స్‌ప్రెస్. తనికెళ్ల భరణి మరియు సుహాసిని ముఖ్య పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి బాల రాజశేఖరుని రచయిత దర్శకుడు. కళ్యాణి మాలిక్ సంగీతం అందించగా కె కె ఆర్ మరియు బాల రాజ్ సంయుక్తంగా ఈ రొమాంటిక్ కామెడీ ని నిర్మించారు. కళ్యాణి మాలిక్ స్వరపరిచి, సింగర్ సునీత తో కలిసి పాడిన అందమైన ప్రేమ గీతం 'నిజమా' పాటను సినీ లెజెండ్ రామ్ గోపాల్ వర్మ గారు విడుదల చేశారు. అనంతరం రామ్ గోపాల్ వర్మ మాట్లాడుతూ నా స్నేహితుడు బాల దర్శకత్వం వహించిన హనీమూన్ ఎక్స్‌ప్రెస్ చిత్రం నుంచి 'నిజమా' పాటను ఇప్పుడే చూసాను, పాట చాలా మెలోడి యస్ గా ఉంది, చాలా బాగా చిత్రీకరించారు. కెమెరామాన్ పనితీరు మరియు లొకేషన్స్ చాలా బాగున్నాయి. ఈ పాటను నేను విడుదల చేయడం చాలా సంతోషంగా ఉంది. ఇప్పుడే కథ విన్నాను, కొత్త కాన్సెప్ట్ తో వస్తున్న ఈ చిత్రం, మంచి విజయం సాధించాలి అన్నారు.

దర్శకుడు బాల రాజశేఖరుని మాట్లాడుతూ రామ్ గోపాల్ వర్మ గారితో రెండు హాలీవుడ్ చిత్రాలకు పని చేశాను, బ్యూటీ ఆఫ్ ప్యాషన్ మరియు ఆట అనే రెండు చిత్రాలకు పని చేశాను, రెండు చిత్రాలు డెవలప్మెంట్ లో ఉన్నాయి. రామ్ గోపాల్ వర్మ గారు మరియు ఆయన చిత్రాలు మా లాంటి దర్శకులకు మంచి స్ఫూర్తి. శివ చిత్రం నాకు దర్శకుడు అవటానికి మంచి స్ఫూర్తినిచ్చింది. ఇప్పుడు ఈరోజు హనీమూన్ ఎక్స్ప్రెస్ చిత్రంతో దర్శకుడిగా ఆయన పక్కన ఉన్నాను. హనీమూన్ ఎక్స్ప్రెస్ చిత్రం మంచి రొమాంటిక్ కామెడీ చిత్రం. చైతన్య రావు, హెబ్బా టేల్, తనికెళ్ళ భరణి మరియు సుహాసిని ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. రామ్ గోపాల్ వర్మ గారు ఈరోజు మా చిత్రంలోని మొదటి పాట నిజమా లిరికల్ వీడియో ని విడుదల చేయడం చాలా సంతోషంగా ఉంది. త్వరలోనే చిత్రాన్ని విడుదల చేస్తాం అని తెలిపారు.

**PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD**, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. **PRINTED AT SPR PRINTING PRESS,** SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, **TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD,** SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. **EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232** RNI Registration No. **APTEL/2007/22044**